అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శుక్రవారం 14-7-2023 | www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 194 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల: 6.50

చంద్రయాన్ కౌంట్‌డౌన్ షురూ..

నేడు నింగిలోకి ఎల్వీఎం-3పీ4 రాకెట్ 13లో..

- విజయవంతమవుతుంది : ఇస్రో మాజీ చైర్మన్ జి మాధవన్ నాయర్



ప్రాజెక్టులపై కేంద్రం వివక్ష

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల రెండోదశకు పర్యావరణ అనుమతులకు నిరాకరణ

- సాగునీటికి అడుగడుగునా ఆటంకాలు : మంత్రి కేటీఆర్ బహిరంగ లేఖ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు, ప్రగతి ప్రస్థానంపై కేంద్రప్రభుత్వం అంతులేని వివక్ష చూపుతున్నది. నదీ జలాల వినియోగం నుంచి మొదలుకుని ప్రాజెక్టుల నిర్మాణం దాకా అన్నింట్లోనూ అడ్డంకులే. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా డిమాండ్‌ను తేల్చకుండా తాత్సారం చేస్తున్నది. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ పచ్చబడడం కేంద్రానికి ఇష్టం లేదు. కేంద్ర సహాయ నిరాకరణ, వివక్ష ఉన్నా తెలంగాణను ప్రగతి పథంలో దేశానికి ఆదర్శంగా నిలబెట్టాం. ఎన్ని విధాలుగా అణచివేతకు ప్రయత్నించినా, తెలంగాణ అభివద్ధి పట్ల మా నిబద్ధతను, సంకల్పాన్ని అడ్డుకోలేరు. తెలంగాణ అభివద్ధిని అడ్డుకొనే శక్తులపై రాజీ లేకుండా పోరాడుతాం. తెలంగాణ అభివద్ధిని అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలు ముక్తకంఠంతో ...13లో

విద్యుత్ సంక్షోభానికి బీఆర్ఎస్ సర్కారే కారణం

బండారం బయట పడకుండా ఉండేందుకే కరెంటు లెక్కలను దాస్తున్నారు

- ఉచిత కరెంట్ వద్దంటూ ఆనాడు కేసీఆరే చెప్పిండు
- బషీర్ బాగ్ కాల్పులకు కారణం ఆయనే...
- త్వరలో మోటార్లకు మీటర్లు పెట్టబోతున్నారు
- విద్యుత్‌పై విచారణ కోరిన బీజేపీ ఇప్పుడెందుకు మౌనంగా ఉందో?
- అధికారంలోకి రాగానే విద్యుత్ అవినీతిపై విచారణ : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి బీఆర్ఎస్ సర్కారే కారణమని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. సీఎం కేసీఆర్ బండారం బయటపడకుండా రక్షించుకునేందుకే కరెంట్ లెక్కలు దాచి పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇన్నాళ్లూ మోటార్లకు మీటర్లను వ్యతిరేకించిన కేసీఆర్... త్వరలోనే మీటర్లు బిగించబోతున్నారని తెలిపారు. విద్యుత్ అవినీతిపై గతంలో సీబీఐ విచారణ కోరిన, బీజేపీ నేతలు ఇప్పుడేందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్ విద్యుత్ అవినీతిపై విచారణ జరిపిస్తామని హెచ్చరించారు. గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో పార్టీ నేతలు అంజన్‌కుమార్ యాదవ్, షబ్బీర్ అలీతో కలిసి రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం రూ. 16వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్టు బీఆర్ఎస్ సర్కారు చెబుతున్నదనీ, వాస్తవంగా చిన్న, సన్నకారు రైతులకు ఎనిమిది గంటలు మాత్రమే కరెంట్ ఇస్తున్నారని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతల ...13లో

డైలీ సీరియల్

అదానీపై సా...గుతున్న సెబీ విచారణ

- గడువు పొడిగించినా వెలుగు చూడని వాస్తవాలు
- ప్రభుత్వ పెద్దల ప్రమేయముందన్న అనుమానాలు

అదానీ గ్రూపు కంపెనీలలో అక్రమాలు, అవకతవకలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై సెబీ జరుపుతున్న విచారణ డెయిలీ సీరియల్ తరహాలో సా...గుతూనే ఉంది. సెబీ విచారణలో వాస్తవాలు బయటపడితే మోడీ సర్కారు అప్రదిష్టపాలవుతుందని, రాబోయే లోక్‌సభ ఎన్నికలలో దాని ప్రభావం కచ్చితంగా ఉంటుందని ఆ పార్టీ నేతలు భయపడుతున్నారు. అందుకే ఢిల్లీ పెద్దల ఆదేశానుసారం విచారణను ఏదో ఒక సాకుతో సాగదీస్తున్నారు. సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ సెబీ వైఖరిని తప్పుపట్టగా, ఆ సంస్థ మాత్రం తన వాదనను గుడ్డిగా సమర్థించుకుంటోంది.



న్యూఢిల్లీ : 2016 నుండి అదానీ గ్రూపుపై వచ్చిన పలు ఆరోపణల్లో నిజాలను నిగ్గు తేల్చేందుకు సెబీ విచారణ జరుపుతోంది. హిండెన్‌బర్గ్ ప్రస్తావించిన అవకతవకలను కూడా సెబీ విచారిస్తోంది. అయితే ఈ విచారణలో ఏం తేల్చారో ఇప్పటి వరకూ బహిర్గతం చేయలేదు. సెబీ ఇటీవల కోరలు తీసిన పాము చందంగా తయారైందని 'ది మార్నింగ్ కంటెస్ట్' అనే సంస్థ చేసిన వ్యాఖ్య ఈ సందర్భంగా గమనార్హం. మధ్యంతర ఆదేశాలు ఇవ్వడం, విచారణలను అసంపూర్తిగా ముగించడం వంటి పనులకే సెబీ పరిమితమవుతోందని ఆ సంస్థ తెలిపింది. అదానీ గ్రూపు కంపెనీలోకి పెట్టుబడులు ఎలా వచ్చాయన్న దానిపై జరిపిన విచారణలో సెబీ కొంత పురోగతి సాధించిందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. అయితే పెట్టుబడులు పెట్టిన విదేశీ కంపెనీలకు చట్టాలలోని నిబంధనలు అండగా నిలుస్తున్నాయి. దీంతో వాస్తవాలు ...5లో

> సెబీ అభ్యర్థన మేరకు సుప్రీంకోర్టు విచారణ గడువును పెంచినప్పటికీ ఇప్పటికీ అతీగతీ లేదు. సెబీ తన విచారణను త్వరగా ముగించి, వాస్తవాలను బహిర్గతం చేయడం కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి సుతరామూ ఇష్టం లేదు.

తెర వెనుక సూత్రధారులు ఎవరు?



నిపుణుల కమిటీ నివేదికపై సెబీ స్పందనలోని కొన్ని కీలక అంశాలను పరిశీలిస్తే... అదానీ గ్రూపులో 13 ఎఫ్‌పీఐలు (12 ఎఫ్‌పీఐలు మారిషస్‌లోనూ, ఒకటి సైప్రస్‌లోనూ రిజిస్టర్ అయ్యాయి) భారీగా పెట్టుబడులు పెట్టాయి. వాస్తవానికి ఈ ఎఫ్‌పీఐలకు అదానీ గ్రూపు యాజమాన్యంతో సంబంధాలు ఉన్నాయని, అవి ఆ గ్రూపుకు ప్రాక్సీలుగా వ్యవహరించాయని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. ఒకవేళ ఎఫ్‌పీఐలు ...5లో

పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

సమ్మెను విరమింపజేయాలి : సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రామపంచాయతీ సిబ్బందికి సంబంధించిన న్యాయమైన సమస్యలను పరిష్కరించాలనీ, తద్వారా వారి సమ్మెను విరమింపజేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు గురువారం ఆయన లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీల్లో 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది స్వీపర్లుగా, పారిశుద్ధ్య కార్మికులుగా, పంప్ ఆపరేటర్లుగా, ఎలక్ట్రీషియన్లుగా, డ్రైవర్లుగా, కారోబార్లుగా, బిల్ కలెక్టర్లుగా వివిధ కేటగిరిల్లో పనిచేస్తున్నారని తెలిపారు. వారంతా ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన పేదలేనని పేర్కొన్నారు. వారి ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా గ్రామాలను శుభ్రం ...13లో

కేరళ ప్రభుత్వం మరో ఘనత — పట్టణ ఉద్యోగ పథకంలో 41 లక్షల పనిదినాలు 5లో..

యూసీసీకి మేం వ్యతిరేకం — ఇది మత స్వేచ్ఛను బలహీనపరుస్తుంది : డీఎంకే 13లో..

శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత బీఎస్ రావు కన్నుమూత 5లో..

కనీస వేతనాల పెంపుపై సర్కారుకు సోయి ఉందా? — జీవోలను వెంటనే సవరించండి 5లో..

बैंक ऑफ़ इंडिया BOI Bank of India
ఖైరతాబాద్ శాఖ,
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి.గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500 004, ఫోన్: 040-2332 3923, 2332 3924.

స్వాధీనతా ప్రకటన

ఏదైతే, **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ శాఖ** యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 17.04.2023 నాటి డిమాండ్ నోటీసు** జారీచేసి, రుణగ్రహీత **శ్రీ వరికుప్పల బిక్షపతి మరియు హామీదారు శ్రీ బొంత సోమయ్య** ను నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **రూ.56,46,430.14 పై.లు** దానిపై తదుపరి వడ్డీ 10.20% వార్షికంతో ప్లస్ 2.00% నెలవారీగా పెనల్ చక్రవడ్డీతో మరియు అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలు **ఓవర్‌డ్రాఫ్ట్ ఖాతా సం.86092511000061, రూ.8,57,049/-** దానిపై తదుపరి వడ్డీ 12.90% వార్షికంగా ప్లస్ 2.00% పెనల్ వడ్డీనెలకుగాను చక్రవడ్డీతో మరియు అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతో టర్మ్‌లోన్ **ఖాతా సం. 860970410000045, రూ. 6,20,033/-** తదుపరి వడ్డీ 9.25% వార్షికానికి గాను ప్లస్ 2.00% నెలకు పెనల్ చక్రవడ్డీతో మరియు అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలుతోపాటు టర్మ్ లోన్ **ఖాతా సం. 860970410000090 మరియు రూ. 8,79,584.46పై.లు** దానిపై తదుపరి వడ్డీ 9.25%వార్షికానికి గాను ప్లస్ 2.00% నెలవారీగా పెనల్ చక్రవడ్డీగా మరియు అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతో జిఇసిఎల్ ఖాతా సం. 860970210000121లో ఖర్చులు, వ్యయాలు, మొ॥వాటితోసహా సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీత& హామీదారు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13 ఉప-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **8 జులై, 2023న స్వాధీనంచేసుకొన్నారు.**

ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారులు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, [illegible]

సెక్యూర్డ్ ఆస్తి వివరణ

[illegible]

ప్రదేశం: హైదరాబాద్
తేది: 08.07.2023

అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ శాఖ.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలి

సంబధిత జీవోను వెంటనే సమీక్షించాలి

- కార్మికశాఖ కార్యాలయం వద్ద ధర్నాలో ఆర్.వెంకట్రాములు
- ఎస్వీకే నుంచి లేబర్ ఆఫీసు వరకు భారీ ర్యాలీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య పార్కు నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని లేబర్ కమిషనర్ ఆఫీసు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో వ్యవసాయ కార్మికుల జీవనం దుర్భరంగా మారిందన్నారు. రోజుకూలి రూ.200-300 ఉన్నదని, రెండేండ్లకొకసారి కనీస వేతనాలు పెంచాల్సిన రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేండ్లుగా సమీక్షించకపోవడం దుర్మార్గమని అన్నారు. విద్య, వైద్యం, తదితర ఖర్చులు పెరిగాయని, కనీసవేతనాల జీఓను సమీక్షించి రోజుకు రూ.600 ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికశాఖ కమిషనర్ ద్వారా గ్రామాల్లో పోస్టర్లు, కరపత్రాలు వేసి, మైకుల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. వ్యవసాయ కార్మికుల భద్రతకు సమగ్ర చట్టం చేయాలని, బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. సంక్షేమ పథకాలు, ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరులోనూ అన్యాయం జరుగుతున్నదని వాపోయారు. ఏ ఆస్తిలేకుండా రెక్కల కష్టంతో జీవనం సాగిస్తున్న వ్యవసాయ కార్మికులకు సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. అనంతరం డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మహిళా కన్వీనర్ బి.పద్మ, రాష్ట్ర కార్యదర్శులు పొన్నం వెంకటేశ్వరరావు, పెద్ది వెంకట్రాములు, ఎం.ఆంజనేయులు, ఆర్.శశిధర్, ఎం.నర్సింహులు, ఎం.రాములు, ఎం.వెంకటయ్య, యు.గోపాల్, లంక రాఘవులు, అల్వాల వీరయ్య, కందుకూరి జగన్, సాంబశివ, సమ్మయ్య, జిల్లా కార్యదర్శులు రేపాకుల శ్రీనివాస్, కె.మల్లేష్, నర్సింహులు, ఆర్. దేవదాసు, డి.సరోజ, ఆర్.ఆంజనేయులు పాల్గొన్నారు.

20న ఓయూలో "ఇన్ స్పైర్-2023" సివిల్ సర్వీసెస్ విజేతలతో ముఖాముఖి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈ నెల 20న ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో 'ఇన్‌స్పైర్-2022' సివిల్ సర్వీసెస్ విజేతలతో ముఖాముఖి నిర్వహించనున్నట్టు టీఎస్‌బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ నేపథ్యం ఏదైనా పట్టుదల, వ్యూహం ఉంటే సివిల్ సర్వీసెస్ సాధించటమనేది... సాధ్యమేనని నిరూపించిన వారితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ముఖ్య అతిథిగా ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ దండిబోయిన రవిందర్ యాదవ్ హాజరు కానున్నారని వివరించారు. సివిల్స్ సాధించే క్రమంలో ఎదురైన అనుభవాలను విజేతలు ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకుంటారని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారందరితో పాటు ఉస్మానియా విద్యార్థులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు టీఎస్‌బీసీ స్టడీ సర్కిల్ అండగా ఉంటుందనీ, వీరి కోసం ఇప్పటికే సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వడానికి సన్నాహాలు జరుగుతు న్నాయని శ్రీనివాస్‌రెడ్డి తెలియచేశారు.

టీఎస్ఐఆర్‌డీలో మొక్క నాటిన బాలీవుడ్ నటి రాగేశ్వరి లూంబా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణకు హరితహారంలో భాగం గా గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్(టీఎస్ఐఆర్‌డీ)లో బాలీవుడ్ ప్రముఖ గాయని, నటి రాగేశ్వరి లూంబా తన కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా లూంబా మా ట్లాడుతూ.. తెలంగాణలో పచ్చదనం గణ నీయంగా పెరిగిందనీ గమనించానని తెలి పారు. హరితహారాన్ని నిరంతరం ఒక యజ్ఞంలా ప్రోత్సహిస్తున్న సీఎం కేసీఆర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, స్పెషల్ కమిషనర్లు వీఎస్ఎన్‌వీ ప్రసాద్, ఎస్వి ప్రదీప్ కుమార్ శెట్టి, జాయింట్ డైరెక్టర్ నరేంద్రనాథ్ రావు, ఎస్.వినోద్, ప్రత్యేక ఆహ్వానితులు రీతూ సుల్తానియా, సౌమ్య స్వరూప్, కుమారి వీర , కుమారి వేదిక, దేవాన్స్, అమిత్ షా, కపిల్ అగర్వాల్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా శ్రీ ఏనుకొండ శ్రీనివాసనిలజ పాండు రంగ గారు మరియు శ్రీ గిడుగు యు.ఎస్.వి. సత్య ప్రసాద్ గారితో పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ నెం.201, రెండో అంతస్తు, విస్తీర్ణం 1500చ.అ. యుడిఎస్‌తో కలుపుకొని 32.5చ.గ., లక్ష్మి నిలయం, ఇంటి నెం.741/ఎంఐజి (ఎం.సి.హెచ్. నెం.15-25-741), పిటిఐఎన్ నెం.114150 2476, కె.పి.హెచ్.బి కాలనీ వారు సేల్ డీడ్ తేది:20-06-2023 ప్రకారం విక్రయ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇరువురు పార్టీలు తెలిపిన వివరాల ప్రకారం సంబంధిత ఆస్తిని సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.7643/2002, ఎస్.ఆర్.ఓ. కూకట్‌పల్లి వద్ద రిజిస్టర్ చేయబడిన ఆస్తిని శ్రీ జి.శంకర్ రావు, ఎ.పి.హెచ్.బి. వారి వద్ద నుంచి కొనుగోలు చేశారు. శ్రీ జి.శంకర్‌రావు గారు ఆస్తికి సంబంధించి వీలునామా రాయకుండానే 18-11-2012 తేదీన మృతి చెందారు, ఆయన భార్య శ్రీమతి జి.ప్రసన్న లక్ష్మి గారు, ఇద్దరు కుమారులు శ్రీ జి.చైతన్య గారు మరియు జి.యుగేందర్ గారిని మాత్రమే చట్టబద్ధమైన వారసులుగా ఆయన పేర్కొన్నారు. పైన పేర్కొన్న వ్యక్తులు మినహా, శ్రీ జి.శంకర్ రావు గారికి ఇతర చట్టబద్ధమైన వారసులెవరూ లేరని వారు తెలియజేశారు.

ఇందుమూలంగా ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులకు పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు ఉన్నట్టయితే దయచేసి దిగువ సంతకందారును ముందస్తు అనుమతిని పొందిన అనంతరం ఉ.గం.10-30 నుంచి సా.గం. 5-00 లోపు అన్ని రకాల డాక్యుమెంట్లతో పాటుగా ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుంచి 15రోజుల్లోపు సంప్రదించాల్సిందిగా కోరడమైనది. పైన పేర్కొన్న నిర్దిష్ట గడువు ముగిసిన తర్వాత వచ్చే ఏవైనా అక్షేపణలు/హక్కులు పరిగణించబడవని తెలియజేయనైనది.

సం/-
(జి.వెంకటసుబ్బయ్య)
అడ్వకేట్
ఆఫీస్ నెం.221, రెండో అంతస్తు, కుబేరా టవర్స్, నారాయణగూడ, హైదరాబాద్-29.
సెల్: 9866573130

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి సమక్షంలో
హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వద్ద
సిపి(సిఎఎ) నెం.29/230/హెచ్‌డిబి/2023
దీనితో పాటుగా కనెక్టెడ్
సిఎ(సిఎఎ) నెం.18/230/హెచ్‌డిబి/2023
కంపెనీల చట్టం,2013 విషయంలో
మరియు
మైలాన్ లాబొరేటరీస్ లిమిటెడ్ విషయంలో ("డీమెర్జ్డ్ కంపెనీ")
మరియు
టియానిష్ లాబొరేటరీస్ లిమిటెడ్ విషయంలో (ఇంతకుముందు మైలాన్ డ్రగ్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్) ("రిజల్టింగ్ కంపెనీ")
మరియు
వారి యొక్క సంబంధిత వాటాదారులు

మైలాన్ లాబొరేటరీస్ లిమిటెడ్
దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: ఫ్లాట్ నెం.564/ఎ/22, రోడ్ నెం.92, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500096, ఇండియా.
దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న అధీకృత సంతకందారు: శ్రీ బి.నాగరాజ్ గౌడ్
...1వ పిటిషనర్ కంపెనీ/ డీమెర్జ్డ్ కంపెనీ

మరియు
టియానిష్ లాబొరేటరీస్ ప్రయివేట్ లిమిటెడ్(ఇంతకుముందు మైలాన్ డ్రగ్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్)
దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: ఫ్లాట్ నెం.564/ఎ/22, రోడ్ నెం.92, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500096, ఇండియా.
దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: శ్రీ రాజీవ్ ముకుందన్
....2వ పిటిషనర్ కంపెనీ/ రిజల్టింగ్ కంపెనీ

పిటిషన్ నోటీసు

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 ప్రకారం మరియు కంపెనీల చట్టం, 2013లోని ఇతర వర్తింపదగిన నిబంధనల ప్రకారం ప్రతిపాదిత కంపోజిట్ స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ మంజూరు కోసం మైలాన్ లాబొరేటరీస్ లిమిటెడ్ (1వ పిటిషనర్ కంపెనీ/ డీమెర్జ్డ్ కంపెనీ) మరియు టియానిష్ లాబొరేటరీస్ ప్రయివేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మైలాన్ డ్రగ్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్) (2వ పిటిషనర్/రిజల్టింగ్ కంపెనీ) మరియు వారి యొక్క సంబంధిత వాటాదారులంతా కలిసి ఉమ్మడిగా జాయింట్ పిటిషన్‌ను దాఖలు చేశారు. సదరు పిటిషన్‌లో స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్‌కు సంబంధించి ప్రతిపాదించి పిటిషనర్ కంపెనీ ద్వారా రిప్రెజెంట్ చేయబడిన గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ ఎదుట 23-06-2023 తేదీన పిటిషన్ దాఖలు చేయగా 05-07-2023 తేదీన అడ్మిట్ అయింది. సదరు పిటిషన్‌పై గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ తేదీ: 04-08-2023న విచారణ చేపట్టనుంది.

పైన పేర్కొన్న పిటిషన్‌ను ఎవరైనా వ్యక్తులు సమర్థించినట్టయితే/ వ్యతిరేకిస్తున్నట్టయితే వారంతా పిటిషనర్ తరపు న్యాయవాదికి, వారి యొక్క ఆసక్తిని వ్యక్తపరుస్తూ, అతడు/ఆమె/వారి యొక్క న్యాయవాది ద్వారా సంతకం చేసిన కాపీని, పేరు మరియు పూర్తి చిరునామాతో పాటుగా పిటిషన్ విచారణ తేదీ కంటే కనీసం రెండు రోజులు ముందుగా దిగువ పేర్కొన్న పిటిషనర్ తరపు న్యాయవాదికి చేరేలా పంపించాలి. ఒకవేళ పిటిషన్‌ను అతడు/ఆమె వ్యతిరేకిస్తున్నట్టయితే, ఏ కారణాల చేత వ్యతిరేకిస్తున్నారో తెలియజేస్తూ అఫిడవిట్ రూపంలో నోటీసు కాపీతో పాటుగా జతచేయాలి. పిటిషన్ కాపీని పొందాలనుకునే వారు దిగువ సంతకందారు కార్యాలయంలో నిర్దిష్ట రుసుమును చెల్లించి పొందవచ్చును.

సం/-
వి.బి. రాజు
పిటిషనర్ల తరపు కౌన్సిల్
చిరునామా: నెం.106, ధనుంజయ టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034
ఫోన్: 9849120947
ఇ-మెయిల్ : vsrajuco@rediffmail.com

తేది: 14-07-2023
ప్రదేశం: హైదరాబాద్

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి సమక్షంలో
హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వద్ద
సిపి(సిఎఎ) నెం.28/230/హెచ్‌డిబి/2023
దీనితో పాటుగా కనెక్టెడ్
సిఎ(సిఎఎ) నెం.16/230/హెచ్‌డిబి/2023
కంపెనీల చట్టం,2013 విషయంలో
మరియు
మైలాన్ లాబొరేటరీస్ లిమిటెడ్ విషయంలో ("డీమెర్జ్డ్ కంపెనీ")
మరియు
సెనాదర్ లాబొరేటరీస్ లిమిటెడ్ విషయంలో (ఇంతకుముందు మైలాన్ హెల్త్‌కేర్ ప్రయివేట్ లిమిటెడ్) ("రిజల్టింగ్ కంపెనీ")
మరియు
వారి యొక్క సంబంధిత వాటాదారులు

మైలాన్ లాబొరేటరీస్ లిమిటెడ్
దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: ఫ్లాట్ నెం.564/ఎ/22, రోడ్ నెం.92, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500096, ఇండియా.
దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న అధీకృత సంతకందారు: శ్రీ బి.నాగరాజ్ గౌడ్
....1వ పిటిషనర్ కంపెనీ/ డీమెర్జ్డ్ కంపెనీ

మరియు
సెనాదర్ లాబొరేటరీస్ ప్రయివేట్ లిమిటెడ్(ఇంతకుముందు మైలాన్ హెల్త్‌కేర్ ప్రయివేట్ లిమిటెడ్)
దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: ఫ్లాట్ నెం.564/ఎ/22, రోడ్ నెం.92, జూబ్లీహిల్స్, షేక్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500096, ఇండియా.
దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: శ్రీ రాజీవ్ ముకుందన్
.....2వ పిటిషనర్ కంపెనీ/ రిజల్టింగ్ కంపెనీ

పిటిషన్ నోటీసు

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 ప్రకారం మరియు కంపెనీల చట్టం, 2013లోని ఇతర వర్తింపదగిన నిబంధనల ప్రకారం ప్రతిపాదిత కంపోజిట్ స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ మంజూరు కోసం మైలాన్ లాబొరేటరీస్ లిమిటెడ్ (1వ పిటిషనర్ కంపెనీ/ డీమెర్జ్డ్ కంపెనీ) మరియు సెనాదర్ లాబొరేటరీస్ ప్రయివేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మైలాన్ హెల్త్‌కేర్ ప్రయివేట్ లిమిటెడ్) (2వ పిటిషనర్/రిజల్టింగ్ కంపెనీ) మరియు వారి యొక్క సంబంధిత వాటాదారులంతా కలిసి ఉమ్మడిగా జాయింట్ పిటిషన్‌ను దాఖలు చేశారు. సదరు పిటిషన్‌లో స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్‌కు సంబంధించి ప్రతిపాదించి పిటిషనర్ కంపెనీ ద్వారా రిప్రెజెంట్ చేయబడిన గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, [illegible]

[illegible]

సం/-
వి.బి. రాజు
పిటిషనర్ల తరపు కౌన్సిల్
చిరునామా: నెం.106, ధనుంజయ టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034
ఫోన్: 9849120947
ఇ-మెయిల్ : vsrajuco@rediffmail.com

తేది: 14-07-2023
ప్రదేశం: హైదరాబాద్

TCI EXPRESS
LEADER IN EXPRESS
టీసీఐ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్
CIN: L62200TG2008PLC061781
రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం.లు 306 & 307, 3వ అంతస్తు, 1-8-271 నుండి 273, అశోక భూపాల్ చాంబర్స్, ఎస్.పి.రోడ్, సికింద్రాబాద్-500003 (టిఎస్)
కార్పొరేట్ ఆఫీస్: టిసిఐ హౌస్, 69 ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్-32, గురుగ్రాం-122001, హర్యానా.
Tel.: +91 124 2384090, E-mail: secretarial@tciexpress.in, Website: www.tciexpress.in

15వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ సమాచారం మరియు పుస్తక ముగింపు ప్రకటన

[illegible]

7. 31 మార్చి, 2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి తుది డివిడెంట్‌కు సభ్యుల ఎన్‌టైటిల్‌మెంట్ నిర్ణయించుటకు రికార్డు తేదీగా శుక్రవారం 28 జులై, 2023గా కంపెనీ నిర్ణయించింది మరియు 15వ ఏజిఎం మరియు ఆర్థిక సంవత్సరం 2022-23కు తుది డివిడెండ్ చెల్లింపు (ఒకవేళ కంపెనీ యొక్క వాటాదారులచే ఆమోదిస్తే) నిమిత్తం కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టరు మరియు వాటా బదిలీ పుస్తకాలు శనివారం 29 జులై, 2023 నుండి శుక్రవారం 04 ఆగష్టు, 2023 వరకు (రెండు రోజులతోసహా) మూసివేయబడి ఉంటాయని గ్రహించగలరు.

బోర్డు ఉత్తర్వుల మేరకు
టిసిఐ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ తరపున
ప్రియాంక
కంపెనీ సెక్రెటరీ మరియు కాంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం : గురుగ్రామ్
తేది : 13, జులై, 2023

Coromandel **murugappa**

COROMANDEL INTERNATIONAL LIMITED
Regd. Office: "Coromandel House", 1-2-10, Sardar Patel Road, Secunderabad - 500003 **CIN:** L24120TG1961PLC000892
E-mail: investorsgrievance@coromandel.murugappa.com **web:** www.coromandel.biz **Tel:** 040-66997000 **Fax:** 040-27844117

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ వివరించినట్లుగా దిగువ తెలిపిన షేర్‌హోల్డర్లు వారి షేర్ సర్టిఫికెట్లు పోయినట్లుగా రిపోర్టు చేశారు మరియు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్ల జారీ కొరకు దరఖాస్తు చేసుకున్నారు.

క్రమ సంఖ్య	ఫోలియో నెం.	షేర్‌హోల్డర్ పేరు	సర్టిఫికేట్ నెం.లు	వరుస సంఖ్యలు నుండి	వరుస సంఖ్యలు వరకు	వాటాల సంఖ్య
1	CFL128283	మీరాబెన్ గోవింద్‌దాస్ ఝూవేరి & గోవింద్‌దాస్ హెచ్ ఝూవేరి	7457	4188459	4188758	300
2	CFL128274	గోవింద్‌దాస్ హెచ్ ఝూవేరి & మీరాబెన్ గోవింద్ దాస్ ఝూవేరి	7448	4185459	4185758	300
3	CFL114737	కాట్రగడ్డ శరత్ చౌదరి& కాట్రగడ్డ సుమిత్రా చౌదరి	14148	7028065	7028146	82
4	CFL122030	ప్రవీణబెన్ పటేల్	25686	13550727	13551026	300
5	CFL122781	మిలాన్ శ్రీమాలి	1065	388975	390474	1500
6	CFL136404	వర ప్రసాద్ వీర వెంకట సతియ మన్నె	20164	10458153	10458452	300
7	CFL131567	శిరీష్ కుమార్ ఎంవి	14495	7207629	7208228	600
8	CFL125481	కర్షన్‌దాస్ ఎం పటేల్	4529	3137785	3138084	300
9	CFL124783	నవీన్‌చంద్ర సోమ్‌నాథ్ భట్	3648	2889273	2889572	300
10	CFL130926	రాజీవ్ విద్యాధర్ చిప్లుంకర్& అర్వింద్ విద్యాధర్ చిల్‌ఫున్‌కర్	13482	6785449	6785748	300
11	CFL122320	యశ్వంత్ మహలప్ప పాయి	25932	13892427	13893926	1500
12	CFL136750	పిఎల్ యేగమ్మయి అచ్చి & ఎంపి ముత్తురామన్	71919	11175515	1117671	1200
13	CFL130081	నరేష్ ఫతేహ్‌లాల్‌జీ జైన్	69811	6109745	6111244	1500
14	CFL114019	ఫెరోజ్ సోరబ్ వాడియా	8352	4858405	4858414	10
15	CFL125556	లక్ష్మీబాయ్ కొధభాయ్ వానోల్	4599	3161821	3162120	300

పై పేర్కొన్న షేర్ సర్టిఫికేట్లతో ఏదేని రూపంలో లావాదేవీలు జరుపరాదని లేదా కొనుగోలు చేయరాదని ఇందుమూలంగా ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది. సదరు వాటాలపై క్లెయింలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి(లు), ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు పై పేర్కొన్న చిరునామా వద్ద కంపెనీకి సదరు క్లెయింలను దాఖలు చేయాలి, విఫలం చెందితే పై పేర్కొన్న సదరు హక్కుదారుల పేరున డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్ల జారీకి కంపెనీ ముందుకు సాగుతుంది మరియు క్లెయిం చేయని డివిడెండ్, ఏదైనా ఉంటే, తదుపరి నోటీసు లేకుండా వారికి చెల్లించబడును.

పై సదరు ఈక్విటీ వాటాల కొరకు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్స్ జారీచేయు సమయంలో ఉత్పన్నమయ్యే ఏవేని క్లెయింలు లేదా ఏదైనా నష్టానికి ఎవరికైనాను కంపెనీ బాధ్యత వహించదు.

For Coromandel International Limited
సం/-
రాజేష్ ముఖిజా
సీనియర్ విపి-లీగల్ & కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 13, జులై, 2023

ANJANI PORTLAND CEMENT LIMITED
Registered Office: #6-3-553, Unit No. E3 & E4, 4th Floor, Quena Square Off: Taj Deccan Road, Erramanzil, Hyderabad, Telangana – 500 082
Tel No.: +91 40 2335 3096/3106 | Email ID: secretarial@anjanicement.com
Website: www.anjanicement.com
Corporate Identification Number (CIN): L26942TG1983PLC157712

NOTICE

Transfer of Equity Shares of the Company to Investor Education and Protection Fund ("IEPF")

This Notice is published pursuant to the provisions of Section 124 (6) of the Companies Act, 2013 ("**Act**"), read with the Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016 ("**Rules**"), each as amended. The Act and Rules, *inter alia*, contain provisions for transfer of unclaimed dividend to IEPF and transfer of shares(s), both held in physical form as well as in electronic form, in respect of which dividend(s) has not been paid or claimed by the shareholder(s) for seven consecutive years or more, to IEPF Authority.

In compliance with the Act read with the Rules, the Company has sent individual communication in physical mode to the concerned shareholders at their registered postal address, for them to claim such dividend(s). This communication is addressed to those shareholders whose dividend(s) remain unclaimed and whose share(s) are liable to be transferred in favour of IEPF Authority on **October 18, 2023** as per the aforesaid Rules. The shareholders are advised to claim such dividend(s) by **September 30, 2023.**

The Company has made available, the complete details of the concerned shareholders whose share(s) are liable for transfer to IEPF on its website at **www.anjanicement.com**. Shareholders are requested to refer to **http://anjanicement.com/statement_unclaimed_dividend.html** to verify the details of their unclaimed dividend(s) and share(s) liable to be transferred to the IEPF in 2023.

Shareholders are requested to note that in case dividend(s) are not claimed by September 30, 2023, the unclaimed interim dividend for FY 2016-17 will get transferred to IEPF. Further, those equity share(s) in respect of which the dividends remain unclaimed for seven consecutive years, shall be transferred to IEPF, without any further notice to the shareholders in the following manner:

In case the shares are held in physical form: New share certificate(s) will be issued and transferred in favour of IEPF Authority on completion of necessary formalities. The original share certificate(s) which stand registered in the name of the shareholder will be deemed cancelled and non-negotiable.

In case the shares are held in electronic form: The Company shall transfer the shares by way of corporate action through the Depositories to the demat account of IEPF Authority.

The concerned shareholders are further requested to note that all future benefits arising on such shares would also be issued / transferred in favour of the IEPF Authority.

The shareholders may note that both, the unclaimed dividend(s) and the equity share(s) already transferred to IEPF can be claimed by submitting an application electronically (web form IEPF-5) available on the website of the Ministry of Corporate Affairs at **www.iepf.gov.in** and sending physical copy of the same, duly signed, to the attention of the Nodal Officer, Anjani Portland Cement Limited at the Registered Office address (#6-3-553, Unit No. E3 & E4, 4th Floor, Quena Square Off: Taj Deccan Road, Erramanzil, Hyderabad, Telangana – 500 082), along with the e-form submission acknowledgment / challan and requisite documents enumerated in web form IFPF-5.

The shareholders may further note that the details of unclaimed dividends and shares of the concerned shareholder(s) uploaded by the Company on its website **www.anajnicement.com** shall be treated as adequate notice in respect of issue of new share certificate(s) by the Company or carrying out Corporate Action through Depositories, as the case maybe, for the purpose of transfer of shares in favour of IEPF Authority pursuant to the Rules.

Please note that no claim shall lie against the Company in respect of unclaimed dividend amount and shares transferred to IEPF pursuant to the said Rules.

For any queries on the above matter, shareholders are requested to contact the Company's Registrar and Share Transfer Agent, Mr. Veeda Raghunath, Manager – Corporate Registry at M/s. KFin Technologies Limited, Unit: Anjani Portland Cement Limited, Selenium Tower B, Plot No. 31-32, Financial District, Nanakramguda, Serilingampally Mandal, Hyderabad – 500032. Tel: +91-40-67161606, email ID: **enward.ris@kfintech.com**.

For Anjani Portland Cement Limited

Sd/-
Subhanarayan Muduli
Nodal Officer and
Company Secretary & Compliance Officer

Place : Hyderabad
Date : July 13, 2023

बैंक ऑफ़ इंडिया BOI Bank of India
ఖైరతాబాద్ శాఖ,
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి.గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500 004, ఫోన్: 040-2332 3923, 2332 3924.

స్వాధీనతా ప్రకటన

ఏదైతే, **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ శాఖ** యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 06.05.2023 నాటి డిమాండ్ నోటీసు** జారీచేసి, రుణగ్రహీత శ్రీమతి కనకం శిరీష మరియు శ్రీ [illegible]

[illegible]

యెల్లారెడ్డిగూడ, ఖైరతాబాద్ గ్రామం, కేసవ నగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ యొక్క సర్వే నం.లు25 పార్ట్ మరియు 117/4 పార్ట్ &5 లో మున్సిపల్ నం.లు 8-3-1112/ఎ, 8-3-1111/4 మరియు 4ఎ గల ఫ్లాట్ నం.లు 20బి మరియు 21 గల ఆస్తిలో 583.32చ.గ.లకుగాను 25చ.గ.లు లేదా 20.9చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని ల్యాండ్ సరాసరి భాగంతోపాటు ఉమ్మడి ఏరియాతో కలిపి 1250చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న విడివిడి మున్సిపల్ నం.లు 8-3-1112/ఎ& 1111/4/402-బి (పిటిఐ నం.1100831515)గల "బి.ఎస్. రెసిడెన్సీ" యొక్క నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నం.402బి మొత్తం. మరియు **సరిహద్దులు:**
ల్యాండ్‌కు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.20ఎ & 20/బి, **దక్షిణం:** ఫ్లాట్ నం.21& 22, **తూర్పు:** శ్రీ పి.ఎం.రెడ్డికి చెందిన ల్యాండ్, **పడమర:** 40అ.ల రోడ్డు.
ఫ్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఫ్లాట్ నం.401, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** కారిడార్ & ఫ్లాట్ నం.401ఎ.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10.07.2023

అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ శాఖ.

ALKALI METALS LTD.
Regd Office: Plot B5, Block III, Uppal, IDA, Hyderabad - 500039
www.alkalimetals.com Email Id: secretarial@alkalimetals.com
Ph : +91 40 27201179/27562932, Fax : +91 40 272 01454; CIN: L27109TG1968PLC001196

ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ & ప్రొటెక్షన్ ఫండ్‌కు ఈ వాటాల బదిలీ ప్రకటన.

ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ & ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ & రిఫండ్) రూల్స్, 2016 యొక్క రూల్ 6తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 125 'ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్& ప్రొటెక్షన్ ఫండ్' (ఐఇపిఎఫ్) మరియు సెక్షన్ 124' అన్‌పెయిడ్ డివిడెండ్ అకౌంట్ యొక్క నియమాలపై మీరు దృష్టిపెట్టవలసిందిగా కోరబడుచున్నది.

పై నియమాలలో, కంపెనీ 'ఐఇపిఎఫ్ డీమేట్ అకౌంట్'కు 7 సం॥లు లేదా అధికంగా వరుస సం॥లుగా చెల్లించకుండా మరియు క్లెయించేయకుండా ఉన్న ఏవేని డివిడెండ్ మొత్తాల, దానికి సంబంధించిన వాటా అన్నింటితో మరియు ఇన్వెస్టర్& ప్రొటెక్షన్ ఫండ్‌కు ఏడు సం॥ల కొరకు చెల్లించకుండా/క్లెయించేయకుండా ఉన్న డివిడెండ్ బదిలీచేయుట అవసరం.

2015-16 ఆర్థిక సం॥ వరకు ఐఇపిఎఫ్‌కు చెల్లించని/క్లెయించేయకుండా ఉన్నవాటిని మేము బదిలీచేశాము. ఇప్పుడు ఆర్థిక సం॥ ఇంటెరిం 2016 కొరకు చెల్లించని డివిడెండ్& వరుస వాటాలు పై చూపినట్లుగా ఐఇపిఎఫ్‌కు బదిలీచేయుట అవసరం. ఇది గమనించాల్సింది ఏమనగా, గత ఏడు సం॥ల కొరకు కన్సెక్టెడ్ షేర్ పై ఎవేని డివిడెండ్ ఎన్‌క్యాష్‌కాని వాటాలు ఏవేని ఉన్నా వాటాలు బదిలీచేయుట ఆస్కారం ఉందని భావించగలరు.

ఈ విషయంలో, గతంలో తెలిసిన మీ చిరునామాలకు దాని యొక్క వివరాలు కల్పిస్తూ డిస్పైట్, వాటాలా కాలవ్యవధి కాలంలో డివిడెండ్ మొత్తాలు ఏవేని మీరు క్లెయించేయలేదని మేము కనుగొన్నాము. అందుకు, దాని కొరకు కంపెనీ మీ సబ్జెక్ట్ ఈక్విటీ వాటాలు 'ఐఇపిఎఫ్ డీమేట్ ఖాతా'కు పై పేర్కొన్న రూల్ 6 మరియు చట్టం యొక్క సెక్షన్ 124(6) యొక్క నియమాలలో నోటీసు ఇవ్వబడుచున్నది. దాని అనుసరించి, మేము మీకు తెలియజేయునది ఏమనగా, సబ్జెక్టు వాటాలు సదరు రూల్స్‌లో సిఫారసుచేసిన విధానం ప్రకారం ఐఇపిఎఫ్ డీమేట్ ఖాతాకు బదిలీచేస్తాము. ఈ బదిలీని నివారించుటకుగాను మీరు దిగువ చిరునామా వద్ద 31 ఆగస్టు 2023న లేదా ముందుగా మా రిజిస్ట్రార్ & షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టిఎ)తో సంప్రదిస్తూ ఉండగలరు.

మెసర్స్ కామియో కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్, యూనిట్: అల్కాలి మెటల్స్ లిమిటెడ్, 5వ అంతస్తు, సుబ్రమణ్యన్ బిల్డింగ్, నం.1, క్లబ్ హౌస్ రోడ్, చెన్నై-600 002. ఫోన్: 044-28460390/ 28460394 [illegible]

For Alkali Metals Limited
[illegible]

ప్రదేశం: హైదరాబాద్





నకిలీ విత్తనాలతో 'రైతన్నకు నష్టం'

• కంపెనీలు.. ఆర్గనైజర్లదే ఆధిపత్యం ..? • జోగులాంబ గద్వాలలో నిండి మునిగిన రైతులు

ఎర్రతెగులు సోకిన 40 వేల ఎకరాల్లో పైరు ధ్వంసం

- ఎకరాకు 3 లక్షల పెట్టుబడి
- సీడ్ రైతులకు భరోసా కల్పించాలని రైతు సంఘం నాయకుల డిమాండ్

"నకిలీ విత్తనాలతో మమ్ములను నిండా ముంచారు. దీనికి కంపెనీలు, ఆర్గనైజర్లు, సబ్ ఆర్గనైజర్లు బాధ్యత వహించాలి. ఫౌండేషన్ సీడ్ వేసిన పంట పొలాల్లో ఐదు మొక్కలకు ఒక మొక్కనే బాగుంది. మిగతా నాలుగు మొక్కలు గిటుకబారి పోయాయి. ఎర్ర తెగులుతో పూత, కాత ఏదీ రావడం లేదు. ఎకరాకు రెండున్నర లక్షల వరకు పెట్టుబడి అయింది. ఎర్ర తెగులు వల్ల పంట రాదు.. మొలకలను మొత్తం పీకేస్తున్నాం.." అని సీడ్ పత్తి రైతులు లబోదిబోమంటున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో 50 వేల ఎకరాల్లో సీడ్ పత్తిని సాగు చేస్తున్నారు. కావేరి, రాశి, వేద, నూజివీడు, జెకే, పాలమూరు, ధనలక్ష్మి, రాయల, శ్రీరామ, గంగా, తులసి వంటి విత్తనాలను కంపెనీలు ఆర్గనైజర్లు, సబ్‌ఆర్గనైజర్ల ద్వారా రైతులకు అందజేస్తాయి. ప్రతి ఏడాదీ మే నెలలో సబ్ ఆర్గనైజర్లు వచ్చి రైతులకు మొదట ఫౌండేషన్ విత్తనాలు ఇస్తారు. దాంతోపాటు రూ.లక్ష వరకు పంట రుణం అందజేస్తారు. ఆహార పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్ల 30 ఏండ్ల నుంచి వాణిజ్యపంట అయిన సీడ్ పంటలను ఈ ప్రాంతంలో రైతులు సాగు చేస్తున్నారు. అయితే, రైతులు, కంపెనీల మధ్య ఒప్పందం చేసుకోకపోవడం వల్ల పంట నష్టం జరిగితే కంపెనీలను అడిగే వీలు లేకుండా పోయింది. ఎకరాకు రూ.3 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టే ఈ సీడ్ పంటలకు బీమా లేకపోవడం వల్ల రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. పెట్టుబడి కింద ఇచ్చే అప్పుకు కంపెనీలు రెండు రూపాయలు మిత్తి వసూలు చేస్తున్నాయి. మేలో అప్పు ఇస్తే.. తిరిగి జూన్‌లో వడ్డీతో చెల్లించాల్సి ఉంది. ఈ ఏడాది నష్టపోతే వచ్చే ఏడాది అప్పులు తీర్చాల్సి ఉంది. కంపెనీలు మాత్రం ఎటువంటి బాధ్యతా వహించడం లేదు.

> నిలువునా మునిగాం.. రైతులు
> మేలో వేయాల్సిన విత్తనాలను కంపెనీల మాటలు నమ్మి ఏప్రిల్‌లోనే వేశాం. అధిక ఉష్ణోగ్రతలతో పాటు నకిలీ విత్తనాల వల్ల నిలువునా మునిగాం. కంపెనీలు ఆదుకోకపోతే మా బతుకులు ఆగమే. ఎకరాకు రెండున్నర లక్షల ఖర్చు అయింది. అప్పులు మొత్తం మాఫీ చేయాలి. లేదంటే బతికే పరిస్థితి లేదు.

మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో రైతు శివన్న సీడ్ పత్తిని సాగు చేస్తున్నాడు. నకిలీ విత్తనాలు ఇవ్వడం పైరు పంట పూర్తిగా దెబ్బతిన్నది. పంట చేతికి వచ్చే అవకాశం లేకపోవడం చేత మొక్కలను పీకేసి మరో పంట సాగు చేయడానికి సిద్ధమవుతున్నాడు. సీడ్ పత్తి సాగుకు రూ.10 లక్షలకుపైగా పెట్టుబడి అయింది. అదే గ్రామానికి చెందిన ఆంజనేయులు రెండెకరాల్లో సీడ్ పత్తిని సాగు చేశాడు. మంతకల్ మండలం హిందూవాసి గ్రామానికి చెందిన రైతు మల్దకల్ ఎకరం సాగు చేశాడు. గట్టు మండలం బోయలగూడెంలో పుల్లయ్య రెండెకరాలు, రాజు, యువరాజు రెండెకరాల చొప్పున సాగు చేశారు. నకిలీ విత్తనాలు కావడంతో పైరును మేకలు, గొర్రెలకు వదిలేశారు. కొంతమంది రైతులు పైరును ధ్వంసం చేసి ఇతర పంటలు సాగు చేయడానికి సమాయత్తం అవుతున్నారు. గద్వాల జిల్లా ఉండవల్లి అలంపూర్, మల్దకల్, గట్టు, గద్వాల తదితర మండలాల పరిధిలోని సీడ్ పంటలు మొత్తం తొలగిస్తున్నారు. 30 ఏండ్లుగా సాగు చేసుకుంటున్న తమకు ప్రభుత్వం భరోసా కల్పించి బీమాతో పాటు వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకోవాలని సీడ్ రైతులు కోరుతున్నారు.



ఎకరాకు రూ.3 లక్షల పెట్టుబడి అవుతుంది. ఆశించిన స్థాయిలో పంట వస్తే.. 6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాలు విత్తనాలను రూ.40వేలకు అమ్ముకుంటారు. కంపెనీలు రైతుకు కిలో ప్యాకెట్ రూ.400 మాత్రమే ఇస్తాయి. ఫౌండేషన్ విత్తనాలను 400 గ్రాముల ప్యాకెట్‌ను రైతులకు రూ.1100కు అమ్ముతారు. ఇంత ధర పెట్టి విత్తనాలు వేస్తే.. నకిలీ విత్తనాలు కావడం చేత పంట పూర్తిగా దెబ్బతింటోంది. రైతులు వేసిన ఐదు రకాల విత్తనాల్లో ఒకటి మాత్రమే పైరు ఏపుగా పెరుగుతోంది. ఎర్రతెగులు వచ్చి 40 వేల ఎకరాల్లో సీడ్ దిగుబడి ప్రశ్నార్థకంగా మారింది. పంట చేతికి రావాలంటే 8 నెలలు కష్టపడాలి. భార్యాభర్త, పిల్లలు మొత్తం పొలంలో పని చేస్తేనే పెట్టుబడి తగ్గి రైతుకు ఏమైనా గిట్టుబాటు అవుతుంది. రైతులకు కిలో విత్తన ప్యాకెట్‌కు రూ.400 నుంచి 700 ఇస్తేనే గిట్టుబాటు అవుతుంది. జిన్నింగ్ ఖర్చులు సైతం రైతులు గాకుండా కంపెనీలే భరించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

సీడ్ విత్తన రైతులను ఆదుకోవాలి



గద్వాల ప్రాంతంలో సీడ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇటు ఆర్గనైజర్లు, అటు కంపెనీల మధ్య నలిగిపోతున్నారు. ప్రభుత్వం వీరికి బీమా కల్పించడం లేదు. కంపెనీలు ఉచిత విత్తనాలు, వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. నష్టం జరిగితే బీమా సౌకర్యం కల్పించాలి. ఈ ఏడాది జరిగిన నష్టాన్ని కంపెనీ యజమానులే భరించాలి. లేనిచో ఆందోళన చేపడతాం

- నర్సింహా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, గద్వాల

హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

- ఆధునిక సమాజంలో అనాగరిక పాలన
- ప్రమాదంలో మహిళలు : ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు హైమావతి
- ఘనంగా అరుణ మూడో వర్ధంతి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో ప్రధాని మోడీ ప్రభుత్వం హక్కులను కాలరాస్తోందని, ఆధునిక సమాజంలోనూ అనాగరిక పాలన కొనసాగుతోందని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు హైమావతి అన్నారు. వంద ఏండ్ల కిందట ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను కాలరాసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా మిడ్జిల్ మండలం వాడియాల గేటు దగ్గర టీఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఐద్వా జిల్లా మాజీ కార్యదర్శి అరుణ 3వ వర్ధంతి సభ, 'పెరుగుతున్న నిత్యావసర ధరలు- ప్రజలపై ప్రభావం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ.. కొంతకాలం కలిసి జీవించిన వారిని, ఉద్యమాల ద్వారా ప్రజలకు దగ్గరైన వారిని మరిచిపోవడం అంత సులభం కాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించే అరుణ మరణం కుటుంబానికే కాక సీపీఐ(ఎం)కు, ఐద్వాకు తీరని లోటన్నారు. నిత్యావసర సరుకులు నింగిని అంటుతున్న సమయంలో మహిళలను సమీకరించి ఉద్యమాలు చేసే అరుణలాంటి వ్యక్తులు సమాజానికి దూరం కావడం బాధాకరమన్నారు. మహిళల హక్కులను హరించి సమాజాన్ని వెనక్కి నెట్టేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో మహిళలు అత్యంత ప్రమాదంలో ఉన్నారని, వీరి రక్షణకు, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి మహిళా హక్కుల కోసం పరితపించిన అరుణ బాటలో ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మనుషులను మనుషులుగా చూడకుండా ప్రజల మధ్య విభజనలు సృష్టిస్తూ.. మనుధర్మ శాస్త్రం ఆధారంగా పరిపాలన చేస్తామనడం మూర్ఖత్వమన్నారు. బీజేపీ అధికారంలోకొచ్చాక గ్యాస్ బండ ధర రూ.1200కు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడమే గుజరాత్ మోడలా అని ప్రశ్నించారు. భారతదేశంలో అదానీ, అంబానీ రిలయన్స్ కంపెనీలు నిత్యావసర వస్తువులను బ్లాక్ మార్కెట్లోకి తరలించడం వల్లే ధరలు పెరుగుతున్నాయని చెప్పారు. కార్పొరేట్ వ్యాపారులు నిత్యావసర సరుకులను దాచిపెట్టడం వల్లే స్థానిక చిరు వ్యాపారులతోపాటు వినియోగదారులు నష్టపోతున్నారని చెప్పారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ మాట్లాడుతూ.. అనేక ప్రజా ఉద్యమాలను నడిపిన అరుణ జీవితం సంపూర్ణమైనదన్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకపోతే టమాట ధర కిలో 120 రూపాయలకు చేరేది కాదన్నారు. ఇటు రైతులకు అటు వినియోగదారులకు మధ్యలో ఉండే దళారులే రైతు మార్కెట్‌ను శాసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ సమీప ప్రాంతాల్లో వినియోగానికి సరిపడే కూరగాయలు సాగు చేస్తే ఈ స్థాయిలో ధరలు పెరిగేవి కావన్నారు. సాగుబడి తగ్గడం వల్ల దిగుబడి చేస్తున్న కూరగాయలు, ఆహార వస్తువులపై దళారుల ప్రమేయం పెరిగిందన్నారు. వీటన్నింటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తాజాగా ఉమ్మడి పౌరస్మృతి పేరుతో ప్రకటనలు చేస్తోందని విమర్శించారు. ముందుగా అరుణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రాములు, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు కురుమయ్య, వెంకటేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణలో చూసి రాతలు.. కుంభకోణాలు

- ఉపాధ్యాయులను బదిలీ చేసుకోలేని దుస్థితి..
- మన విద్యా విధానం మనది.మన ఆలోచనలు మనవి : ఏపీ మంత్రి బొత్స



అమరావతి: తెలంగాణ విద్యా వ్యవస్థపై ఏపీ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయవాడలో ట్రిపుల్ ఐటీ ప్రవేశాల ఫలితాలు విడుదల సందర్భంగా మంత్రి మాట్లాడారు."ఏపీ విద్యా విధానాన్ని ఆఫ్ట్రాల్ తెలంగాణతో పోల్చి చూడటం సరికాదు. అక్కడంతా చూసి రాతలు, కుంభకోణాలు రోజూ చూస్తున్నాం. ఉపాధ్యాయుల బదిలీలు కూడా చేసుకోలేని దుస్థితి తెలంగాణది. మన విధానం మనది.. మన ఆలోచనలు మనవి" అని బొత్స చెప్పారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ(ఆర్‌జీయూటీ)లోని ట్రిబుల్ ఐటీ కోర్సుల ప్రవేశానికి సంబంధించిన ఫలితాలు విడుదల చేసిన సందర్భంగా బొత్స పై విధంగా వ్యాఖ్యానించారు.

పవన్ మాటలు పట్టించుకోవద్దు: బొత్స

పవన్ కళ్యాన్ మాటలను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని మంత్రి బొత్స అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ఎలా పుట్టిందో పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలని చెప్పారు. వాలంటీర్లు ఆడపిల్లల్ని లోబరుచుకుంటారంటూ కించపరిచే వ్యాఖ్యలు సరికాదన్నారు. మహిళల అదృశ్యంపై ఏ నిఘా వర్గాలు సమాచారం ఇచ్చాయో పవన్ చెప్పాలని అన్నారు. ప్రజల సమాచారాన్ని హైదరాబాద్‌లో ఉంచాల్సిన అవసరం లేదన్నారు. రాజధాని విషయంలో రాష్ట్రప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వంతో ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని చెప్పారు. మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సన్నిహిత సింగపూర్ మంత్రితో ప్రచారం చేశారని విమర్శించారు.

విజయవాడకైనా..విశాఖకైనారెడీ

- నువ్వు వస్తావా?..మమ్మల్ని రమ్మంటావా? : ఏపీ మంత్రి బొత్సకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సవాల్
- విద్యా వ్యవస్థను,విద్యార్థులను అవమానించారంటూ ఆగ్రహం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'తెలంగాణలోని విద్యావ్యవస్థ, పరీక్షల విధానం, అభివృద్ధిపై చర్చకు మా ప్రభుత్వం సిద్ధం. నువ్వొస్తావా? నన్ను రమ్మంటావా?. విజయవాడకైనా, విశాఖకైనా.. ఎక్కడికైనా రెడీ. హైదరాబాద్‌లో ఉన్న నీ ఇంటికైనా సరే' అంటూ ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణకు తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సవాల్ విసిరారు. 'అక్కడ చూసిరాతలు, కుంభకోణాలు, ఉపాధ్యాయులను బదిలీ చేయలేని పరిస్థితి' అంటూ తెలంగాణ విద్యావ్యవస్థపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బొత్సకు కౌంటర్‌గా హైదరాబాద్ సచివాలయంలోని మీడియా సెంటర్‌లో గురువారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'ఆయన పరీక్షలన్నీ చూసి రాశాడేమో అందుకే అలా మాట్లాడిండు. తెలంగాణపై అక్కసు, అభివృద్ధిని చూసి ఓర్వలేనితనం. ఏపీ రాజధాని ఏదంటే చెప్పకోలేని దుస్థితి వాళ్లది. అక్కడ సముద్రం, ఓడరేవు ఉన్నాయి. వాటిపై దృష్టి పెట్టండి. మా విద్యార్థులు, మీ విద్యార్థులకు పోటి పెడదాం. ఇక్కడ పరీక్షలు చూసి రాస్తుంటే...తెలంగాణలోనూ మెడికల్ సీట్లు కావాలని ఏపీ విద్యార్థులు కోర్టుకెందుకెళ్లారు? ఉమ్మడి రాష్ట్రంలో ఏపీపీఎస్సీ పరీక్షల్లో పేర్లు, భాష చూసి మార్కులేసిన చరిత్ర మీది. మరచిపోయారా? ఆయా పరీక్షల పేరుతో దందాలు చేశారు. హైదరాబాద్‌లోని లాడ్జిలు ఎప్పుడు చూసినా ఫుల్‌గా ఉండేవి. సూట్‌కేసులతో వచ్చి దందాలు, పైరవీలతో కుట్రలు చేశారు. తెలంగాణ వచ్చాక ఆ దరిద్రం పోయింది. అంతా పారదర్శకంగా నడుస్తున్నది. ఏపీపీఎస్సీలో చేసిన తప్పులన్నీ గుర్తున్నాయి. ఆర్‌టీఐ సమాచారంతో విస్తుపోయే నిజాలు బయటికొచ్చాయని మంత్రి చెప్పారు.

విద్యాభివృద్ధి గురించి తెలుసుకోకుండా మాట్లాడుతారా?

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

తెలంగాణ విద్యా వ్యవస్థను ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ కించపరిచినట్టుగా మాట్లాడటం దారుణమని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థపై ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలోని సామ నరసింహారెడ్డి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వెయ్యి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అమలు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల మంది విద్యార్థుల కొత్త అడ్మిషన్లు జరిగాయన్నారు. విదేశాల్లో చదువుకోవడానికి ఒక్కొక్క విద్యార్థికి రూ.20 లక్షలు అందజేస్తున్నామని తెలిపారు. గురుకులాల్లో ఒక్కొక్క విద్యార్థికి సంవత్సరానికి రూ.1.20 లక్షలు ఖర్చు చేస్తున్నామని వివరించారు.

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యాభివృద్ధి గురించి తెలుసుకోకుండా మాట్లాడటం సరైంది కాదని హితవు పలికారు. ఏపీలో విద్యావ్యవస్థ గురించి తాము ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. తెలుగు రాష్ట్రాలు కలిసిమెలిసి ఉండాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టంచేశారు. ఇప్పటికైనా ఏపీ మంత్రి బొత్స సత్య నారాయణ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, స్థానిక జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెటింగ్ చైర్మెన్ సురసాని సురేందర్ రెడ్డి, కందుకూరు సింగల్ విండో చైర్మెన్ దేవరశెట్టి చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నే జయేందర్, సీనియర్ నాయకులు సామ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

156 మెడికల్ ఆఫీసర్ల నియామకానికి నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖ లో ఆయుష్ విభాగంలో 156 డాక్టర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. ఇందులో ఆయుర్వేదంలో 54, హోమియోపతి 33, యునానిలో 69 పోస్టులున్నాయి. ఆగస్టు 07 నుంచి 22 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. పూర్తి వివరాల కోసం **mhsrb.telangana.gov.in** వెబ్‌సైట్ సందర్శించాలని సూచించింది.

అన్ని జిల్లాల్లోనూ తునికాకు బోనస్ పంపిణీ..: టీఏజీఎస్ డిమాండ్

- 'పోడు' కేసులు ఎత్తివేయాలి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తునికాకు బోనస్ పేంపిణీని అన్ని జిల్లాల్లోనూ ప్రారంభించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు మిడియం బాబూరావు, పూసం సచిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని అరణ్య భవన్‌లో ఫారెస్టు చీఫ్ కన్జర్వేటర్ రాకేష్ మోహన్ దోబ్రీయల్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగా పోడు భూముల కేసులను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

ప్రపంచాధిపత్య దిశగా నాటో కూటమి!

లిథువేనియా రాజధాని విలినస్ నగరంలో జులై 11, 12 తేదీల్లో జరిగిన వార్షిక నాటో శిఖరాగ్రసభ ఆమోదించిన తీర్మానం, పత్రాలను చూస్తే ప్రపంచ ఆధిపత్యాన్ని సాధించేందుకు మరొక అడుగు ముందుకు వేసినట్లు స్పష్టం అవుతోంది. సామ్రాజ్యవాదుల నేతగా ఉన్న అమెరికా, దాన్ని ఆశ్రయించుకొని లబ్ధిపొందాలని చూస్తున్న జూనియర్ భాగస్వాముల మధ్య కొన్ని విబేధాలు ఉన్నప్పటికీ ప్రపంచాధిపత్యం దగ్గరకు వచ్చేసరికి ఒకే మాట మీద ఉన్నట్లు తేటతెల్లమైంది. ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం గురించి ధనిక దేశాల మీడియాలో పెద్దచర్చ నడపటం జనం దృష్టిని మళ్లించే ఎత్తుగడలో ఒక భాగం తప్ప తాజా సమావేశాల ప్రధాన అజెండా అది కాదు. ఇప్పటికైతే దాని గురించి అడగొద్దు, పుతిన్ సేనలతో పోరాడేందుకు మీకు కావాల్సి అస్త్రాలన్నింటినీ అందిస్తామంటూ నాటో కూటమి దానిలో లేని జపాన్ వంటి దేశాలు కూడా వాగ్దానాలు చేశాయి. అంటే ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించే ఉద్దేశ్యం వాటికి ఏ కోశానా లేదని, ఎలాగైనా సరే రష్యాను ఓడిస్తే తమకు ఎదురులేదని ప్రపంచాన్ని భయపెట్టి పెత్తనాన్ని నెలకొల్పటం సులభమనే వైఖరి కనిపించింది. ఇస్తామన్న అస్త్రాలతోనే జెలెన్‌స్కీ సంతృప్తి ప్రకటించాడు.

> ఉక్రెయిన్‌కు అపరిమితంగా ఆయుధాలు అందించటం నాటో హక్కని చెబుతున్న దేశాలు తన భద్రత కోసం ఒప్పందాలు, ఆయుధ సేకరణ చేస్తున్న రష్యాది తప్పంటున్నాయి. ఈ క్రమంలోనే మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా ప్రాంతాలు, ఇండో-పసిఫిక్ ప్రాంతం నాటోకు ఎంతో ముఖ్యమని చెప్పాయి. ఈ క్రమంలోనే జపాన్‌లో నాటో కార్యాలయ ప్రారంభం గురించిన ప్రతిపాదలనలకు విలినస్‌లో ఆమోదముద్ర వేయాలని చూసినా పర్యవసానాలనూ ఊహించి తాత్కాలికంగా వెనక్కు తగ్గారు.



విలినస్ సమావేశం విడుదల చేసిన 24పేజీల ప్రకటన, సమావేశాల్లో ఆమోదించిన దాదాపు నాలుగువేల పేజీల పత్రాలలో ఉక్రెయిన్ సంక్షోభం ఒక పేజీ వంటిదే. శాంతి చర్చలు జరగాలంటే బేషరతుగా పుతిన్ సేనలు అక్కడి నుంచి వైదొలగాలని మరోసారి పునరుద్ఘాటించారు. మరోవైపు ఇప్పటికిప్పుడు కాకున్నా భవిష్యత్‌లో నాటోలో చేర్చుకుంటామని కూడా పేర్కొన్నారు. ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకొని ఆయుధాలతో తమ గుమ్మం ముందు దిగి ముప్పు తెస్తారనే భయంతోనే రష్యా ప్రత్యేక సైనిక చర్యకు దిగిన సంగతి తెలిసిందే. గతేడాది ఆమోదించిన ఫిన్లండ్, తాజాగా ఓకే చెప్పిన స్వీడన్‌తో మరోవైపు నుంచి రష్యా ముంగిటకు నాటో సరిహద్దులు ఇప్పటికే విస్తరించాయి. చక్రబంధంలో ఇది భాగమే. మాస్కోకు ముందు పూర్వపు రాజధాని నగరమైన సెంట్ పీటర్స్ బర్గ్‌కు 150 కిలోమీటర్ల దూరంలో ఇప్పుడు నాటో సేనలను మోహరించవచ్చు. బాల్టిక్ ఇప్పుడు నాటో సముద్రంగా మారింది. ఫిన్లండ్‌కు మోకాలడ్డుతామని చెప్పిన టర్కీని దారికి తెచ్చుకున్నారు. దాన్ని పుతిన్ నుంచి దూరం చేసేందుకు చివరకు ఎఫ్16 యుద్ధ విమానాలను ఇచ్చేందుకు అమెరికా అంగీకరించింది. చాపకింద నీరులా తూర్పు ఐరోపాలో సేనలు, ఆయుధాల మోహరింపు పథకాలను విలినస్‌లో ఆమోదించారు. దానిలో భాగంగా తక్షణమే స్పందించే నాటో దళాలను ఇప్పుడున్న 40వేల నుంచి మూడులక్షలకు పెంచుతారు. ఉక్రెయిన్‌కు సభ్యత్వం ఇవ్వటమంటే తక్షణమే రష్యాతో పోరుకు దిగినట్లే. అందుకు ఇప్పుడున్న సన్నద్ధత చాలదు గనుక ఇలాంటి ఏర్పాట్లన్నీ చేసుకుంటున్నారు. మరోవైపున పోలాండ్ లేదా ఇతర నాటో సభ్యదేశాలు ఏదో ఒకసాకుతో ఉక్రెయిన్‌లో దళాలను మోహరించేందుకు అమెరికా అనుమతితో తలుపులు తెరిచినట్లు చెబుతున్నారు. అంటే నాటో సభ్యత్వం, ఇతర సాంకేతిక అంశాలను పక్కన పెడితే రష్యాతో అమీతుమీ తేల్చుకొనేందుకు సిద్ధం అవుతున్నారు, ఇది ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తుంది.

తాజా నాటో సమావేశాల తీర్మానంలో మరొక ముఖ్య అంశం చైనా మీద కేంద్రీకరణ. గతేడాది మాడ్రిడ్ సమావేశాల్లో చైనా నుంచి సవాలు ఎదురవుతున్నదన్న ఒక్క ముక్కతో నాంది పలికారు. ఈ సారి పదిహేను సందర్భాలలో చైనా ప్రస్తావనలు తెచ్చి ఆరోపణలు, దాడి తీవ్రతను పెంచారు. బీజింగ్ నుంచి వ్యవస్థాపూర్వకమైన సవాలు ఎదురవుతున్నదనే పల్లవి అందుకున్నారు. తన రాజకీయ, ఆర్థిక, మిలిటరీతో ప్రపంచంలో తన ముద్ర వేస్తున్నదని, ఇది నాటో, ఇతర దేశాల భద్రతకు, చట్టబద్ధమైన పాలనకు ముప్పు తెస్తున్నదని ఆరోపించారు. రష్యాతో వ్యూహాత్మక ఒప్పందం చేసుకోవటం తీవ్రత మరింత పెరిగిందని ప్రపంచాన్ని భయపెట్టేందుకు ఒక మైండ్ గేమ్‌ను ప్రారంభించారు. ఉక్రెయిన్‌కు అపరిమితంగా ఆయుధాలు అందించటం నాటో హక్కని చెబుతున్న దేశాలు తన భద్రత కోసం ఒప్పందాలు, ఆయుధ సేకరణ చేస్తున్న రష్యాది తప్పంటున్నాయి. ఈ క్రమంలోనే మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా ప్రాంతాలు, ఇండో-పసిఫిక్ ప్రాంతం నాటోకు ఎంతో ముఖ్యమని చెప్పాయి. ఈ క్రమంలోనే జపాన్‌లో నాటో కార్యాలయ ప్రారంభం గురించిన ప్రతిపాదలనలకు విలినస్‌లో ఆమోదముద్ర వేయాలని చూసినా పర్యవసానాలనూ ఊహించి తాత్కాలికంగా వెనక్కు తగ్గారు. మొత్తం మీద చూసినప్పుడు ప్రపంచీకరణ వైఫల్యంతో తలెత్తిన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ప్రపంచానికే ముప్పు తెస్తున్నారని శాంతి శక్తులు గ్రహించాలి.

రాళ్లలో రతనాలు... అబద్ధాలలో వాస్తవాలు!


డాక్టర్ దేవరాజు మహారాజు

కొన్ని విషయాలకు ఉపోద్ఘాతం అక్కరలేదు - నేరుగా విషయంలోకి వెళ్ళొచ్చు...

16 మే 2014న బీజేపీ పూర్తి మెజారిటీతో ఎన్నికల్లో గెలిచింది. అది ఊహించని ఆ పార్టీ కార్యకర్త, మోడీ వీరాభిమాని సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు. తట్టుకోలేక మూర్ఛపోయాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్చారు. తర్వాత అతను కోమాలోకి వెళ్ళాడు. కొంత కాలం తర్వాత కోమాలోంచి బయటపడి, బాహ్య పరిస్థితుల్ని అర్థం చేసుకున్నాడు. అందరినీ గుర్తుపట్టసాగాడు. ఇంతలో రౌండ్స్‌లో ఉన్న డాక్టరుగారు అక్కడికి వచ్చారు.

భారతదేశంలో పరిస్థితులన్నీ మారిపోయి ఉంటాయని, తమ ప్రియతమ నాయకుడు మోడీజీ అన్నీ చక్కదిద్ది ఉంటాడు - అని అనుకుని, ఆ పేషంట్ కొన్ని ప్రశ్నలడిగాడు. అవి ఈ విధంగా ఉన్నాయి...

డాక్టర్ గారూ! అవినీతి లేని ఈ స్వేచ్ఛా భారతం మీకు ఎలా అనిపిస్తోందీ?

రాహుల్ గాంధీ, సోనియా గాంధీ అందరూ జైల్లో పడ్డారా? లేక ఇటలీ పారిపోయారా? గాలి సోదరులు, రాబర్ట్ వాద్రాలంతా ఏ జైల్లో ఉన్నారూ?

> "పాత మొబైల్ ఇచ్చేసి కొత్త మొబైల్ తీస్కోండి!" అన్న ప్రకటన చూసి ఓ అమాయక ప్రాణి ఎగిరి గంతేశాడు. మోడీ చెప్పిన 'అచ్చేదిన్' అంటే ఇదేనేమో అనుకుని, ఎప్పటినుండో వాడుతున్న తన పాత ఆండ్రాయిడ్ ఫోన్ జేబులోంచి తీసి చూసుకున్నాడు. 'ఇది ఇచ్చేసి కొత్త ఫోన్ తెచ్చుకుందాం!' అనుకుని ప్రకటన కింద ఉన్న అడ్రసు వెతుక్కుంటూ వెళ్ళాడు. అక్కడ అద్భుతమైన భవనమైతే ఉంది. కానీ, దుకాణమేదీ లేదు. ఆ భవనం ముందు ఇద్దరు మనుషులు కర్రలు పట్టుకుని ఉన్నారు. వాళ్ళేదో మాట్లాడుకుంటూ నవ్వుకుంటున్నారు.

సరే డాక్టర్ సాబ్, నేను లక్నోకు బుల్లెట్ ట్రెయిన్‌లో వెళ్ళొచ్చా?

మోడీజీ ప్రారంభించి ఉంటారుకదా?

పెద్దనోట్ల రద్దుతో దేశంలోని నల్లడబ్బంతా ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఉంటుంది. స్విస్ బ్యాంక్ నుండి బోలెడంత డబ్బు మోడీజీ వెనక్కి తెప్పించి ఉంటారు కదా? ఈ దేశానికి పట్టిన దరిద్రం అంతా వదిలిపోయి ఉంటుంది!

మాట్లాడే అవకాశం ఇవ్వకుండా పేషంట్ ప్రశ్నలు అడుగుతూ ఉంటే, డాక్టరు గుడ్లు మిటకరించి చూడటం తప్ప ఏమీ చేయలేకపోయాడు. అసలు దేశానికి పట్టిన దరిద్రమే ఆ పార్టీ అనీ, ఆ నాయకుడూ అనీ - ఆ కుర్ర డాక్టరు పేషంట్‌కు చెప్పలేకపోయాడు.

నాకు గొప్ప సంతోషంగా ఉంది డాక్టర్ గారూ! మోడీజీ ఒక్కొక్క భారతీయుడి ఖాతాల్లో పదిహేను లక్షలు వేసేసి ఉంటారు. నా అక్కౌంట్‌లో కూడా పడే ఉంటాయి. ఆ డబ్బు మా ఆవిడ ఏం చేసిందో - ఇంటికి వెళ్ళాక అడగాలి!

ఈ దెబ్బతో అమెరికన్ డాలర్ విలువ కిందపడి, గిలగిల కొట్టుకుని, 30కి చేరుకుంది కదా? నాకు తెలుసు - అంత పనీ జరిగే ఉంటుంది. ఇక నేం? ప్రతి భారతీయుడు మోడీజీయే తమకు జీవితకాలం ప్రధానిగా ఉండాలని కోరుకుని ఉంటాడు.

వంట గ్యాసు ఉచితం. కూరగాయలు, ఉల్లిగడ్డలు, ఆలుగడ్డలు అన్నీ ఉచితం... జీవితం ఎంత ఆనందకరంగా మారిందోకదా?

మోడీజీ దెబ్బకు పాకిస్థాన్‌వాడు హడలెత్తి పోయి ఉంటాడు. దావ్ దావూద్ ఇబ్రహీంను అప్పగించి 'జీ హుజూర్' అని ఉంటాడు - కదా? కాంగ్రెస్ హయాంలో లాక్కున్న భూములన్నీ మోడీజీ ప్రభుత్వం మళ్ళీ రైతులకు తిరిగి అప్పగించి ఉంటుంది. ఎంతైనా నడుస్తున్నది మన ప్రభుత్వం కదా? ప్రతి భారతీయ పౌరుడికీ మేలు జరిగే ఉంటుంది!

ఇక నా గురించి నాకు ఏమాత్రం బెంగలేదు డాక్టర్ సాబ్! అన్నీ మా మోడీజీ చూసుకుంటాడు. ఇంత పెద్ద దేశాన్ని చూసుకునేవాడు నన్ను చూస్కోలేడా?

గుక్క తిప్పకోకుండా, పట్టలేని ఆనందంతో మాట్లాడుతున్న పేషంట్ మాటలు నిలబడి వింటున్న ఆ అమాయక డాక్టరు మీద బాగా పనిచేశాయి. ఆయన సున్నిత మనస్కుడు. అందుకే తలదిమ్మెక్కి, కళ్ళు తిరిగి కింద పడిపోయాడు. దేశంలోని సగటు మనిషి పరిస్థితి లాగా, ఈ కుర్ర డాక్టరు పని అయిపోయింది - నర్సులు పరిగెత్తుకుంటూ వచ్చి లేపారు, స్పృహ తప్పాడని అనిపించి తీసుకెళ్ళి మరో బెడ్ మీద పడుకోబెట్టారు. విషయం తెలుసుకుని సీనియర్ డాక్టర్ పరుగు పరుగున అక్కడికి వచ్చాడు. పడిపోయిన కుర్ర డాక్టరుకు ట్రీట్‌మెంట్ ప్రారంభించాడు.

పేషంట్ ఏం మాట్లాడాడు? డాక్టరు ఎందుకు పడిపోయాడూ? అన్న విషయం ఆసుపత్రి సూపరింటెండెంట్ క్షుణ్ణంగా తెలుసుకున్నాడు. మోడీజీ వీరాభిమాని అయిన పేషంట్‌ను మెడికల్ టీం పరీక్షించింది. చికిత్స చేయడం తమ ఆసుపత్రిలో కుదరదని, వెంటనే 'మెంటల్ ఎసైలమ్'కు పంపించారు.

కుర్ర డాక్టర్ సంతోషంగా లేచి కూర్చుని, ధైర్యంగా విధులు నిర్వహించుకోసాగాడు.

❁❁❁ ❁❁❁ ❁❁❁

పెళ్ళంటూ చేసుకుంటే ప్రధాని నరేంద్రమోడీనే చేసుకుంటానని ఒక మహిళ నెల రోజులు ఢిల్లీ - జంతర్ మంతర్ వద్ద నిరాహారదీక్ష చేసిందంటే, మనకు ఆశ్చర్యం కలుగుతుంది. ప్రతిరోజూ ధర్నాలతో, నిరసనలతో దద్దరిల్లిపోయే ఢిల్లీ - జంతర్ మంతర్ వద్ద, రాజస్థాన్ - జైపూర్‌కు చెందిన జయంతి (45) అనే మహిళ - నిరాహార దీక్ష చేపట్టింది. అప్పుడు మీడియా అంతా ఆమె చుట్టూ తిరిగింది. తను ప్రధాని నరేంద్రమోడీని వివాహం చేసుకోవాలని అనుకుంటున్నట్టు - ఆమె మీడియాకు చెప్పింది. తనకు ఉన్న ఆస్తులన్నీ అమ్మి రెండు కోట్ల రూపాయల వరకట్నం కూడా ఇస్తానని అంది. తనకు 1989లో పెళ్ళయ్యిందనీ, అయితే తన భర్త తనను వదిలేసి ఎక్కడికో వెళ్ళిపోయాడనీ - 28ఏండ్లుగా ఎదురు చూస్తున్నా ఆయన తిరిగి రాలేదని ఆమె మీడియాకు తెలిపింది. వెంటనే ఒప్పుకోవాలని ఆ మహిళ, మీడియా ద్వారా మోడీజీకి విన్నవించుకుంది. జంతర్ మంతర్ నుండి గనుక తనను ఖాళీ చేయిస్తే... పరిణామాలు తీవ్రంగా ఉంటాయనీ... అప్పుడు తను నేరుగా ప్రధాని నివాసం ముందే ఆందోళన కొనసాగిస్తానని హెచ్చరించింది. ఇది కల్పితం కాదు. 2016-2017 కాలంలో యదార్థంగా జరిగిందే! జైపూర్ వుమెన్ ఆన్ హంగర్ స్ట్రైక్ / పి.యం. మోడి మ్యారీమీ - వంటి శీర్షికలతో యుట్యూబ్ వీడియోలున్నాయి. తనకు పెళ్ళి అయ్యిందన్న నిజాన్ని మోడీతో చెప్పించడానికి ఈ విధంగా ఎవరో పథకం ప్రకారం నాటకం ఆడించి ఉంటారు. అబద్ధాలు చెప్పే నోటితో నిజాలు పలికించడమంటే మాటలా?

❁❁❁ ❁❁❁ ❁❁❁

"పాత మొబైల్ ఇచ్చేసి కొత్త మొబైల్ తీస్కోండి!" అన్న ప్రకటన చూసి ఓ అమాయక ప్రాణి ఎగిరి గంతేశాడు. మోడీ చెప్పిన 'అచ్చేదిన్' అంటే ఇదేనేమో అనుకుని, ఎప్పటినుండో వాడుతున్న తన పాత ఆండ్రాయిడ్ ఫోన్ జేబులోంచి తీసి చూసుకున్నాడు. 'ఇది ఇచ్చేసి కొత్త ఫోన్ తెచ్చుకుందాం!' అనుకుని ప్రకటన కింద ఉన్న అడ్రసు వెతుక్కుంటూ వెళ్ళాడు. అక్కడ అద్భుతమైన భవనమైతే ఉంది. కానీ, దుకాణమేదీ లేదు. ఆ భవనం ముందు ఇద్దరు మనుషులు కర్రలు పట్టుకుని ఉన్నారు. వాళ్ళేదో మాట్లాడుకుంటూ నవ్వుకుంటున్నారు. వాళ్ళని అడిగితే విషయం తెలుస్తుంది కదా అనుకుని వాళ్ళ దగ్గరికి వెళ్ళాడు. ఆ ప్రకటన గురించి అడిగాడు.



"అవును! ఆ ప్రకటన ఇచ్చింది మేమే! జై శ్రీరామ్" అన్నాడొకడు.

"తియ్! నీ పాత ఫోను మాకు ఇచ్చెళ్ళు, పక్కవీధిలో మాదే మొబైల్ షాపుంది. అక్కడ కొత్తది కొను" అని ఆర్డరు వేశాడు మరొకడు.

"నేను కొనుక్కోవడమేమిటీ? పాతది ఇస్తే కొత్తది ఇస్తామన్నారు కదా?" అన్నాడు అమాయక ప్రాణి.

"అలా అని ప్రకటనలో ఉందా." అని మరొకడు గుడ్లురిమి చూశాడు. కర్రపైకెత్తాడు కూడా!

"నీలాగా బాగా చదువుకున్నోళ్ళకు విషయం అర్థం కాదు. పాతది ఇచ్చేసి కొత్త మొబైల్ తీస్కోండి" అని అన్నాం. అందులో తప్పులేదు. వెళ్ళి కొనుక్కోరాదా? ఎవరు వద్దన్నారూ?" అని దబాయించాడు ఒకడు.

"గప్ చిప్‌గా ఇచ్చేసి వెళ్ళు, లేదంటావా తలపగులుతుంది జాగ్రత్త!" అన్నాడు మరొకడు. దేశాన్ని నడుపుతున్న ఇద్దరు గుండాల్లాగానే ఉన్నారే వీళ్ళూ - అనుకుని, మరో మార్గం లేక పాత మొబైల్ వారికి ఇచ్చేసి, భయం భయంగా వెనుదిరిగాడు అమాయక ప్రాణి. 'అమ్మబాబోయ్ డబుల్ ఇంజన్ అంటే ఇదా?' అనుకున్న అమాయక ప్రాణికి జ్ఞానోదయమైంది.


> పెళ్ళంటూ చేసుకుంటే ప్రధాని నరేంద్రమోడీనే చేసుకుంటానని ఒక మహిళ నెల రోజులు ఢిల్లీ - జంతర్ మంతర్ వద్ద నిరాహారదీక్ష చేసిందంటే, మనకు ఆశ్చర్యం కలుగుతుంది. ప్రతిరోజూ ధర్నాలతో, నిరసనలతో దద్దరిల్లిపోయే ఢిల్లీ - జంతర్ మంతర్ వద్ద, రాజస్థాన్ - జైపూర్‌కు చెందిన జయంతి (45) అనే మహిళ - నిరాహార దీక్ష చేపట్టింది. అప్పుడు మీడియా అంతా ఆమె చుట్టూ తిరిగింది. తను ప్రధాని నరేంద్రమోడీని వివాహం చేసుకోవాలని అనుకుంటున్నట్టు - ఆమె మీడియాకు చెప్పింది. తనకు ఉన్న ఆస్తులన్నీ అమ్మి రెండు కోట్ల రూపాయల వరకట్నం కూడా ఇస్తానని అంది.

❁❁❁ ❁❁❁ ❁❁❁

హిట్లర్ కాలంలో జర్మనీ ఎంతో వెలిగిపోయింది. ఉదాహరణకు కొన్ని విషయాలు చూద్దాం! ఆయన విశ్వాసాలు చాలా బలమైనవి. ఒక మతమంటే, ఒక వర్గమంటే ఆయనకు గిట్టదు. వారిని శత్రువులుగా చూసేవాడు. హిట్లర్‌ను ఎవరైనా విమర్శిస్తే ఆయన అనుచరగణం తట్టుకునేది కాదు. ఆ కాలంలో ఉన్న మీడియా సంస్థలన్నీ విధిగా ఆయన పాటే పాడాల్సి వచ్చేది. ప్రత్యర్థుల్ని అన్ని రకాలుగా నిర్దాక్షిణ్యంగా తొక్కేసేవాడు. వాళ్ళని దేశద్రోహులని పిలిచేవాడు. దేశ ప్రజల సమస్యలన్నీ కేవలం తను మాత్రమే తీర్చగలనని చెప్పుకునేవాడు. ఆయన ప్రవేశపెట్టిన గొప్ప నినాదం 'గుటే టాగే కొమ్మెన్' - అంటే అచ్చేదిన్ - మంచిరోజులొస్తాయని ఆశ కల్పించేవాడు. రేడియోలో ప్రసంగించడానికి తెగ ఉత్సాహపడేవాడు. ప్రసంగించే ముందు ఫ్రెండ్స్ - బ్రదర్స్ అండ్ సిస్టర్స్ - అంటే మిత్రోఁ - భాయియో! అవుర్ బహెనోఁ - అని సంబోధించేవాడు. ఫొటోలు దిగడానికి హిట్లర్ భలేగా ముచ్చటపడేవాడు. అడ్డంగా ఉన్న ఇతర దేశాధినేతల్ని పక్కకు లాగి కెమెరాకు ఫోజులిచ్చేవాడు కాదు లెండి! అబద్ధాల్ని పచ్చి నిజాలన్నట్టు నమ్మించే ప్రయత్నం నిరంతరం చేస్తుండేవాడు. తను మాట్లాడటమే కాని, ఎదుటి వాడు చెపుతున్నదేమిటో అస్సలు వినిపించుకునేవాడు కాదు.

గమనిక: ఇవన్నీ నియంత హిట్లర్‌కు సంబంధించిన విషయాలే. వీటితో ఎవరికైనా, మరెవరైనా గుర్తుకొస్తే, తప్పువారి విజ్ఞతదే, పరిజ్ఞానానిదే అవుతుంది! ఇది కేవలం హిట్లర్ వ్యక్తిత్వ చిత్రణే!

-వ్యాసకర్త: సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త.



వరదలు కావాలి... ఓ గుణపాఠం


ప్రకృతి నుండి ఆశించాలే తప్ప దానిని శాసించ కూడదనేది అక్షర సత్యం. న్యూటన్ శాస్త్రవేత్త చెప్పిన చర్యకి ప్రతిచర్య ఉంటుందనే సూత్రం పర్యావరణానికి కూడా వర్తిస్తుందేమో అన్న సందేహం నిన్నటి ఉత్తర భారత రాష్ట్రాల్లో భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదల విలయాన్ని చూశాక కలుగకమానదు. విపత్తులు రావడానికి మానవుడు ఆవరణానికి చేస్తున్న ద్రోహమే అని నిర్మొహమాటంగా చెప్పొచ్చు. ఈ నెల 9 నుండి హిమాచల్ ప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్‌లలో కురుస్తున్న భారీవర్షాల కారణంగా నదులు పొంగి పొర్లుతున్నాయి. వరదలతో పాటుగా అక్కడక్కడ కొండచరియలు విరిగిపడడం వలన ఉత్తరాది రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. ఈ రాష్ట్రాలలో భారీ వర్షానికి కారణం రుతుపవనాలు, వీటికి తోడైన పశ్చిమ దిశ గాలులని భారత వాతావరణశాఖ అధికారులు తెలిపారు. పశ్చిమ గాలులనేవి మధ్యధరా సముద్రంలో ఉద్భవించి మధ్య ఆసియా తూర్పు ప్రాంతం వైపు కదిలే అల్పపీడనం. దీని కారణాన ఉత్తర భారతదేశ వాతావరణంలో మార్పులు వస్తాయి. జూలైలో దేశం మొత్తం మీద కంటే 30శాతం ఎక్కువ, వాయువ్యంలో సాధారణం కంటే 52శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. హిమాచలప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం 8మిల్లీ మీటర్లు, కానీ ఈ ఆదివారం 103.4మిల్లీ మీటర్ల వర్షం పడింది. అదే రోజు రాత్రి ఎనిమిదిన్నర వరకు 36గంటల వ్యవధిలో ఢిల్లీలో రికార్డ్ స్థాయిలో 260మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ నెల మొత్తంగా 195.8మిల్లీ మీటర్ల వర్షం కురియాల్సి ఉండగా రోజున్నరలోనే 30శాతం ఎక్కువ కురిసింది. ఈ 40ఏండ్లలో జులై నెలలో ఒకేరోజు అత్యధిక వర్షం నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. 1958 తరువాత ఈ నెలలోనే జరగడం ఇది మూడోసారి. హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి సగటు వర్షపాతం కంటే 10 రెట్లు ఎక్కువ కురిసింది.

గత యాభైఏండ్లలో తమ రాష్ట్రం ఇంత భారీ వర్షాలు చూడలేదని సాక్షాత్తూ హిమాచల్‌ప్రదేశ్ ముఖ్య మంత్రి చెప్పడం అక్కడి ఘోర పరిస్థితికి నిలువుటద్దం. ఈ రాష్ట్రంలో చాలా వంతెనలు తెగిపడ్డాయి. కార్లు, జీపులు, లారీలు వరదలో కొట్టుకుపోయాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని భుంతర్ వ్యాలీ వంతెన బియాస్‌నది వరదధాటికి కొట్టుకు పోయింది. ఎన్నో భవనాలు నేలమట్టమయ్యాయి. జల విద్యుత్ కేంద్రాలు మూతపడ్డ కారణంగా కొన్ని గ్రామాలు చీకట్లో కొట్టుమిట్టాడు తున్నాయి. చాలా గ్రామాల ప్రజలకు తాగునీరు, ఆహారం లేదు. అత్యవసర రోగులకు వైద్య సదుపాయం లేదు. పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయి, వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. కోట్ల రూపాయల విలువైన ఆస్తి నష్టం జరిగింది. ఉత్తరాఖండ్‌లోనూ అదే పరిస్థితి. జుమ్మగడ్ నదిపై వంతెన కూలిపోవడం వలన చాలా గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. గులార్ వద్ద కొండచరియలు విరిగిపడి గంగానదిలో జీపు పడి అందులో ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురు చనిపోయారు. పోంచ్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు ఆర్మీ జవానులు ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయారు. ఎంతో మంది వరదల్లో చిక్కుకున్నారు. జమ్మూ శ్రీనగర్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడటంతో ఎంతో మంది అమర్నాథ్ యాత్రికులు మార్గమధ్యంలో చిక్కుకున్నారు. ఢిల్లీలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. యమునా, బియాస్ నదులతో చాలా నదులు పొంగిపొర్లు తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు వీధుల నుండి నీటిని పారదోలేందుకు అనేక ప్రాంతాల్లో పంపులను ఉపయోగించారు, ప్రజలు మోకాళ్లలోతు నీటిలో కొట్టుమిట్టాడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులిచ్చారు.

మన దేశ భూభాగంలో సుమారు 30శాతం వరదలకు గురవుతుంది. దేశంలో వరద ముప్పున్న 50మిలియన్ హెక్టార్ల భూమిలో 24.9శాతం ఉత్తరప్రదేశ్, 15శాతం బీహార్ రాష్ట్రాల్లోనే ఉంది. గంగా, బ్రహ్మపుత్ర, సింధు, ద్వీపకల్ప నదీ పరివాహక ప్రాంతాలలో ఎక్కువ వరదలొస్తాయి. ఈ వరదల వలన ప్రతీ ఏటా సుమారు 1464 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు 86,288 పశువులు మరణిస్తున్నాయి. అయితే ఈ వరదలు రావడానికి కారణం వాతావరణ మార్పులు, అటవీ నిర్మూలన. పట్టణీకరణలో భాగంగా లోతట్టు పంటభూములను నివాస స్థలాలుగా మార్చడం, మైనింగ్ మొదలగు మానవ కార్యకలాపాలు ముఖ్య భూమికను పోషిస్తాయి. ఇంకా రోడ్లు, కరకట్టలు, రైల్వే మార్గాలు, కాలువలు మొదలైనవి. నదుల స్వేచ్ఛా ప్రవాహాన్ని అడ్డుకోవడం వరదలకు కారణమవుతున్నాయి. ప్రకృతి విపత్తులను అడ్డుకోవడం మానవతరమా? అనుకోవడం కంటే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే అవాంతరాలను అరికట్టే అవకాశముందని నిపుణుల సూచన. ప్రధానంగా పర్యావరణ కాలుష్యం లేకుండా చూడటం, అడవులను కాపాడుకోవడం. పట్టణాల్లో వర్షం నీరు సాఫీగా పోయేటట్లు ప్రణాళికలు రూపొందించడం, ముందస్తు ప్రణాళికల సిద్ధం చేసుకోవడం, పర్యావరణానికి హానికలగకుండా చూడటం ద్వారా వరద ముప్పును అడ్డుకోవచ్చు.

- డి.జె మోహనరావు, 9440485824


జీఎస్టీ ప్రస్థానంలో సామాన్యులే సమిధలు


జి. కిషోర్‌కుమార్

దేశ పరోక్ష పన్నుల చారిత్రాత్మక గమనంలో అతిపెద్ద పన్నుల సంస్కరణగా రూపొందించి 'ఒకే దేశం-ఒకే పన్ను' నినాదంతో కేంద్రంలోని బీజేపీ తీసుకొచ్చినదే 'గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్' (జీఎస్‌టీ). ఈ విధాన రూపకల్పన ప్రస్థానం 2023 జూన్‌కు ఆరేండ్ల కాలాన్ని, జులై 11వ తేదీతో 50 జీఎస్టీ కౌన్సిల్ సమావేశాలను పూర్తిచేసు కుంది. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖామంత్రి "జీఎస్‌టీ కౌన్సిల్ - ప్రయాణం దిశలో 50 అడుగులు" అనే లఘు చిత్రాన్ని విడుదల చేశారు. వినడానికి ఎంతో వినసొంపుగా అనిపించినప్పటికీ దీని ప్రవేశిక మొదలు నుంచి నేటివరకు కూడా జీఎస్టీ మొత్తంలో సామాన్యులే సమిధలని చెప్పక తప్పదు. 122వ రాజ్యాంగ సవరణ బిల్లు (101వ సవరణ చట్టం) ద్వారా 2016లో జీఎస్టీ చట్టాన్ని ఆమోదించి, అమలుకు అంకురార్పణ చేశారు. రాష్ట్రంలో ఏదైనా వస్తువుల సరఫరా లేదా సేవలు పొందినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి చెల్లించేందుకు నిర్దేశించిన సెంట్రల్ జీఎస్‌టీ (సీజీఎస్‌టీ), రాష్ట్రంలో ఏదైనా వస్తువులు సరఫరా చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్ళే పన్నుకు సంబంధించిన రాష్ట్ర జీఎస్‌టీ (ఎస్‌జీఎస్‌టీ), అంతర్రాష్ట్ర వ్యాపారం లేదా వాణిజ్యంలో భాగంగా వస్తువులు, సేవల సరఫరాపై విధించే సమగ్ర వస్తుసేవల పన్ను (ఐజీఎస్‌టీ)గా, జీఎస్‌టీ విధాన ప్రక్రియను వర్గీకరించారు. ఈ విధాన ప్రక్రియలో ఇప్పటివరకు 60 వేల రిజిస్ట్రేషన్లు నకిలీవిగా భావించి 43వేల రిజిస్ట్రేషన్ల ప్రాంతాలలో సోదాలు జరిపి 11,140 నకిలీవిగా తేల్చారు.

ఇటీవల జరిగిన 50వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో, ఆన్‌లైన్ గేమింగ్ ముఖవిలువలో 28శాతం టాక్స్ విధింపునకు నిర్ణయం తీసుకుంది. హార్స్‌రేసింగ్, క్యాసినోలకు కూడా ఈ రేటు వర్తించనుంది. క్యాన్సర్ సంబంధిత ఔషధాలు, అరుదైన వ్యాధులకు వినియోగించే కొన్ని మందులు, ప్రత్యేక వైద్యపరిస్థితులలో అవసరమయ్యే కొన్ని ఆహార ఉత్పత్తులను జీఎస్టీ నుంచి మినహాయిస్తూ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం ఆహ్వానించదగ్గ పరిణామం. ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే.

మరోవైపు జీఎస్టీ వల్ల పెద్ద ఎత్తున నష్టపోయింది బడుగు, బలహీన వర్గాల ప్రజలు. జీఎస్టీ రూపకల్పనతో ధరలు తగ్గేందుకు వీలు కలిగి పేద రాష్ట్రాలు లాభపడతాయని, సులభమైన, సమ్మిళిత పన్నురేట్లతో ఏకరూపత, మెరుగైన పోటీతత్వం, సులభ నిర్వాహణా సౌలభ్యం, అధిక రాబడి సామర్థ్యం, మొత్తం పన్ను రాబడి నుంచి ఉపశమనం వంటి ప్రయోజనాలు చేకూరతాయని ఉద్దేశించిన లక్ష్యం సాకారం కాలేదు. వివిధ రకాల వస్తు సేవలను 1శాతం, 5, 12, 18, 28 శాతం జీఎస్‌టీ పన్ను శ్లాబుల పరిధిలోకి వచ్చేలా చూసింది. అయితే అది సామాన్యుడి ఆదాయమే ప్రాతిపదికగా పన్నుల పరిధి విస్తృతమవున్న నేపథ్యంలో పన్నుల వ్యవస్థ అసమానతలకు జీఎస్టీ ప్రక్రియ పరిష్కారం చూపలేదు. జీఎస్టీ అమలు ప్రారంభం నుంచి 50వ కౌన్సిల్ సమావేశం వరకు సుమారు 1500 నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొంటున్నప్పటికీ వీటిలో సామాన్యుడికి స్వాంతన చేకూర్చినవి అతి తక్కువ. కానీ ప్రభుత్వానికి ఉపయోగపడింది ఎక్కువే. ఈ ఆరేండ్ల జీఎస్‌టీ అమలు ప్రస్థానంలో, దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం పన్ను ఆదాయంలో సగానికి పైగా జీఎస్టీ ద్వారానే సమకూరింది. తాజాగా ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.18.10లక్షల కోట్లు మేరకు జీఎస్టీ రూపంలో దేశ ఆర్థిక వ్యవస్థ పన్ను ఆదాయాన్ని ఆర్జించింది. అశేష ప్రజానీకం వినియోగించే అత్యవసర, నిత్యావసర వస్తుసేవలపై జీఎస్టీ భారాన్ని మినహాయిం చాలనే డిమాండ్స్ ఉన్నా వాటిని కేంద్రం పట్టించుకోవడం



లేదు. ధరల నియంత్రణ యంత్రాంగంపై మార్కెట్ శక్తులు ఆధిపత్యం చెలాయిస్తున్న ప్రస్తుత తరుణంలో ఆకాశాన్నంటుతున్న నిత్యావసర, అత్యవసర వస్తుసేవల శ్లాబురేట్లను హేతుబద్ధీకరించి, ఉపశమనం కలిగించటం అత్యంత ఆవశ్యకం.

గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ నెట్‌వర్క్‌ను, ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ పరిధిలోనికి తీసుకువస్తూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిర్ణయంతో జీఎస్‌టీ నెట్‌వర్క్ కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్ఐయూ)లతో సమాచారాన్ని పంచుకోవాల్సిన సంస్థల జాబితాలోకి చేరింది. దీని ప్రకారం ఎవరైనా జీఎస్టీ మదింపుదారులు అనుమానాస్పద విదేశీ కరెన్సీ లావాదేవీలు చేసినట్లయితే వారి వివరాలను సదరు సంస్థలు జీఎస్టీ నెట్‌వర్క్‌కు షేర్ చేయడం జరుగుతుంది. వీటితో పాటు వివిధ నియంత్రణా సంస్థలు కూడా సమాచారాన్ని జీఎస్టీ నెట్‌వర్క్‌తో పంచుకోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంపట్ల ప్రతిపక్ష ప్రభుత్వాలు ఉన్న వివిధ రాష్ట్రాలు ఆందోళనను వెలిబుచ్చాయి. 50వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో సినిమా హాళ్ళలో అందించే తినుబండారాలపై, వండని, వేగించని తినుబండారాలపై, ఫిష్ సోలుబుల్ పేస్ట్‌పై, ఎల్‌డీ స్లాగ్‌పై జీఎస్టీని 18శాతం నుంచి 5కు, నూలుపై 12శాతం నుంచి ఐదుకు తగ్గించారు. ప్రయివేటు కంపెనీలు అందించే ఉపగ్రహ ప్రయోగసేవలను జీఎస్టీ నుంచి మినహాయించారు. ఎస్‌యువిల నిర్వచనంలో నాలుగు ప్రమాణాలుగా మార్పులను ప్రతిపాదించారు. పన్ను రిటర్న్‌ దాఖలులో గందరగోళ, అనిశ్చితి పరిస్థితులను సరిదిద్ది, జీఎస్టీ వ్యవస్థను సరళీకరించి పన్ను పరిధిని విస్తృత పరిచే దిశగా, వ్యవస్థాగత సంస్కరణలలో భాగంగా ఫిజికల్ వెరిఫికేషన్, బయోమెట్రిక్, జియోట్యాగింగ్, ఎలక్ట్రానిక్ వేబిల్స్, బ్యాంక్ అకౌంట్‌లకు సంబంధించి ఎలక్ట్రానిక్ డేటాను, కృత్రిమ మేధను వినియోగించటం, జీఎస్టీ ఆడిట్ వంటి విధానాలకు రూపకల్పన జరుగుతోంది. జీఎస్‌టీఆర్-9, జీఎస్‌టీఆర్-9సి వంటి అంశాలలో గత ఆర్థిక సంవత్సరంలో కల్పించిన రాయితీలను ఈ ఆర్థిక సంవత్సరానికి కూడా కొనసాగిస్తామన్నారు.

సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ సుంకం, సేవా పన్ను, అదనపు కస్టమ్స్ డ్యూటీ, రాష్ట్రాలు విధించే విలువ ఆధారిత పన్ను, అమ్మకపు పన్ను, వినోదపు పన్ను, విలాస పన్ను, ఆక్ట్రాయ్ పన్ను, ప్రవేశ పన్ను, కొనుగోలు, ప్రకటనల పన్ను వంటి 17రకాల పెద్ద పన్నులను, 13రకాల సెస్‌లను విలీనం చేసి జీఎస్టీని అమలులోకి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆదాయ వనరుల రెవెన్యూ షేరింగ్ ఫార్ములాకు మార్పులు చేయాలని వివిధ రాష్ట్రాల నుంచి డిమాండ్ కొనసాగుతోంది. జీఎస్టీ పాలనా కాలంలో అతికొద్ది రాష్ట్రాలు మాత్రమే వృద్ధిరేటును సాధించాయి. రాష్ట్రాల అధికారాలకు, హక్కులకు తీవ్ర భంగం వాటిల్లుతోందనే భావన, రాజ్యాంగం కల్పించిన సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా జీఎస్టీ పయనిస్తోందనే విమర్శలతోపాటు, ఆరు సంవత్సరాల గమనంలో అనేక సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. 'ఒకే దేశం-ఒకే పన్ను' నినాదంతో రూపొందిన జీఎస్టీ విధానం, పెట్రోల్, డీజిల్ వంటి అధిక పన్ను భారాల వస్తూత్పత్తులను సమ్మిళితం చేసుకోకపోవడంపై వివాదం కొనసాగు తూనే ఉన్నది. ఆరోగ్య సంరక్షణ, ఆతిథ్యం, విద్యుత్, ఇన్సూరెన్స్ వంటి వివిధ కీలక రంగాలను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించటం, శ్లాబులను హేతుబద్ధీకరించటం తక్షణ అవసరం.

> జీఎస్టీ రూపకల్పనతో ధరలు తగ్గేందుకు వీలు కలిగి పేద రాష్ట్రాలు లాభపడతాయని, సులభమైన, సమ్మిళిత పన్నురేట్లతో ఏకరూపత, మెరుగైన పోటీతత్వం, సులభ నిర్వాహణా సౌలభ్యం, అధిక రాబడి సామర్థ్యం, మొత్తం పన్ను రాబడి నుంచి ఉపశమనం వంటి ప్రయోజనాలు చేకూరతాయని ఉద్దేశించిన లక్ష్యం సాకారం కాలేదు. వివిధ రకాల వస్తు సేవలను 1శాతం, 5, 12, 18, 28 శాతం జీఎస్‌టీ పన్ను శ్లాబుల పరిధిలోకి వచ్చేలా చూసింది. అయితే అది సామాన్యుడి ఆదాయమే ప్రాతిపదికగా పన్నుల పరిధి విస్తృతమవున్న నేపథ్యంలో పన్నుల వ్యవస్థ అసమానతలకు జీఎస్టీ ప్రక్రియ పరిష్కారం చూపలేదు.

సెల్: 9440905501

నవతెలంగాణ



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 60,000	▲ 380
22 క్యారెట్లు	- 55,000	▲ 350
కిలో వెండి	- 79,500	▲ 2500

తవ్వేకొద్దీ అక్రమాలు

వెలుగుజూస్తున్న మిల్లుల బాగోతం

- స్వయంగా రంగంలోకి దిగిన సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మెన్ రవీందర్‌సింగ్
- రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి సోదాలు
- ప్రభుత్వమిచ్చే ధాన్యం, సీఎంఆర్ అమ్ముకుంటున్న మిల్లుల సీజ్
- తెల్లసంచుల్లో ధాన్యం, పీడీఎస్ బియ్యం నిల్వలు
- సీఎంఆర్ ఇవ్వని 81 మిల్లులకు నోటీసులు
- 'సీఎంఆర్‌తో మిల్లర్ల వ్యాపారం' శీర్షికన గత నెలలో 'నవతెలంగాణ' ప్రచురణ





నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్ జిల్లాలో తవ్వినకొద్దీ మిల్లర్ల అక్రమాలు వెలుగుజూస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చే ధాన్యం అమ్ముకుంటూ, ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సిన సీఎంఆర్‌ను పక్కదారిపట్టిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న వారి బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. స్వయంగా సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మెన్ సర్దార్ రవీందర్‌సింగ్ రంగంలోకి దిగారు. రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి నాలుగు రోజులుగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి బ్యాంక్ గ్యారెంటీ లేకుండా ప్రభుత్వమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి మిల్లింగ్ కోసం ఇస్తుండగా.. 'సొమ్ము ఒకరిది.. సోకొకరిది' అన్న చందంగా పలువురు మిల్లర్లు అక్రమాలకు తెరతీశారు. ఇదే విషయమై గత నెల 20న సీఎంఆర్‌తో మిల్లర్ల వ్యాపారం' శీర్షికన 'నవతెలంగాణ' కథనాన్ని ప్రచురించింది. అందులో చెప్పి నట్టుగానే మిల్లర్ల బాగోతాలు ఇప్పుడు వెలుగుజూస్తున్నా యి. ఈ క్రమంలో సీఎంఆర్ ఇవ్వని 81 రైస్ మిల్లర్లకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ నోటీసులు జారీ చేశారు. వారంలోగా సీఎంఆర్ ఇవ్వడంలో ఎలాంటి ప్రగతి కనిపించని మిల్లులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యానికి మించి వచ్చే లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొందరు మిల్లర్ల అక్రమ వ్యాపారానికి అవకాశంగా మారింది. ప్రతి సీజన్‌లోనూ గడువులోపు ఎఫ్‌సీఐకి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఇవ్వకుండా ప్రభుత్వ ధాన్యంతోనే వ్యాపారాన్ని సాగిస్తున్నారు. సర్కారు బియ్యాన్నే బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అందులోనూ బియ్యాన్ని నూకలుగా మార్చి మరీ అధికారులను ఏమార్చుతూ దర్జాగా లారీల్లో తరలిస్తున్నారు. గడువులోపు సీఎంఆర్ ఇవ్వకుండా జాప్యం చేసే మిల్లులకు అధికారులు నోటీసులు ఇస్తూ కొన్నింటిని బ్లాక్‌లిస్టులో పెడుతున్నారు. అయినప్పటికీ ఏటా రెండు సీజన్లలో భారీగా వచ్చే ధాన్యం దిగుబడులకు.. మిల్లింగ్ చేసే సామర్థ్యం సరిపోవడం లేదు. దాంతో మళ్లీ అవే మిల్లులకు మినహాయింపులు ఇస్తూ ధాన్యం కేటాయిస్తున్నారు. మిల్లుల్లో లెక్కకు రాని బియ్యంపై తేల్చాల్సిన అధికారులకు ప్రతి ఆర్నెల్లకోమారు వచ్చే ధాన్యం దిగుబడులు, అవి మిల్లులకు కేటాయించడం, తిరిగి సీఎంఆర్ సేకరించడం వంటి పనుల మధ్య ఒత్తిడికి గురవుతున్నారు. తప్పని పరిస్థితుల్లో కొన్ని మిల్లులపై చర్యలు తీసుకున్నా.. మళ్లీ మినహాయింపులు ఇవ్వాల్సి వస్తూ తిరిగి ధాన్యం కేటాయింపులు చేస్తున్నారు. 2022-23 వానాకాలం సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ 25శాతం కూడా ఎఫ్‌సీఐకి ఇవ్వకపోవడమే ఇందుకు నిదర్శనం.

రంగంలోకి సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మెన్

కార్పొరేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్, సివిల్ సప్లయ్ అధికారులతో రవీందర్‌సింగ్ కలిసి బృందాలుగా ఏర్పడి.. ఈనెల 11 నుంచి హుజూరాబాద్ కేంద్రంగా మిల్లుల్లో తనిఖీలు చేపడుతున్నారు. ఈ తనిఖీల్లో సీఎంఆర్ కోసం ప్రభుత్వం ఇచ్చిన ధాన్యం, నిల్వ ఉన్న బియ్యంతోపాటు రికార్డులనూ పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో మహాలక్ష్మి ఇండస్ట్రీస్‌లో సీఎంఆర్‌కు సంబంధించిన 4173 క్వింటాళ్ల ధాన్యం నింపిన 10,437 బ్యాగులు మాయమైనట్టు గుర్తించారు. దీనిపై సదరు మిల్లు యజమానిని ప్రశ్నిస్తే సరైన సమాధానం రాలేదు. లక్ష్మీ గణపతి రైస్‌మిల్లులోనూ 3,817 బస్తాలు ధాన్యం తక్కువగా ఉన్న విషయాన్ని గుర్తించారు. మహాలక్ష్మి ఇండస్ట్రీస్ యజమానే వరుణ్ రైస్‌మిల్లునూ నిర్వహిస్తుండగా.. ఆ మిల్లులోనూ ఆరా తీసి సీజ్ చేశారు. లక్ష్మీ గణపతి, హనుమాన్ రైస్ మిల్లుల్లో పీడీఎస్ బియ్యం ఉన్న విషయాన్ని గుర్తించిన అధికారులు, శాంపిల్స్ సేకరించి స్థానిక అధికారులకు అప్పగించారు. ఇలా మరిన్ని మిల్లుల్లో కూడా గన్నీ బ్యాగులకు బదులుగా తెల్ల సంచుల్లో నింపిన ధాన్యాన్ని, పీడీఎస్ బియ్యాన్ని, లెక్కల్లో లెక్కకురాని రికార్డులను గుర్తించారు.

ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు



రాష్ట్రంలో పెద్దఎత్తున ధాన్యం దిగుబడులు వస్తున్నం దున ప్రభుత్వమే ఎలాంటి బ్యాంకు గ్యారెంటీ లేకుండా నేరుగా మిల్లులకు అందిస్తోంది. మిల్లులకు అండగా నిలుస్తోంది. సర్కారును మోసం చేస్తూ నష్టం కలిగించే విధంగా సీఎంఆర్ ఇవ్వకుండా కొందరు బియ్యంతోపాటు ధాన్యాన్నీ అమ్ముకుంటున్నట్టు మా దృష్టికి వచ్చింది. మా తనిఖీల్లోనూ తేలింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మిల్లుల్లోనూ సోదాలు నిర్వహిస్తాం. ప్రభుత్వానికి నష్టం కలిగించేవారిలో ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించేది లేదు.

సర్దార్ రవీందర్‌సింగ్,
సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మెన్

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 24న సంయుక్త సదస్సు

- ఎస్ కెఎం, కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉమ్మడి పోరాటాలకు కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చాల ఉమ్మడి వేదిక సిద్ధమైంది. ఆగస్టు 24న న్యూఢిల్లీలో జాయింట్ కన్వెన్షన్ నిర్వహించనున్న ట్లు తెలిపింది. ఈ మేరకు గురువారం కేంద్ర కార్మిక సంఘాల నేతలు, సంయుక్త కిసాన్ మోర్చా నేతలు సమావేశం అయ్యారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఉమ్మడిగా పోరాడాలన్న తమ నిర్ణయాన్ని సమావేశం పునరుద్ఘాటించింది. ఆయా సంఘాల పిలుపులకు బేషరతు మద్దతు, సంఘీభావంతో పాటు ఉమ్మడి పోరాటాల పరంపర చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగా 24న జరిగే ఉమ్మడి సదస్సులో భవి ష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని నేతలు తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కౌర్, ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ దావలే, విజూ కృష్ణన్, ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా, కార్మిక సంఘం నేత హర్భజన్ సింగ్, రైతు నేత సత్యవాన్ పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేస్తాం : మల్లు లక్ష్మి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళా హక్కులు, వారి సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ నాయకులు ఎస్ పుణ్యవతి, రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి తెలిపారు. మంగళ, బుధవారాల్లో హైదరాబాద్‌లోని ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో సంఘం అధ్యక్షురాలు ఆర్ అరుణజ్యోతి అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరి స్తున్న విధానాల వల్ల మహిళలపై దాడులు, హింస పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజల మధ్య అనైక్యతను సృష్టించేందుకే ఉమ్మడి పౌర స్మృతిని తీసుకొస్తున్నారని గుర్తు చేశారు. దీనిపై లా కమిషన్‌కు తమ అభిప్రాయాలు తెలియజేశామని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉపాధి హామీ కార్మికులు, స్వయం సహాయక గ్రూపులు, ఇండ్ల స్థలాల సమస్యలు, వేధింపులు, రేషన్ కార్డుల సమస్యలపై ఆందోళనలు చేశామనీ, సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న కలెక్టరేట్ల ముందు ధర్నాలు

- టీఎంకేఎంకేఎస్ పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం ఈ నెల 24న అన్ని కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేపట్టాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) పిలుపునిచ్చింది. గురువారం ఆ సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆన్‌లైన్లో రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నర్సింహ్మ అధ్యక్షతన జరిగింది. పలు సమస్యలపై ఆందోళనా, పోరాటాలు నిర్వహించాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ పేర్కొన్నారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ అడిషనల్ కమిషనర్ శంకర్‌రాథోడ్‌కు వినతిపత్రం సమర్పించారు. మత్స్యకారులకు 90శాతం సబ్సిడీతో అన్ని రకాల వాహనాలు, వృత్తి పరికరాలు ఇవ్వాలనీ, డీఎఫ్‌సీఎస్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్‌లో ఏర్పాటైన నూతన సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి మత్స్యకారునికి వ్యక్తిగతంగా రూ. 5లక్షలు, ప్రతి మత్స్యసొసైటీకి రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది మత్స్య సొసైటీలకు ఉచిత చేప,రొయ్య పిల్లల పంపిణీ కోసం రూ.110 కోట్లతో టెండర్లు పిలిచే ప్రక్రియను వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చనమాని శంకర్, ముర విజయ్, రాష్ట్ర కార్యదర్శులు కర్రెల్లి లలిత, కొప్పు పద్మ, గొడుగు వెంకట్, తెలు ఇస్తారి, బోడంకి చందు, మునిగేల రమేష్ తదితరులు ఉన్నారు.

కేరళ ప్రభుత్వం మరో ఘనత

పట్టణ ఉద్యోగ పథకంలో 41 లక్షల పనిదినాలు



తిరువనంతపురం: కేరళలోని వామపక్ష ప్రభుత్వం 2010లో ప్రారంభించిన అయ్యం కళి పట్టణ ఉపాధి హామీ పథకం (ఏయూఈజీఎస్) దేశానికే దిక్సూచిగా నిలిచింది. సంవత్సరానికి కనీసం వంద రోజుల పని కల్పించే ఉద్దేశంతో ప్రారంభించిన ఈ పథకంలో 2.79 లక్షల మంది లబ్దిదారులుగా నమోదయ్యారు. ఈ పథకం కింద 2022-23లో రూ.113.93 కోట్లు ఖర్చు చేసి 41.11 లక్షల పనిదినాలు కల్పించారు. పథకాన్ని ప్రారంభించిన తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో పనిదినాలను కల్పించడం ఇదే మొదటిసారి. మొత్తం ప్రాజెక్టు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో పట్టణ స్థానిక సంస్థలకు ప్రభుత్వం రూ.24.4 కోట్లు మంజూరు చేసింది. ఈ పథకానికి బడ్జెట్‌లో రూ.150 కోట్లు కేటాయించారు. 11వ ప్రణాళికా కాలంలో (2007-11) కేరళ ప్రభుత్వం పట్టణ ఉపాధి హామీ పథకాన్ని చేపట్టింది. పట్టణ జనాభాకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించారు. వారికి బలమైన, హక్కుతో కూడిన సామాజిక భద్రతను కల్పించడమే దీని ఉద్దేశం. పథకంలో ఏయే పనులు చేపట్టాలో స్థానిక సంస్థల వార్డు సభల్లో నిర్ణయిస్తారు. ఈ పథకంలో 'లైఫ్' మిషన్ కింద గృహ నిర్మాణాన్ని కూడా ప్రభుత్వం ఇటీవలే చేపట్టింది. దేశంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి అని కేరళ మంత్రి ఎంబీ రాజేష్ చెప్పారు. ఈ పథకం కింద దినసరి వేతనాన్ని కూడా పెంచుతున్నారు.

హైదరాబాద్‌లో 3% పెరిగిన రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్ : ప్రస్తుత ఏడాది జూన్ మాసంలో హైదరాబాద్‌లో ఆస్తుల రిజిస్ట్రేషన్లలో మూడు శాతం పెరుగుదల చోటు చేసుకుందని రియాల్టీ కన్సల్టెంట్ సంస్థ నైట్ ఫ్రాంక్ తెలిపింది. గడిచిన నెలలో 3 శాతం పెరుగుదలతో 5,566 నివాస ప్రాపర్టీల రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. వీటి మొత్తం ఆస్తుల విలువ 2 శాతం పెరిగి రూ.2,898కోట్లుగా ఉంది. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి అనే నాలుగు జిల్లాలను ఈ రిపోర్ట్ పరిధిలోకి తీసుకుంది.

కనీస వేతనాల పెంపుపై సర్కారుకు సోయి ఉందా?

జీవోలను వెంటనే సవరించండి

- కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాల్సిందే..
- ఇప్పటికైనా 5 జీవోలను గెజిట్ చేయాలి
- సంపద సృష్టికర్తలైన కార్మికుల పట్ల కేంద్రం నిర్లక్ష్యం
- కార్మికులు రాజకీయంగా చైతన్యం కావాలి :సీఐటీయూ జీపు జాతా ముగింపు సభలో రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- నేడు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ధర్నాలకు పిలుపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్రంలోని మోడీ సర్కారు విధానాలను వ్యతిరేకిస్తే సరిపోదని, కార్మికుల కనీస వేతనాల పెంపుపై సర్కారుకు సోయి వున్నదా అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు ప్రశ్నించారు. దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా.. కార్మికులకు అండగా ఎర్రజెండా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు సవరించాలని ఈ నెల 4వ తేదీ నుంచి 13వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో జీపు జాతా చేపట్టింది. గురువారం ముగింపు సభ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా చర్లపల్లిలో నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అశోక్ అధ్యక్షతన జరిగిన సభలో చుక్క రాములు మాట్లాడారు.

బీఆర్ఎస్ బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తేనే సరిపోదని, కనీస వేతనాల జీవోలను సవరించాలని డిమాండ్ చేశారు. వెంటనే కనీస వేతనాలు రూ.26వేలు ఉండే విధంగా నూతన జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల జీవోలు సవరించే వరకు సీఐటీయూ పోరాటాలు కొనసాగిస్తుందని, కార్మికవర్గం పెద్దఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.కనీస వేతనాల కోసం శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ధర్నాలకు పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని, సంపద సృష్టికర్తలైన కార్మికవర్గం పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏండ్లు పూర్తయినా విద్య, వైద్యం, నివాసానికి కార్మికులు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలతో కార్మికుల జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. పాలక వర్గాల విధానాలను కార్మికులు అర్థం చేసుకుని రాజకీయంగా చైతన్యం కావాల్సిన అవసరముందన్నారు. కేంద్ర ప్రభుత్వం మతం పేరిట, చైనా, పాకిస్థాన్ బూచీ చూపించి కార్మికుల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాన్ని అర్థం చేసుకుని కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల హక్కులపై దాడిచేయడమే లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. పెట్టుబడదారులకు అనుకూలంగా చట్టాలను చేసిందని, కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ వంటివి యాజమాన్యాల దయాదాక్షిణ్యాలపై వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం అనుసరించే సరళీకృత ఆర్థిక విధానాలే బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్నదని విమర్శించారు. పాలక వర్గాల దోపిడీ విధానాలను అర్థం చేసుకుని కార్మికవర్గం ఐక్యమై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు (జీపుజాతా నాయకులు) భూపాల్, మల్లికార్జున్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో పని చేస్తున్న కార్మికులకు 15ఏండ్లుగా కనీస వేతనాలు సవరించలేదని చెప్పారు. ప్రయివేటు రంగంలో పనిచేస్తున్న కోటి మందికిపైగా కార్మికులు కోట్లాది రూపాయల జీతభత్యాలు నష్టపోయారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఐదేండ్లకోసారి చట్టబద్ధంగా వేతనాలు సవరించాలని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వేతనాలు సవరించలేదని ఆవే దన వ్యక్తం చేశారు. జీపు జాతా సందర్భంగా కార్మి కులకు సంబంధించి అనేక సమస్యలు విన్నామని, ఎంతో దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారని అన్నారు. వలస కార్మికుల పరిస్థితి మరీ దారుణంగా ఉందని, చిన్న చిన్న గదుల్లో 10 నుంచి 15 మందిని ఉంచుతున్నారని చెప్పారు. కనీస సౌకర్యాలు లేకుండా బానిసల మాదిరి గొడ్డుచాకిరీ చేయిస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, సెలవులు, బోనస్, గ్రాట్యుటీ ఇతర సౌకర్యాలు, చట్టబద్ధ హక్కులు అమలు కావడం లేదన్నారు. ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన 5 రంగాల జీవోలను గెజిట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోజుకు 7గంటలు, వారానికి 5రోజుల పని దినం ఉండాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయాలని, వలస కార్మికులకు 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మిక చట్టం ప్రకారం హక్కులు, సౌకర్యాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఏ.అశోక్, ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు పి.గణేష్, సహాయ కార్యదర్శులు ఐపీ రాజశేఖర్, అధ్యక్షులు బి.వి. సత్యనారాయణ, జి.శ్రీనివాసులు, మహిళలు, కార్మికులు పాల్గొన్నారు.



శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత బీఎస్ రావు కన్నుమూత


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బొప్పన సత్యనారాయణరావు (బీఎస్ రావు) (75) కన్నుమూశారు. గురువారం మధ్యాహ్నం 3.30గంటల సమయంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన మతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. బీఎస్ రావు భౌతికకాయాన్ని అపోలో ఆస్పత్రి నుంచి విజయవాడలోని తాడిగడపకు తరలించారు. విజయవాడలోనే అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు బంధువులు తెలిపారు. ఆయన కుమార్తె సీమ విదేశాల్లో ఉన్నారు. ఆమె వచ్చిన తర్వాతే అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు వెల్లడించారు.ఇంగ్లాండ్, ఇరాన్‌లో వైద్యులుగా సేవలందించిన బీఎస్‌రావు దంపతులు 1986లో శ్రీచైతన్య విద్యాసంస్థలను స్థాపించారు. తొలుత విజయవాడలో బాలికల జూనియర్ కళాశాల ప్రారంభించారు. అక్కడి నుంచి విద్యాసంస్థలను అంచెలంచెలుగా విస్తరించారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 321 జూనియర్ కళాశాలలు, 322 టెక్నో స్కూల్స్, 107 సీబీఎస్ఈ స్కూల్స్ ఉన్నాయి. శ్రీచైతన్య విద్యాసంస్థల్లో దాదాపు 8.5లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

చైతన్య దీప్తి.. డాక్టర్ బీఎస్‌రావు..

వైద్యమనేది బీఎస్ రావు వృత్తి అయితే.. విద్యావేత్త కావడం ఆయన అభిరుచి. గుంటూరు వైద్య కళాశాలలో విద్యనభ్యసించిన ఆయన... ఇంగ్లాండ్, ఇరాన్‌లలో 15 ఏళ్ల పాటు వైద్యుడిగా సేవలందించారు. అనంతరం తన సతీమణి డా.ఝాన్సీ లక్ష్మీబాయితో కలిసి 1986 ఏప్రిల్‌లో భారత్‌కు తిరిగొచ్చి.. విజయవాడలోని పోరంకిలో బాలికల విద్యాసంస్థను స్థాపించారు. తొలుత 56మంది విద్యార్థులతో మొదలైన శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రస్థానం నేడు అంచెలంచెలుగా ఎదిగి దేశవ్యాప్తంగా లక్షలాది మందికి విద్యనందించే స్థాయికి చేరింది.

తాను ఇరాన్‌లో పనిచేస్తున్న సమయంలో భారత్‌కు వచ్చి తన కుమార్తెల విద్య కోసం ఓ మంచి స్కూల్ కోసం వెతికాననీ.. ఆ క్రమంలోనే బాలికల కోసం ప్రత్యేకించి కళాశాలలు తనకు కనిపించలేదని బీఎస్ రావు ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులు ఇంటర్ విద్యకు వచ్చేసరికి సరైన ప్రతిభ కనబరచలేకపోవడం కూడా విద్యాసంస్థ ఏర్పాటుకు మరో ప్రేరణ కలిగించే అంశంగా పేర్కొన్నారు. అందుకే ఇంటర్ విద్యార్థుల కోసం పోటీ పరీక్షలకు శిక్షణా సంస్థను స్థాపించగా.. అనతికాలంలోనే తమ విద్యా సంస్థకు చెందిన విద్యార్థులు ఐఐటీ, నీట్‌లలో మంచి ర్యాంకులు సాధించారని ఓ సందర్భంలో ఆయన వివరించారు.

శ్రీచైతన్య విద్యా సంస్థల ప్రస్థానం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు దాటి ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటకలకు చేరింది. 2006లో హిమాచల్‌ప్రదేశ్, చండీగఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్‌లో ఐఐటీ-జేఈఈ, ఏఐఈఈఈ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆ సమయంలోనే అమెరికాలో ఉన్న తన కుమార్తెలు సీమా, సుష్మా భారత్‌కు వచ్చి తండ్రికి చేదోడువాదోడుగా ఉంటూ చైతన్య విద్యాసంస్థలను దేశ వ్యాప్తంగా విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు.

డైలీ సీరియల్

(మొదటి పేజీ తరువాయి)

వెలుగు చూడడం లేదు. ముఖ్యంగా విదేశీ పెట్టుబడిదారులు (ఎఫ్‌పీఐలు) అదానీ గ్రూపులో మదుపు చేసిన పెట్టుబడులపై విచారణలో సెబీ ముందడుగు వేయలేకపోయిందని, దాని చేతులు కట్టేశారని నిపుణులు తేల్చేశారు. అయితే వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలపై సెబీ తన స్పందనను తెలియజేస్తూ తనను తాను గట్టిగా సమర్థించుకుంది. కమిటీ అభిప్రాయాలతో విభేదించింది. ఎఫ్‌పీఐల యాజమాన్యపు హక్కులపై విచారణ జరపడంలో తన సామర్థ్యాన్ని శంకించాల్సిన అవసరం లేదని సర్టిఫికెట్ ఇచ్చుకుంది. సుప్రీంకోర్టుకు నిపుణుల కమిటీ 170 పేజీల నివేదికను అందించగా, సెబీ 40 పేజీల స్పందనను తెలియజేసింది. ఇక్కడ ఓ విషయాన్ని మరచిపోకూడదు. అదానీ-హిండెన్‌బర్గ్ కుంభకోణం దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేసింది. సెబీ తన విచారణను వేగవంతంగా పూర్తి చేసి, ప్రజలకు బహిర్గతం చేసి ఉంటే అది బీజేపీ రాజకీయ ప్రత్యర్థులకు ఆయుధమై ఉండేది. ఒకవేళ విచారణ మరింత ఎక్కువ కాలం జరిగితే సెబీ పనితీరు పైన, దాని వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం పైన ప్రశ్నలు ఎదురవుతాయి.

కమిటీతో విభేదించిన సెబీ

తన విచారణలో పురోగతిని నిపుణుల కమిటీ సరిగా అర్థం చేసుకోలేదని సెబీ అంటోంది. కమిటీ చెబుతున్నట్లు తాను విచారణ ప్రక్రియను నీరుకార్చలేదని, వాస్తవానికి మరింత బలం చేకూర్చానని చెప్పుకుంది. ఎఫ్‌పీఐ పెట్టుబడులలో అసలైన యజమానులు ఎవరో వెల్లడించాల్సిన అవసరం లేదంటూ సెబీ నిబంధనావళిలో చేసిన సవరణ కారణంగానే ఈ ప్రక్రియ మొత్తం నీరుకారిందని నిపుణుల కమిటీ తెలిపింది. అయితే దీనితో సెబీ ఏకీభవించడం లేదు. సెబీ నిబంధనల్లో చేస్తున్న మార్పులు విచారణకు ప్రతిబంధకంగా మారాయని, వాటివల్ల వాస్తవాలు రాబట్టడం కష్టమవుతోందని కమిటీ తన నివేదికలో తెలిపింది. అయితే నిపుణుల కమిటీ వ్యక్తం చేసిన అభిప్రాయాలతో సెబీ ఏ దశలోనూ ఏకీభవించలేదు. అయితే సెబీ విశ్వసనీయతపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.

వాటాదారుల అనుమానాలు

హిండెన్‌బర్గ్ నివేదిక ఆరోపించిన విధంగా అదానీ గ్రూపు ఉల్లంఘనలకు, అవకతవకలకు పాల్పడినట్లు నేరం మోపవచ్చా లేదా అనేది తేల్చాలని సుప్రీంకోర్టు సెబీని ఆదేశించింది. ఇందుకు రెండు నెలల గడువు విధించింది. ఈ గడువు మేతో ముగిసింది. అయితే గడువును మరో ఆరు నెలలు పొడిగించాలని సెబీ కోరింది. కోర్టు మాత్రం మూడు నెలలు అంటే ఆగస్ట్ 14వ తేదీ వరకూ గడువు ఇచ్చింది. విచారణకు తీసుకుంటున్న సమయాన్ని కూడా నిపుణుల కమిటీ ప్రశ్నించింది. అయితే విచారణ సరిగా జరగాలంటే సమయం పడుతుందని సెబీ వాదించింది. సెబీ అభిప్రాయంపై వాటాదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విచారణకు కాలపరిమితి విధించకూడదని సెబీ భావిస్తున్నట్లుగా ఉన్నదని వారు అంటున్నారు. భారతీయ సెక్యూరిటీల మార్కెట్ ప్రయోజనాలను, పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యతను సెబీ విస్మరిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సెబీ ఇప్పటికే రెండు సార్లు గడువు పొడిగింపును కోరిందని గుర్తు చేస్తున్నారు. ఇందులో ఏదో మతలబు ఉందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. సెబీ తన విచారణను ముగించి, ఆ నివేదికను బహిర్గతం చేస్తే అది లోక్‌సభ ఎన్నికలపై తప్పనిసరిగా ప్రభావం చూపుతుందనడంలో సందేహం లేదు.

విచారణలో భాగస్వాములు కావాల్సిందిగా సెబీ చేసిన అభ్యర్థనను ఈడీ, ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు తోసిపుచ్చాయని తెలుస్తోంది. అంతర్జాతీయంగా సమాచారాన్ని సేకరించేందుకు అది చేస్తున్న ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయి. ఒకవేళ ఎఫ్‌పీఐలకు సంబంధించి సెబీ వద్ద తగినంత సమాచారం ఉంటే అది ఎలా స్పందిస్తుందన్నది కూడా ప్రశ్నార్థకంగా ఉంది. అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలను విచారించేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలంటూ ప్రతిపక్షాలు చేసిన డిమాండ్‌ను మోడీ ప్రభుత్వం తోసిపుచ్చిన తర్వాత అనేక అనుమానాలు కలుగుతున్నాయి. హిండెన్‌బర్గ్ నివేదికపై సుప్రీంకోర్టులో జరుగుతున్న విచారణ చివరికి అదానీ గ్రూపుకు క్లీన్‌చిట్ ఇస్తుందా? ఏమో వేచి చూడాల్సిందే.

తెర వెనుక సూత్రధారులు ఎవరు?

నిజంగానే ప్రాక్సీలుగా వ్యవహరిస్తే వారికి ఆ గ్రూపు కంపెనీలలో 75%కి పైగా వాటాలు ఉంటాయి. ఇది సెక్యూరిటీల చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. గ్రూపులోని కంపెనీలకు, ఎఫ్‌పీఐలకు మధ్య జరిగిన లావాదేవీలను అదానీ గ్రూపు బహిర్గతం చేయలేదు. ఇది కూడా చట్ట ఉల్లంఘనే. ఎఫ్‌పీఐలు ప్రాక్సీలు అయితే వారు అదానీ గ్రూపు వాటాలలో పెట్టుబడులు పెట్టడం షేర్ మార్కెట్‌ను మోసగించడమే అవుతుంది. పైన తెలిపిన సందర్భాలలో చట్ట ఉల్లంఘన జరిగిందా లేదా అనేది తేల్చాల్సిన బాధ్యత సెబీదే. ఎఫ్‌పీఐ పెట్టుబడులలో అసలైన లబ్దిదారులు, తెర వెనుక సూత్రధారులు ఎవరో అది తెలుసుకోవాలి. అయితే ఆ విషయాన్ని సెబీ నిగ్గు తేల్చలేకపోయిందని నిపుణుల కమిటీ తేల్చింది.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సమ్మెపై ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరం : ఐద్వా జాతీయ కోశాధికారి పుణ్యవతి



నవతెలంగాణ-మంచాల

గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐద్వా జాతీయ కోశాధికారి పుణ్యవతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన ధర్నా శిబిరాన్ని గురువారం ఆమె సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరన్నారు.

కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ కార్మికులు ఐక్యంగా ఉండి సమ్మెను కొనసాగించాలని, ఐద్వా వారికి పూర్తి మద్దతు నిస్తుందని స్పష్టంచేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ, పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలకేంద్రంలో కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మెలో గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ పాల్గొని మాట్లాడారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీనిచ్చి అమలు చేయలేదన్నారు. కనీసం వేతనం రూ.26,000 ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని, 51 జీవోను రద్దు చేయాలని, ఏడాదికి రెండు జతలు బట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోతే మండలకేంద్రంలో పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

సింధు, లక్ష్య శుభారంభం

- సాయి ప్రణీత్ పరాజయం
- యుఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్



కౌన్సిల్ బ్లఫ్స్ (యుఎస్ఏ) : యుఎస్ ఓపెన్‌లో భారత బ్యాడ్మింటన్ అగ్రశ్రేణి షట్లర్లు పి.వి సింధు, లక్ష్యసేన్ శుభారంభం చేశారు. పి.వి సింధు మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టగా.. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ తొలి రౌండ్లో అలవోక విజయం సాధించాడు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో క్వాలిఫయర్, అమెరికా అమ్మాయి దిశ గుప్తపై 21-15, 21-10తో సింధు వరుస గేముల్లో గెలుపొందింది. మెన్స్ సింగిల్స్‌లో లక్ష్యసేన్ 21-8, 21-16తో ఫిన్లాండ్ షట్లర్‌పై ఏకపక్ష విజయం నమోదు చేశాడు. సీనియర్ షట్లర్ బి. సాయిప్రణీత్ తొలి మ్యాచ్‌లో 21-16, 14-21, 19-21తో చైనా షట్లర్, రెండో సీడ్ లి షి ఫెంగ్‌తో పోరాడి ఓడాడు. యువ షట్లర్ గద్దె రుత్విక శివాని 14-21, 11-21తో వరుస గేముల్లో చైనీస్ తైపీ అమ్మాయి చేతిలో పరాజయం పాలైంది.

రోహిత్, యశస్వి దూకుడు

- అజేయ అర్ధ సెంచరీల బాదిన ఓపెనర్లు
- భారత్ తొలి ఇన్నింగ్స్ 146/0
- తొలి టెస్టులో భారీ స్కోరు దిశగా భారత్
- వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ 150/0

తొలి టెస్టుపై టీమ్ ఇండియా పట్టు బిగిస్తోంది. ఓపెనర్లు రోహిత్ శర్మ (68 బ్యాటింగ్), యశస్వి జైస్వాల్ (62 బ్యాటింగ్) అజేయ అర్ధ సెంచరీలతో కదం తొక్కగా.. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ భారీ స్కోరుపై కన్నేసింది. స్పిన్నర్లు అశ్విన్ (5/60), జడేజా (3/26) మాయజాలంతో తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 150 పరుగులకే కుప్పకూలింది. రెండో రోజు లంచ్ విరామ సమయానికి భారత్ 146/0తో నిలిచింది.

నవతెలంగాణ-రొజొ

ఓపెనర్లు కదం తొక్కగా తొలి ఇన్నింగ్స్‌లో భారత్ భారీ స్కోరు దిశగా సాగుతోంది. కెప్టెన్ రోహిత్ శర్మ (68 బ్యాటింగ్, 163 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు)కు తోడు అరంగేట్ర బ్యాటర్ యశస్వి జైస్వాల్ (62 బ్యాటింగ్, 167 బంతుల్లో 7 ఫోర్లు) అజేయ అర్ధ సెంచరీతో విరుచుకుపడ్డాడు. ఓపెనర్ల మెరుపులతో తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ స్కోరును దాదాపు సమం చేసిన టీమ్ ఇండియా.. రెండో రోజు ఆట చివరి రెండు సెషన్లలో భారీ ఆధిక్యం సాధించేందుకు రంగం సిద్ధం చేసుకుంది. అంతకుముందు తొలి రోజు ఆటలో వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే కుప్పకూలింది.

ఓపెనర్లే ఆడేస్తున్నారు : తొలి టెస్టుకు పచ్చిక లేని పిచ్‌ను సిద్ధం చేయగా భారత ఓపెనర్లు ఆడుకుంటున్నారు. తొలి రోజు చివరి సెషన్లో అజేయంగా 80 పరుగులు జోడించిన రోహిత్, యశస్వి.. రెండో రోజూ జోరు కొనసాగించారు. రెండో రోజు ఉదయం సెషన్లో కరీబియన్లు స్పిన్ ఎక్కువగా ప్రయోగించగా రన్‌రేట్ కాస్త తగ్గింది!. యశస్వి జైస్వాల్ సహజశైలిలో దూకుడుగా ఆడగా.. రోహిత్ శర్మ సమయోచితంగా బౌలర్లను దండించాడు. 104 బంతుల్లో ఏడు ఫోర్లతో యశస్వి కెరీర్ తొలి టెస్టు ఇన్నింగ్స్‌లో అర్ధ సెంచరీ పూర్తి చేయగా.. మరో ఎండ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో 106 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. విండీస్ స్పిన్నర్ రహీం కార్న్‌వాల్ యశస్వి, రోహిత్‌లను ఇరకాటంలో పడేసేందుకు విఫల ప్రయత్నం చేశాడు. తొలి సెషన్లో 32 ఓవర్లలో భారత్ వికెట్ నష్టపోకుండా 66 పరుగులు పిండుకుంది. విండీస్ తొలి ఇన్నింగ్స్‌కు భారత్ 4 పరుగుల చేరువలో నిలిచింది.





అశ్విన్‌కు ఐదు : ఆఫ్ స్పిన్నర్ అశ్విన్ (5/60) ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. లెఫ్టార్మ్ స్పిన్నర్ రవీంద్ర జడేజా (3/26) సైతం మూడు వికెట్లతో మాయ చేయగా వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే కుప్పకూలింది. టీ విరామ సమయానికి 138/8తో నిలిచిన కరీబియన్లు.. చివరి సెషన్ ఆరంభంలోనే చేతులెత్తేశారు. 64.3 ఓవర్లలోనే ఆతిథ్య జట్టు ఆలౌటైంది. అరంగేట్ర బ్యాటర్ అలిక్ అతానెజ్ (47, 99 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ఒక్కడే విండీస్ తరఫున ఆకట్టుకున్నాడు. జేసన్ హోల్డర్ (18), కార్న్‌వాల్ (19) చివర్లో విండీస్‌కు గౌరవప్రద పరుగులు జోడించారు. అనంతరం మూడో సెషన్లో బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్ ఇండియా 23 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 80 పరుగులు చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (40), రోహిత్ శర్మ (30) అజేయంగా నిలిచారు.

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ : బ్రాత్‌వేట్ (సి) రోహిత్ (బి) అశ్విన్ 20, చందర్‌పాల్ (బి) అశ్విన్ 12, రీఫర్ (సి) కిషన్ (బి) ఠాకూర్ 2, బ్లాక్‌వుడ్ (సి) సిరాజ్ (బి) జడేజా 14, అతానెజ్ (సి) ఠాకూర్ (బి) అశ్విన్ 47, జోషువ (సి) కిషన్ (బి) జడేజా 2, హోల్డర్ (సి) ఠాకూర్ (బి) సిరాజ్ 18, అల్జారీ (సి) జైదేవ్ (బి) అశ్విన్ 4, కార్న్‌వాల్ నాటౌట్ 19, రోచ్ (ఎల్బీ) జడేజా 1, వారికన్ (సి) గిల్ (బి) అశ్విన్ 1, ఎక్స్‌ట్రాలు : 10, మొత్తం : (64.3 ఓవర్లలో ఆలౌట్) 150. **బౌలింగ్ :** సిరాజ్ 12-2-25-1, జైదేవ్ 7-2-17-0, అశ్విన్ 24.3-2-60-5, ఠాకూర్ 7-3-15-1, జడేజా 14-7-26-3.

భారత్ తొలి ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ 62 బ్యాటింగ్ , రోహిత్ శర్మ బ్యాటింగ్ 68, ఎక్స్‌ట్రాలు : 16, మొత్తం : (55 ఓవర్లలో) 146.

బౌలింగ్ : రోచ్ 8-1-15-0, అల్జారీ 8-1-42-0, కార్న్‌వాల్ 11-3-22-0, వారికన్ 14-2-34-0, హోల్డర్ 9-4-13-0, బ్రాత్‌వేట్ 4-0-7-0, అతానెజ్ 1-0-2-0.

బంగ్లాదేశ్‌కు ఊరట

- ఆఖరి పోరులో హర్మన్‌సేనపై గెలుపు
- 2-1తో టీ20 సిరీస్ భారత్ వశం



మీర్పూర్ (బంగ్లాదేశ్) : బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచుల టీ20 సిరీస్‌ను టీమ్ ఇండియా సొంతం చేసుకుంది. 2-1తో ఆతిథ్య బంగ్లాదేశ్‌ను చిత్తు చేసిన హర్మన్‌ప్రీత్‌కౌర్ సేన మరో పొట్టి సిరీస్‌ను ఖాతాలో వేసుకుంది. ఇక నామమాత్రపు మూడో టీ20లో బంగ్లాదేశ్ ఊరట విజయం సాధించి వైట్‌వాష్ ప్రమాదం నుంచి బయటపడింది. గురువారం మీర్పూర్‌లో జరిగిన మూడో టీ20లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత అమ్మాయిలు 20 ఓవర్లలో 9 వికెట్లకు 102 పరుగులు సాధించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (40, 41 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) మరోసారి స్లో పిచ్‌పై విలువైన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. జెమీమా రొడ్రిగస్ (28, 26 బంతుల్లో 4 ఫోర్లు) సిరీస్‌లో తొలిసారి మెరిసింది. షెఫాలీ వర్మ (11), యస్తికా భాటియా (12), స్మృతీ మంధాన (1) విఫలమయ్యారు. సవాల్‌తో కూడిన 103 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ మహిళలు 18.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించారు. ఛేదనలో ఓపెనింగ్ బ్యాటర్ షమినా సుల్తానా (42, 46 బంతుల్లో 3 ఫోర్లు) ముందుండి నడిపించింది. రాణి (10), నిగర్ సుల్తానా (14), సుల్తానా (12), నహిద అక్తర్ (10 నాటౌట్) షమినా సుల్తానాకు మరో ఎండ్ నుంచి సహకారం అందించారు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' షమినా సుల్తానా మెరుపులతో బంగ్లాదేశ్ 4 వికెట్ల తేడాతో భారత్‌పై ఊరట విజయం సాధించింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకుంది. భారత్, బంగ్లాదేశ్ వన్డే సిరీస్ ఆదివారం మీర్పూర్‌లోనే ఆరంభం కానుంది.



ఖతర్నాక్ కావేరప్ప

- 4 వికెట్లతో చెలరేగిన పేసర్
- దులీప్ ట్రోఫీ ఫైనల్

బెంగళూర్ : పేసర్ విద్యుత్ కావేరప్ప (4/44) నిప్పులు చెరిగాడు. నాలుగు వికెట్ల ప్రదర్శనతో విజృంభించిన విద్యుత్ కావేరప్ప దులీప్ ట్రోఫీ ఫైనల్లో వెస్ట్ జోన్ భరతం పట్టాడు. మరో పేసర్ విజయ్ కుమార్ వైశాక్ (2/29) సైతం రాణించటంతో సౌత్ జోన్ పట్టు బిగించింది. ఓపెనర్ పృథ్వీ షా (65, 101 బంతుల్లో 9 ఫోర్లు) అర్ధ సెంచరీతో కదం తొక్కినా.. మిగతా బ్యాటర్లు రాణించలేదు. ప్రియాంక్ పంచల్ (11), హార్విక్ దేశాయ్ (21), చతేశ్వర్ పుజారా (9), సూర్యకుమార్ యాదవ్ (8), సర్ఫరాజ్ ఖాన్ (0) విఫలమయ్యారు. 129 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన వెస్ట్ జోన్.. తొలి ఇన్నింగ్స్‌లో 84 పరుగుల వెనుకంజలో కొనసాగుతుంది. ఇక సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 78.4 ఓవర్లలో 213 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హనుమ విహారి (63), తిలక్ వర్మ (40) రాణించారు. మరో మూడు రోజుల ఆట మిగిలి ఉండటంతో విజయమే లక్ష్యంగా సౌత్ జోన్ దూసుకెళ్తోంది.

జ్యోతి ఎర్రాజి పసిడి పరుగు

- 100 మీ హార్డిల్స్‌లో స్వర్ణం సొంతం
- అజయ్, అబ్దుల్లాకు సైతం గోల్డ్ మెడల్స్
- ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్

బ్యాంకాక్ (థాయ్‌లాండ్)

భారత స్టార్ స్ప్రింటర్, తెలుగమ్మాయి జ్యోతి ఎర్రాజి కెరీర్ అత్యుత్తమ పరుగుతో అదరగొట్టింది. ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో బంగారు పతకం సాధించిన జ్యోతి.. కెరీర్‌లో తొలిసారి ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో పసిడి విజేతగా నిలిచింది. మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో జ్యోతి ఎర్రాజి అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకం సొంతం చేసుకుంది. మెన్స్ 1500 మీటర్ల రేసులో అజయ్ కుమార్ సరోజ్, మెన్స్ ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబాకర్ సైతం పసిడి పతక ప్రదర్శన చేశారు. ఐశ్వర్య మిశ్రా, తేజస్విని శంకర్‌లు సైతం ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ రెండో రోజు పోటీల్లో పతకాలు సాధించారు. ప్రస్తుతం భారత్ మూడు పసిడి, మూడు కాంస్య పతకాలు సొంతం చేసుకుంది.

పసిడి జ్యోతి : జాతీయ చాంపియన్‌షిప్స్‌లో 12.82 సెకండ్లతో రికార్డు నెలకొల్పిన జ్యోతి ఎర్రాజి ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో పసిడి ఫేవరేట్‌గా బరిలో నిలిచింది. జూన్‌లో జరిగిన ఇంటర్ స్టేట్ చాంపియన్‌షిప్స్‌లో సైతం 12.92 సెకండ్లతో స్వర్ణం సాధించింది. వర్షం కురిసిన ట్రాక్‌పై ప్రతికూల పరిస్థితుల్లో జ్యోతి ఎర్రాజి పసిడి నెగ్గింది. సరిగ్గా అటువంటి పరిస్థితుల్లోనే బ్యాంకాక్ సుపచలసాయి స్టేడియంలో బంగారు పతకం ముద్దాడింది. తడిగా ఉన్న ట్రాక్‌పై 100 మీటర్ల హార్డిల్స్ రేసును 13.09 సెకండ్లలోమ ముగించింది. జపాన్ స్ప్రింటర్లు అసుక (13.13), మసుమి (12.26) రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారు.



పురుషుల 1500 మీటర్ల పరుగులో 26 ఏండ్ల అజయ్ కుమార్ సరోజ్ మెరుపు వేగంతో పరుగెత్తాడు. 3.41.51 సెకండ్లలో రేసు పూర్తి చేసిన అజయ్ కుమార్ వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శనకు మరో రెండు సెకండ్ల వెనుకంజ వేసినా.. పసిడి సొంతం చేసుకున్నాడు. అజయ్ కుమార్‌కు ఇది వరుసగా మూడో పతకం కాగా రెండో పసిడి కావటం విశేషం. ఇటీవల అమెరికాలో శిక్షణ తీసుకున్న అజయ్ కుమార్.. 2017 భువనేశ్వర్, 2019 దోహా చాంపియన్‌షిప్స్‌లో పసిడి, రజత పతకాలు సాధించాడు. కామన్‌వెల్త్ క్రీడల్లో రజత పతకం సాధించిన అబ్దుల్లా అబూబాకర్ మెన్స్ ట్రిపుల్ జంప్‌లో మెరిశాడు. 16.92 మీటర్ల జంప్‌తో.. జపాన్ (16.73), దక్షిణ కొరియా (16.59) అథ్లెట్లను వెనక్కి నెట్టి బంగారు పతకం అందుకున్నాడు. మహిళల 400 మీటర్ల రేసులో ఐశ్వర్య మిశ్రా 53.07 సెకండ్లతో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించింది. మెన్స్ డెకథ్లాన్‌లో తేజస్విన్ శంకర్ 7527 పాయింట్లతో సైతం కాంస్య పతకం సొంతం చేసుకున్నాడు.



బీసీ కులవృత్తులకు చేయూత

- లక్ష ఆర్థిక సాయం నిరంతర ప్రక్రియ
- ప్రతినెల 15న పథకం గ్రౌండింగ్
- నియోజకవర్గానికి 300మంది లబ్దిదారులు
- కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో మంత్రి గంగుల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కులవృత్తులను కాపాడి వారిని మరింత బలోపేతం చేసే సంకల్పంతో ప్రభుత్వం ప్రారంభించిన బీసీ కులవృత్తులకు లక్ష ఆర్థిక సహాయం పథకం కింద ఈనెల్లో లబ్దిదారులకు నగదును అందించేందుకు సర్వం సిద్దం చేశామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఇది నిరంతరాయ ప్రక్రియగా ఉంటుందని పేర్కొన్నారు. ఇదే అంశంపై గురువారం కరీంనగర్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 15న క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిన దాదాపు 300 మంది లబ్ధిదారులతో ప్రతి నియోజకవర్గంలోనూ పథకం గ్రౌండింగ్ కొనసాగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా ఆర్థిక సాయాన్ని అందజేసే ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, అధికార యంత్రాంగం పాల్గొంటారని తెలిపారు. బీసీ కులవృత్తుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ జిల్లా స్థాయి యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు.బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రావెంకటేశం మాట్లాడుతూ ఇప్పటి వరకు 5.28 లక్షల దరఖాస్తులు వచ్చాయనీ, వాటి పరిశీలనా ప్రక్రియ వేగవంతంగా కొసాగుతున్నదని తెలిపారు.

యూఎన్‌డబ్ల్యూటీఓ సమావేశాలకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అమెరికాలోని న్యూయార్కులో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరిగే హైలెవల్ పొలిటికల్ ఫోరమ్ వేదికపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి శుక్రవారం ప్రసంగించనున్నారు. భారత దేశ పర్యాటక శాఖ మంత్రి హోదాలో ప్రసంగించనున్న తొలి మంత్రి ఆయనే. జి.20 టూరిజం చైర్మెన్ హోదాలో ఆయనకు ఈ గౌరవం దక్కింది. ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ(యూఎన్‌డబ్ల్యూటీఓ) సమావేశాల అనంతరం లండన్ పర్యటనకు వెళ్తారు. 19న ఢిల్లీకి చేరుకుంటారు. ఇటీవల గోవాలో జరిగిన జీ-20 దేశాల పర్యాటక మంత్రుల సమావేశాలు విజయవంతంగా జరగడం, 'గోవా రోడ్‌మ్యాప్' రూపంలో భారతదేశం చేసిన ప్రతిపాదనలకు సభ్యదేశాలు, ఆతిథ్యదేశాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. పర్యాటక రంగంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, అత్యవసర కార్యాచరణ కోసం దేశాలను, వివిధ భాగస్వామ్య పక్షాలను (వ్యాపార సంస్థలు) ఏకం చేయాల్సిన ఆవశ్యకత థీమ్‌తో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. ఇందులో ప్రపంచంలోని వివిధ దేశాల ప్రతినిధులు, బడా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి కిషన్‌రెడ్డి ప్రసంగించనున్నారు. ఆ తర్వాత భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో ఉంటున్న భారత సంతతి ప్రజలు, ప్రముఖులతో నిర్వహించే సమావేశాల్లో పాల్గొంటారు. అనంతరం 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ' సమావేశంలోనూ కిషన్ రెడ్డి పాల్గొననున్నారు.

పేదల ప్రాణాలను పణంగా పెట్టొద్దు

- డాక్టర్ ఎం.రాజీవ్ నాయక్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఎంపీ, ఆర్‌ఎంపీలకు శిక్షణ ఇవ్వడమంటే పేదల ప్రాణాలను పణంగా పెట్టడమేనని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీ-జూడా) సలహాదారు డాక్టర్ ఎం.రాజీవ్ నాయక్ విమర్శించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే ప్రభుత్వం నెలకొల్పిన మెడికల్ కాలేజీలతో ప్రతి ఏడాది వేలాది మంది ఎంబీబీఎస్ చదివిన వారు అందుబాటులోకి వస్తారని తెలిపారు. డాక్టర్లతో పాటు నర్సులు, పారామెడికల్ సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కోరారు.

ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టొద్దు..

- బీజేపీ రాజకీయ క్రీడలు మానుకోవాలి
- యూసీసీని తిరస్కరించండి : జస్టిస్ చంద్రకుమార్
- హిందూ, ముస్లింల విభజన కోసమే ఉమ్మడి పౌరస్మృతి : టీపీఎస్‌కే చర్చా వేదిక తీర్మానం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో యూనిఫాం సివిల్ కోడ్ అమలు అసాధ్యం అనీ, యూసీసీని ప్రజలంతా తిరస్కరించాలని జస్టిస్ చంద్రకుమార్ పిలుపునిచ్చారు. ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టే ఓ రాజకీయ క్రీడగా దాన్ని ఆయన అభివర్ణించారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీపీఎస్‌కే ఆధ్వర్యంలో ' ఉమ్మడి సివిల్‌కోడ్ ఎవరి కోసం' అనే అంశంపై చర్చావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రకుమార్ మాట్లాడుతూ సవాలక్ష సమస్యలతో ప్రజలు సతమతమవుతుంటే యుసీసీ బిల్లు కావాలంటూ ఎవరు అడిగారని ప్రశ్నించారు. 2018లో కేంద్ర ప్రభుత్వానికి21వ లా కమిషన్ యుసీసీ అన్నది అవాంఛనీయమైనదనీ, అది అనవసరమని చెప్పిందని గుర్తుచేశారు. ఓట్ల కోసం దీన్ని తెరమీదకు తేవటం తగదని హితవు పలికారు. ఆవాజ్ ప్రధాన కార్యదర్శి అబ్బాస్ మాట్లాడుతూ .. ఒకే దేశం ఒకే చట్టం ఉండడం వల్ల మనుషుల్లో సమానత్వం, పరస్పర సాన్నిహిత్యం, జాతి సమైక్యత ఏర్పడతాయంటూ ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ సూక్తులు చెబుతున్నాయని విమర్శించారు. వినటానికి వినసొంపుగా ఉన్నా. మాటలు మాత్రం మత ఆధారంగా, నిత్యం హిందూ ముస్లిం విద్వేష రాజకీయాలు నడిపేందుకేనని విమర్శించారు. టీపీఎస్‌కే కన్వీనర్ జి రాములు మాట్లాడుతూ ఇది పక్కా ముస్లిం వ్యతిరేక చట్టమేనని తెలిపారు.ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కేంద్రం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. మానవ వికాస వేదిక బి.సాంబశివరావు, కవి, రచయిత ఇంద్రవెల్లి రమేష్, జనవిజ్ఞాన వేదిక కృష్ణమోహన్, అరసం కార్యదర్శి బి సుదర్శన్, ఆవాజ్ అధ్యక్షులు సత్తార్, ప్రముఖ భాషా పండితులు మోత్కూరి నరహరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌ను చర్చా వేదిక ఏకగ్రీవంగా వ్యతిరేకించింది లా కమిషన్‌కు మూడు నెలల సమయం ఇవ్వాలనీ, ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటులో దీన్న వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి టీపీఎస్‌కే రాష్ట్ర నాయకులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.



29 నుంచి ఈసెట్ కౌన్సెలింగ్

- 31 నుంచి ధ్రువపత్రాల పరిశీలన
- ఆగస్టు 4 వరకు వెబ్ఆప్షన్ల నమోదు
- 8న సీట్ల కేటాయింపు
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ద్వితీయ సంవత్సరంలో (లాటరల్ ఎంట్రీ) ప్రవేశాలకు నిర్వహించిన ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఈసెట్) కౌన్సెలింగ్ ప్రక్రియ ఈనెల 29 నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఈసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ గురువారం షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 29 నుంచి వచ్చేనెల ఒకటో తేదీ వరకు ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపునకు అవకాశముంటుందనీ, ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు. ఈనెల 31 నుంచి వచ్చేనెల రెండు వరకు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఈనెల 31 నుంచి వచ్చేనెల నాలుగు వరకు వెబ్ఆప్షన్లు నమోదు చేసేందుకు అవకాశముంటుందని పేర్కొన్నారు. వచ్చేనెల నాలుగున వెబ్ఆప్షన్లను ఫ్రీజింగ్ చేస్తామని తెలిపారు. అదేనెల ఎనిమిదిన తొలివిడత సీట్లు కేటాయిస్తామని వివరించారు. ఎనిమిది నుంచి 12 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించాలనీ, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని పేర్కొన్నారు. వచ్చేనెల 20 నుంచి ఈసెట్ రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. అదేనెల 22న ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందనీ, 23 వరకు వెబ్ఆప్షన్ల నమోదు చేయాల్సి ఉంటుందని సూచించారు. వచ్చేనెల 26న సీట్లు కేటాయిస్తామని వివరించారు. 29 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించడంతోపాటు వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని కోరారు. అదేనెల 26 నుంచి 30 వరకు సీట్లు కేటాయించిన కాలేజీల్లో అభ్యర్థులు రిపోర్టు చేయాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఈనెల 21 నుంచి https://tsecet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. వచ్చేనెల 28న స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేస్తామని పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటే అక్రమ అరెస్టులా..?

- ప్రభుత్వ విద్యాసంస్థల దుస్థితి ఏమిటో సీఎం మనుమడే చెప్పిండు
- ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్
- నారాయణగూడ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరితే అక్రమంగా అరెస్టు చేస్తారా అంటూ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం చేపట్టిన బంద్ సందర్భంగా పలు జిల్లాల్లో విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అరెస్టులు, లాఠీచార్జీకి నిరసనగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా వామ పక్ష విద్యార్థి సంఘాలు ఆందోళన చేశాయి. అందులో భాగంగా హైదరాబాద్ నారాయణగూడ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర నేతలు టి.నాగరాజు, ఆర్ఎల్.మూర్తి(ఎస్ఎఫ్ఐ), పుట్టా లక్ష్మణ్ (ఏఐఎస్ఎఫ్), మహేష్, ఎస్.నాగేశ్వర రావు, రామకృష్ణ (పిడిఎస్‌యు), మల్లేష్ (ఏఐడి ఎస్‌ఓ), గవ్వ వంశీధర్ రెడ్డి (ఏఐఎస్ బి) మాట్లాడారు.

టి.నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం దుస్థితి ఏమిటో సాక్షతూ సీఎం కేసీఆర్ మనుమడే చెప్పాడని, అయినా.. రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి అభివృద్ధి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతల ధర్నాలు, ఆందోళనలకు బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు.. సమస్యలపై పోరాడే వారిని బట్టలు చింపి, బూతులు తిడుతూ అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎల్.మూర్తి మాట్లాడుతూ.. వెంటనే రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని కోరారు. ఖమ్మంలో ప్రయివేటు రౌడీలతో విద్యార్థి నేతలపై దాడి చేయించిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యాన్ని అరెస్టు చేసి, పాఠశాల అనుమతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పుట్టా లక్ష్మణ్ మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కారించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు డి.కిరణ్, కె.అశోక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్శిటీల కన్వీనర్ రెహమాన్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జి.నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.క్రాంతి, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గడ్డం శ్యామ్, ఎఐడిఎస్‌ఓ హైదరాబాద్ జిల్లా నాయకులు వెంకటేష్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.



2,255 మంది కాంట్రాక్టు, అతిథి అధ్యాపకుల పునరుద్ధరణ

- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేసిన కాంట్రాక్టు, మినిమం టైంస్కేల్, పార్ట్‌టైం, గెస్ట్, ఔట్‌సోర్సింగ్ లెక్చరర్లను ప్రస్తుత విద్యాసంవత్సరం (2023-24)లోనూ ప్రభుత్వం పునరుద్ధరించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అవసరాల మేరకు 2,255 మందిని పునరుద్ధరించాలని నిర్ణయించామని తెలిపారు. వారిలో 449 మంది కాంట్రాక్టు, ముగ్గురు మినిమం టైంస్కేల్, 97 మంది పార్ట్‌టైం, 1,654 మంది అతిథి అధ్యాపకులు, 52 మంది ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన లెక్చరర్లను తీసుకోవడానికి అనుమతిస్తున్నట్టు పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో ఏప్రిల్ ఒకటి నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

టీజీజేఎల్ఏ-475 హర్షం

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కాంట్రాక్టు, అతిథి అధ్యాపకులు, వివిధ కేటగిరిలో పనిచేసే అధ్యాపకుల కొనసాగింపునకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ (టీజీజేఎల్-475) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ హర్షం వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 1145 ద్వారా వివిధ కేటగిరిల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న 2,225 పోస్టుల్లో అధ్యాపకులను ఈ విద్యా సంవత్సరం కొనసాగింపునకు ఉత్తర్వులిచ్చారని తెలిపారు. ఇంటర్ విద్యా కమిషనరేట్ వెంటనే దీనికి సంబంధించిన ప్రొసీడింగ్ ఇచ్చి ఖాళీగా ఉన్న పోస్టులలో అధ్యాపకులను కొనసాగించాలని కోరారు. ఈ ఉత్వర్వులు విడుదల చేయడం పట్ల గెస్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామెర ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి దార్ల భాస్కర్ హర్షం ప్రకటించారు.

అహ్మదాబాద్, ఇండోర్‌లకు తెలంగాణ ఫుడ్స్ బృందం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఫుడ్స్ కార్పొరేషన్‌కు సంబంధించిన మెరుగైన ఉత్పాదనకై అధ్యయనం చేసేందుకు వీలుగా అహ్మదాబాద్, ఇండోర్‌లలో తమ బృందం పర్యటించనుందని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్‌సాగర్ తెలిపారు. తాము ఇప్పటికే ఆధునాతన యంత్రాలు, నూతన సాంకేతికతతో బాలామృతం, పిల్లలకు స్నాక్స్ ఉత్పత్తి చేస్తున్నామని ఆయన ఒక ప్రటకటనలో తెలిపారు. తెలంగాణ ఫుడ్స్ ఫ్యాక్టరీ మరింత పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేయడంతోపాటు , విద్యుత్‌ను ఆదా చేసి ఖర్చులు తగ్గించేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగానే శుక్ర, శనివారాల్లో చైర్మెన్ అధ్యక్షతన జీఎమ్ విజయలక్ష్మీ, ఏజీఎమ్ లు శ్రీనివాస్ నాయక్, ఎలమంద బృందం రెండు రోజుల పాటు అహ్మదాబాద్‌లో పర్యటించనుందని తెలిపారు. మొదటి రోజు అక్కడ అమూల్ ఫ్యాక్టరీని సందర్శించి అక్కడ ఉత్పత్తుల్లో వినియోగిస్తున్న పదార్థాల వివరాలను తెలుసుకోనున్నట్టు పేర్కొన్నారు. రెండో రోజు ఇండోర్ ను సందర్శించి అక్కడ యంత్రీకరణ గురించి తెలుసుకోనున్నట్టు తెలిపారు.

వచ్చే మూడ్రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వానలు

- అక్కడక్కడా భారీ వర్షం పడే అవకాశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే మూడ్రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. శుక్రవారం నాడు కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. గురువారం రాత్రి 10 గంటల వరకు రాష్ట్రంలో 145 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది.

ఓయూ ఇంజినీరింగ్ కళాశాలకు
పదేండ్ల స్వయం ప్రతిపత్తి

కలిసొచ్చిన న్యాక్, ఎన్‌బీఏ గుర్తింపు
శతాబ్ది వైపు శరవేగంగా అడుగులు





నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మరొక 4 ఏండ్లలో శతాబ్ది ఉత్సవాలు చేసుకునే దిశగా అడుగులు వేయబోతుంది. ఈ తరుణంలో అరుదైన ఘనతను అందిపుచ్చుకుంది. పదేండ్లపాటు యూజీసీ స్వయం ప్రతిపత్తి హోదాను సాధించింది. 1929లో స్థాపించిన ఈ కళాశాలకు గతంలో రెండు సార్లు ఆరేండ్ల చొప్పున అటానమస్ (స్వయం ప్రతిపత్తి) గుర్తింపు దక్కింది. తాజాగా ఒకేసారి పదేండ్ల గుర్తింపు దక్కించుకుంది. ఈ మేరకు యూజీసీ ఉత్తర్వులు జారీ చేసినట్టు ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓయూకు న్యాక్ ఏ ప్లస్ గుర్తింపు ఉండటం, ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న అన్ని విభాగాలకు "నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్" (ఎన్‌బీఏ) గుర్తింపు సాధించటం లాంటి అంశాలను యూజీసీ పరిగణనలోకి తీసుకోవడం కలిసి వచ్చిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

సందర్శించకుండానే గుర్తింపు.. ఇది తొలిసారి

ఇంజినీరింగ్ కళాశాలలను యూజీసీ టీమ్స్ సందర్శించకుండానే గుర్తింపు ఇవ్వడం ఒకెత్తు అయితే.. పదేండ్ల పాటు స్వయం ప్రతిపత్తి హోదా కల్పిస్తూ యూజీసీ నిర్ణయం తీసుకోవడం మరొక ఎత్తు. స్వయం ప్రతిపత్తికి కావాల్సిన డాక్యుమెంట్స్ (అర్హత పత్రాలు), ఆన్‌లైన్ ద్వారా చేరవేయడంతో పరిశీలించి గుర్తింపు ఇచ్చినట్టు అధ్యాపకులు తెలిపారు. ఫలితంగా 2022-23 నుంచి 2031-32 వరకు స్వయం ప్రతిపత్తి అమల్లో ఉంటుంది. ఇంత సుదీర్ఘ కాలం అటానమస్ హోదా కలిగిన కళాశాలలు దేశంలోనే అతి స్వల్పమని కళాశాల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

ఇక స్వేచ్ఛతో ముందుకు

తమ కళాశాలకు దక్కిన ఈ హోదాతో కోర్సులు, సిలబస్ రూపకల్పన అంశాల్లో స్వేచ్ఛ ఉంటుందని, పరిశోధన ప్రాజెక్టుల్లోనూ ప్రాధాన్యత ఉంటుందని ప్రొ. శ్రీరాం వెంకటేశ్ అన్నారు. కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు పనులు ప్రారంభించడంతోపాటు ఆధునిక కోర్సులు అందుబాటులోకి తీసుకొచ్చామని ఓయూ వీసీ ప్రొ.రవిందర్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ తెలిపారు. స్వయం ప్రతిపత్తి హోదా దక్కడం కళాశాల అధ్యాపకుల, ఉద్యోగుల సమిష్టి కృషి అన్నారు.

సాధించిన ఘనత, గుర్తింపులు

2021-2022లో 9 పీజీ కోర్సులకు, 6 యూజీ కోర్సులకు 2025 వరకు ఎన్‌బీఏ అక్రిడిటేషన్ జారీ అయింది. నాణ్యమైన విద్యా సేవాలు, వసతి గృహాల, కార్యాలయ నిర్వహణలు, సజావుగా పరీక్షల నిర్వహణ, సకాలంలో ఫలితాల జారీ, విద్యార్థుల భద్రత, క్యాంటీన్ ద్వారా నాణ్యమైన ఆహారం ఇవ్వన్నీ పరిగణనలోకి తీసుకుని ఇంటర్నేషనల్ స్టాండెడ్స్ ఆర్గనైజేషన్ (ఐఎస్ఓ), 9001 : 2015, 14001-2015, 50001-2018 గుర్తింపు పొందింది. ఓయూ మైనింగ్ ఇంజినీరింగ్ విభాగం రెండు అరుదైన "చైర్స్" 6 నెలల వ్యవధిలో వశం చేసుకుంది. ఈసీఈ విభాగంలో "ఇన్ టెక్"ను 50 నుంచి 60 వరకు, బీఎంఈ ఇన్ టెక్‌ను 30 నుంచి 40 వరకు పెంపొందించారు.

శతాబ్ది సందర్భంగా చేపడుతున్న కార్యక్రమాలు

రూ.38 కోట్లతో అబ్బాయిలకు 500 బెడ్స్ సామర్థ్యంతో కిన్నెర వసతి గృహం నిర్మాణంలో ఉంది. రూ.2 కోట్లతో ఈసీఈ క్లాస్ రూమ్ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతోంది. విద్యార్థుల అన్ని రకాల సర్టిఫికేట్స్‌ను డిజిటల్ లాకర్‌లో ఉంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఐడీపీ విజన్ డాక్యుమెంట్స్‌ను 2029 వరకు సన్నద్ధం చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. రూ.24 కోట్లతో సీఎస్ఈ, మైనింగ్, ఎలక్ట్రికల్ విభాగాలకు అల్యూమినీ, కళాశాల నిధులతో క్లాస్ రూమ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయనున్నారు. రూ.2 కోట్లతో నూతన క్యాంటీన్ నిర్మాణం. అమ్మాయిల వసతి గృహంలో జిమ్ ఏర్పాటు. వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం రానున్న విద్యా సంవత్సరం నుంచి అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులు నిర్వహించనున్నారు.

ఫ్రాన్స్‌లో మోడీ



- సెనెట్ అధ్యక్షునితో భేటీ

న్యూఢిల్లీ : నౌకల నుండి ప్రయోగించగల రాఫెల్ జెట్‌లను, స్కార్పియన్ జలాంతర్గాములను ఫ్రాన్స్ నుంచి కొనుగోలు చేయడానికి భారత్ గురువారం ఆమోద ముద్ర వేసింది. రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని నరేంద్ర మోడీ గురువారం పారిస్ చేరుకున్నారు. బాస్టిల్లే పతనం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించనున్న వేడుకలకు మోడీ ముఖ్య అతిథిగా హాజరుకానున్న సంగతి తెలిసిందే. తొలుత ఆయన ఫ్రాన్స్ ఎగువ సభ (సెనెట్) అధ్యక్షులు గెరార్డ్ లార్చర్‌తో గురువారం సాయంత్రం సమావేశమయ్యారు. అంతుకుముందు ఆయనకు పారిస్ విమానాశ్రయంలో ఫ్రాన్స్ ప్రధానమంత్రి ఎలిజిబెత్ బోర్న్ స్వాగతం పలికారు. ఫ్రాన్స్ అధ్యక్షులు ఇమ్మాన్యుల్ మేక్రాన్‌తో కలిసి శుక్రవారం జరిగే ఫ్రెంచ్ జాతీయదినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. ఫ్రాన్స్, భారత్ వాయుసేన దళాలు ప్రదర్శించే సంయుక్త విన్యాసాలను కూడా వారు వీక్షించనున్నారు.

26 రాఫెల్ జెట్‌లు, మూడు స్కార్పియన్ జలాంతర్గాముల కొనుగోలు

మోడీ ఫ్రాన్స్ పర్యటన నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) 26 రాఫెల్ జెట్‌లు, మూడు స్కార్పియన్ జలాంతర్గాములు కొనుగోలు ప్రతిపాదనలను ఆమోదించిందని మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. 26 జెట్‌ల్లో నాలుగు శిక్షణా విమానాలుగా వుంటాయని ఆ వర్గాలు చెప్పాయి. కాంట్రాక్టుపై సంతకం చేసిన మూడేండ్ల వ్యవధిలో విమానాలను అందచేయం ఆరంభమవుతుంది. అయితే వీటి ధరపై ఇంకా చర్చలు జరగాల్సి వున్నందున తుది ఒప్పందం కుదరడానికి దాదాపు ఒక సంవత్సరం పడుతుంది. భారత నావికాదళానికి అవసరమైన 26 రాఫెల్ జెట్‌లతో పాటూ వాటితో ముడిపడిన ఇతర అనుబంధ పరికరాలు, ఆయుధాలు, సిమ్యులేటర్, ఫ్రెంచి ప్రభుత్వం నుంచి అందాల్సిన లాజిస్టిక్ సపోర్టు, సిబ్బంది శిక్షణ, విడిభాగాలు, అన్నింటినీ ఫ్రెంచి ప్రభుత్వం నుంచి పొందడానికి డీఏసీ ఆమోదం తెలిపిందని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇతర దేశాలు ఇటువంటి విమానాలను ఏ ధరకు అందిస్తున్నాయో వాటితో సరిపోల్చుకుని, సంబంధిత అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఫ్రెంచి ప్రభుత్వంతో ధర, ఇతర అంశాలు చర్చిస్తారని ఆ వర్గాలు తెలిపాయి. చర్చల తర్వాత వీటి నిర్వహణ, మరమ్మత్తులకు సంబంధించిన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం కూడా కాంట్రాక్ట్ ఒప్పందాల్లో చేరుస్తారని చెప్పాయి. శుక్రవారం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్‌తో మోడీ చర్చల అనంతరం ఈ ప్రాజెక్టు గురించి ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నారు. దేశీయంగా రూపొందించిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ కోసం ఈ రాఫెల్ జెట్‌లను భారత నావికాదళం సమకూర్చుకుంటోందని అధికారులు తెలిపారు. భారత వైమానిక దళానికి ఇప్పటికే 36 రాఫెల్ జెట్‌లను సమకూర్చారు.

వర్సిటీ అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయోపరిమితి 65 ఏండ్లకు పెంచాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేనికి ఔటా వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయోపరిమితిని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిబంధనల ప్రకారం 58 నుంచి 65 ఏండ్లకు పెంచాలని ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా) కోరింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను ఔటా ఉపాధ్యక్షులు జి మల్లేషం, కె సరస్వతమ్మ, జాయింట్ సెక్రెటరీ చలమల వెంకటేశ్వర్లు నేతృత్వంలో గురువారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. విశ్వవిద్యాలయాల్లో పనిచేసిన అధ్యాపకులు సైతం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయో పరిమితి 65 ఏండ్లకు పెంచడం వల్ల విశ్వవిద్యాలయాల పరిరక్షణ జరుగుతుందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల్లో పరిశోధన, బోధకుల కొరత లేకుండా ఉంటుందని వివరించారు. రాష్ట్రంలో పేదలు, బలహీనవర్గాల నుంచే 80 శాతం మంది విద్యార్థులు వర్సిటీల్లో చేరుతున్నారని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులు భర్తీ కావడం లేదని తెలిపారు. విద్యార్థి-అధ్యాపకుల నిష్పత్తి తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది వర్సిటీల గుర్తింపు, అక్రిడిటేషన్లు పొందడంపై ప్రభావం పడుతున్నదని పేర్కొన్నారు. వర్సిటీలను పరిరక్షించాలంటే యూజీసీ నిబంధనల ప్రకారం అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయోపరిమితిని 65 ఏండ్లకు పెంచాలని కోరారు. 2016 జనవరి ఒకటి నుంచి 2019 జూన్ 30 వరకు ఉన్న యూజీసీ-2016 వేతన బకాయిలు విడుదలయ్యేలా చూడాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి తమకు న్యాయం జరిగేలా చూడాలని తమ్మినేనికి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఔటా నాయకులు సిహెచ్ శ్రీనివాస్, బి మంగు, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంపద సృష్టించాలి... ప్రజలకు పంచాలి

- గుణాత్మక అభివృద్ధికి వినూత్న రీతిలో విభిన్న ఆలోచనలతో పాలన : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సంపద సృష్టించి ప్రజలకు పంచుతూ దేశాన్ని గుణాత్మక అభివృద్ధి దిశగా నడిపించేందుకు వినూత్నరీతిలో విభిన్నమైన ఆలోచనలతో పాలన కొనసాగించాల్సిన అవసరమున్నదని బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పునరుద్ఘాటించారు. దశాబ్దాల స్వాతంత్ర్యానంతరం కూడా, అవే మూస ధోరణులను కేంద్ర పాలకులు అవలంభిస్తున్నారని తెలిపారు. అపారమైన సహజ వనరులను వినియోగించుకోవడం ఎటూ చేతగాని కేంద్ర ప్రభుత్వం మహిళలు, రైతులు, యువత, వృత్తి కులాలు వంటి సంపద సృష్టించే అపూర్వమైన మానవ వనరులను కూడా సరైన పంథాలో వినియోగించుకోలేక పోతోందని స్పష్టం చేశారు. సరైన దార్శనికత లేకపోవడం వల్ల దేశంలో జరగాల్సినంత అభివృద్ధి జరగడం లేదని అధినేత సిఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అనేది కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదనీ, అన్ని రంగాల్లో పూర్తిస్థాయిలో పరివర్తన చెందిన భారత దేశాన్ని తీర్చిదిద్దే మహోన్నత లక్ష్యంతో ఏర్పాటైన 'భారత్ పరివర్తన్ మిషన్ ' అని కేసీఆర్ వ్యాఖ్యానించారు మహారాష్ట్ర నుంచి పలు రంగాలకు చెందిన ప్రముఖులు గురువారం హైదరాబాద్‌లో సీఎం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ముంబయి సహా పలు ప్రాంతాలనుంచి వచ్చిన వారికి కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ నీరు, బొగ్గు సహా దేశంలో అవసరాలకు మించి నిల్వ వున్న సహజ సంపద, ప్రకృతి వనరుల గురించి వివరించారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు దాటుతున్నా వాటిని సరిియైన రీతిలో వినియోగించుకోవడం చేతగాక ప్రజల కష్టాలకు కన్నీళ్లకు కారణమవుతున్నారని కేంద్ర పాలకులను సీఎం దుయ్యబట్టారు. ఇలాంటి అభివృద్ధి నిరోధకులకే ఓట్లేసుకుంటూ వారిని కాకుంటే వీరిని, కాకుంటే వారిని ఇంకెన్నాళ్లు గెలిపించుకుంటూ పోదామని ప్రశ్నించారు. కుల, మతాలకతీతంగా సమస్త ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే పార్టీనీ, నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన చైతన్యం ప్రజల్లో మరింతగా రావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

పురుషులకు సమాన సంఖ్యలో ఉన్న మహిళా శక్తిని కేవలం వంటింటికి పరిమితం చేస్తూ, ఉత్పాదక రంగంలో, సంపద సృష్టిలో వారిని భాగస్వాములను చేయక పోవడం వల్ల దేశం నష్టపోతున్నదని సీఎం ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు, యువత సహా పలు రకాల మానవ వనరులను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. వారి వారి సామర్థ్యాలను గుర్తించి ఉత్పాదక, అనుత్పాదక రంగాల్లో వారికి అవకాశాలు కల్పించాలే తప్ప.. కేవలం వారి కులాన్ని బట్టో, వర్గాన్ని బట్టో కాదని స్పష్టం చేశారు. ఇలాంటి వివక్షతకు స్వస్తి పలకాలనీ, ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ అభివృద్ధి పథంలో పయనించాలంటే ఈ దిశగా సమూల మార్పు జరగాల్సిందేనని అన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని రంగాల్లో గుణాత్మక అభివృద్ధి సాధ్యమవుతుందని సీఎం స్పష్టం చేశారు.

20న ఓయూలో "ఇన్ స్పైర్-2023" సివిల్ సర్వీసెస్ విజేతలతో ముఖాముఖి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈ నెల 20న ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో 'ఇన్‌స్పైర్-2022' సివిల్ సర్వీసెస్ విజేతలతో ముఖాముఖి నిర్వహించనున్నట్టు టీఎస్‌బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ నేపథ్యం ఏదైనా పట్టుదల, వ్యూహం ఉంటే సివిల్ సర్వీసెస్ సాధించటమనేది... సాధ్యమేనని నిరూపించిన వారితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ముఖ్య అతిథిగా ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ దండిబోయిన రవిందర్ యాదవ్ హాజరు కానున్నారని వివరించారు. సివిల్స్ సాధించే క్రమంలో ఎదురైన అనుభవాలను విజేతలు ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకుంటారని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారందరితో పాటు ఉస్మానియా విద్యార్థులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు టీఎస్‌బీసీ స్టడీ సర్కిల్ అండగా ఉంటుందనీ, వీరి కోసం ఇప్పటికే సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయని శ్రీనివాస్‌రెడ్డి తెలియ చేశారు.

కేసీఆర్ అసమర్థ పాలనకు హిమాన్షు మాటలే నిదర్శనం

- సమస్యలకు నిలయంగా ప్రభుత్వ పాఠశాలలు : ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్టంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలపై సీఎం కేసీఆర్‌కు, విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి పట్టింపు లేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. గౌలిదొడ్డిలోని కేశవ నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను చూస్తే కన్నీళ్లు వచ్చాయనీ, అందుకే దత్తత తీసుకుని అభివృద్ధి చేశానంటూ కేసీఆర్ మనుమడు, కేటీఆర్ తనయుడు హిమాన్షు మాట్లాడిన మాటలు అసమర్థ పాలనకు నిదర్శనమని గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆ పాఠశాలలో ఉన్న సమస్యలను చూసి హిమాన్షు బాధపడ్డారనీ, కానీ సీఎం కేసీఆర్‌కు మాత్రం సోయిలేదని తెలిపారు. రాష్టంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయంగా ఉన్నాయనీ, ఒక్క పాఠశాలలలో కూడా సరైన మౌలిక వసతులు లేవనీ, సరిపడా ఉపాధ్యాయుల్లేరనీ, బోధనేతర సిబ్బంది లేరనీ, మధ్యాహ్న భోజనానికి గదుల్లేవనీ, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం లేని పాఠశాలలు ఎన్నో ఉన్నాయని విమర్శించారు. అంతే కాకుండా ఇప్పటికీ పాఠ్య పుస్తకాలు రాని పాఠశాలలు కూడా ఉన్నాయని తెలిపారు. కానీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, ఎమ్మెల్యేలు ఒక్క రోజు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్న పరిస్థితి లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై శ్రద్ధ ఉంటే వెంటనే సమీక్ష చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే సచివాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

సెప్టెంబర్ 2 నుంచి ఎంసెట్ బైపీసీ కౌన్సెలింగ్

- 4,5 తేదీల్లో ధ్రువపత్రాల పరిశీలన
- 7 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదు
- 11న తొలివిడత సీట్ల కేటాయింపు
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి బీ ఫార్మసీ, ఫార్మా-డీ, బయోటెక్నాలజీ, ఫార్మాసూటికల్ ఇంజినీరింగ్, బయోమెడికల్ ఇంజినీరింగ్, బయో టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎంసెట్ బైపీసీ విద్యార్థులకు సెప్టెంబర్ రెండో తేదీ నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ గురువారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. సెప్టెంబర్ రెండు నుంచి మూడు వరకు ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలనీ, హెల్ప్‌లైన్ సెంటర్లలో ధ్రువపత్రాల పరిశీలనకు వెళ్లేందుకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. అదేనెల నాలుగు, ఐదు తేదీల్లో ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. ఆనెల నాలుగు నుంచి ఏడు వరకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశముంటుందని వివరించారు. సెప్టెంబర్ 11న తొలివిడత కౌన్సెలింగ్ ద్వారా అభ్యర్థులకు సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.

అదేనెల 11 నుంచి 14 వరకు ట్యూషన్ ఫీజు చెల్లింపు, ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని వివరించారు. సెప్టెంబర్ 17 నుంచి తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. 17న ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలనీ, హెల్ప్‌లైన్ సెంటర్లలో ధ్రువపత్రాల పరిశీలనకు వెళ్లేందుకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. 18న ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందనీ, 17 నుంచి 19 వరకు వెబ్‌ఆప్షన్లు నమోదు చేయాలని కోరారు. 23న తుదివిడత కౌన్సెలింగ్‌లో సీట్లు కేటాయిస్తామని వివరించారు.

అదేనెల 23 నుంచి 25 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించాలనీ, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలని కోరారు. 23 నుంచి 26 వరకు కేటాయించిన కాలేజీల్లో అభ్యర్థులు రిపోర్టు చేయాలని సూచించారు. ఇతర వివరాలు, సమాచారం కోసం వచ్చేనెల 23 నుంచి https://tseamcetb.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

సెప్టెంబర్ 24న స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలు

ప్రయివేటు ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఎంసెట్ బైపీసీ విద్యార్థుల స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను సెప్టెంబర్ 24న విడుదల చేస్తామని వాకాటి కరుణ తెలిపారు. ఇతర వివరాల కోసం https://tseamcetb.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

పనితీరు ఆధారంగానే జేపీఎస్‌ల క్రమబద్ధీకరణ

- 'ఉపాధి'లో 12 కోట్ల పనిదినాలు పూర్తిచేసే అవకాశం
- గ్రామీణాభివృద్ధికి మెటీరియల్ కంపొనెంట్ నిధులు : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉపాధి హామీ చట్టంలో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 12 లక్షల పనిదినాలు పూర్తయ్యే అవకాశముందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. ఈ చట్టం అమలులో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఉందని చెప్పారు. అమెరికా నుంచి గురువారం ఉదయం హైదరాబాద్‌కు మంత్రి చేరుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉపాధి హామీ చట్టం అమలుపైనా, పంచాయతీరాజ్ శాఖ పనితీరుపైనా ఆయన సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు, స్పెషల్ కమిషనర్లు, తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 12 కోట్ల పనిదినాలను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. దీని ద్వారా అందరికీ ఉపాధి లభిస్తుందన్నారు. పనిదినాల ద్వారా వచ్చే మెటీరియల్ కంపోనెంట్‌తో అవసరమైన చోట నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, మురుగునీటి కాలువలు నిర్మించడానికి నిధులు ఖర్చు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. పీఆర్ ఇంజినీరింగ్ విభాగంలో అర్హులైన ప్రజలందరికీ పదోన్నతులు త్వరలో వస్తాయని హామీనిచ్చారు. కొత్తగా 750 పోస్టులు కూడా వస్తాయని తెలిపారు. త్వరలో వాటికి నోటిఫికేషన్ విడుదలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పనితీరు మదింపుపై కమిటీ వేసామనీ, అది తన పనుల్ని ప్రారంభించిందని తెలిపారు. నివేదికల మేరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను విడుతల వారీగా పర్మినెంట్ చేస్తామన్నారు.

పాత పెన్షన్ సాధన సంకల్పయాత్రకు టీఎస్టీయూ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 16 నుంచి టీఎస్‌సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో చేపట్టబోయే పాత పెన్షన్ సాధన సంకల్పయాత్రకు టీఎస్టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, కర్నాటక మాదిరిగా తెలంగాణలోనూ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2004 తర్వాత నియమించిన ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు.

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనకు ఎమ్మెల్సీ కవిత

- 15న బ్రిస్బేన్‌లో, 16న అక్లాండ్‌లో బోనాల పండుగ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్సీ కవిత ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లారు. ఈనెల 15న ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో "భారత జాగృతి ఆస్ట్రేలియా" ఆధ్వర్యంలో గాయత్రి మందిరంలో బోనాలు సంబరాలు జరగనున్నాయి. ఆ వేడుకలలో ప్రవాస భారతీయులతో పాటు ఆస్ట్రేలియా మంత్రులు, ఎంపీలు హాజరుకానున్నారు. 16న న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరంలో గణేష్‌టెంపుల్‌లో జరగనున్న బోనాలు వేడుకలో పాల్గొంటారు.

గ్రూప్-2పై ఉచిత అవగాహన సదస్సు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో నిర్వహించబోయే గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల కోసం అమిగోస్ 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమి ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి ఉచిత అవగాహన సదస్సును నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఆ అకాడమి అకడమిక్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీపీఎస్సీ కొత్త సిలబస్‌పై వర్క్‌షాప్, ప్రిలిమ్స్ ఉచిత మాక్ టెస్ట్ ఈనెల 16న ఉదయం తొమ్మిది గంటలకు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో తమ అకాడమిలో నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో గ్రూప్-2 కొత్త సిలబస్, సన్నద్ధత ప్రణాళిక, నోట్సు మేకింగ్, సమయపాలన వంటి అంశాలపై సీనియర్ అధ్యాపకులు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. మాక్ టెస్టు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తామని వివరించారు.

ఉపాధ్యాయులు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలి

- పీఆర్టీయూ తెలంగాణ పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ఉపాధ్యాయులకు పీఆర్టీయూ తెలంగాణ పిలుపునిచ్చింది. గురువారం హైదరాబాద్‌లో ఆ సంఘం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. బదిలీలు న్యాయస్థానం పరిధిలో ఉన్నందున, తొమ్మిదేండ్లుగా వేచిచూస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల నియామకం, సీపీఎస్ అమలు కన్నా ముందే జరిగినందున కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో ఉన్న ఆరు వేల మంది ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని కోరారు. సీపీఎస్‌ను పూర్తి చేయాలని తెలిపారు. ఏండ్ల తరబడి ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. నూతన పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలనీ, తక్షణమే మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. ఉపాధ్యాయుల ఈహెచ్ఎస్‌ను వెంటనే అమలు చేయాలని తెలిపారు. 13 జిల్లాల స్పౌజ్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని పేర్కొన్నారు. సమస్యల సాధన కోసం ఆందోళనా కార్యక్రమాలకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని కోరారు.

30 శాతం ఐఆర్ ప్రకటించాలి : టీఎస్‌పీటీఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వేతన సవరణ సంఘం గడువు గతనెలతో ముగిసినా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడాన్ని టీఎస్‌పీటీఏ అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఉదాసీనతను విడనాడి 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈనెల నుంచి అమయ్యేలా మంజూరు చేయాలని కోరారు. మూడు నెలల కాలవ్యవధితో నివేదిక సమర్పించేలా 12వ పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధ్యాయుల బదిలీలు ఆలస్యం అవుతున్నందున వివాదం లేని పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టాలని కోరారు. డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బాల్కొండ నియోజకవర్గంలో రూ.వందల కోట్ల స్కాం

- అందులో మంత్రి ప్రశాంత్‌రెడ్డి హస్తం
- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల వెనుక సీఎం కేసీఆర్ : ఎంపీ ధర్మపురి అర్వింద్‌కుమార్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బాల్కొండ నియోజకవర్గంలోని క్వారీలో వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందనీ, ఈ విషయంపై హైకోర్టుకు, నియోజకవర్గప్రజలకు మంత్రి ప్రశాంత్‌రెడ్డి జవాబు చెప్పాలని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ క్వారీ విషయంలో హైకోర్టు జోక్యం చేసుకుని సీజ్ చేయించిందని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అర్వింద్ మీడియాతో మాట్లాడారు. బాల్కొండ నియోజకవర్గంలోని బట్టాపూర్‌లో నిబంధనలకు విరుద్ధంగా క్వారీ, క్రషర్‌ను నడుపుతున్నారనీ, దానికి పర్యావరణ అనుమతులు లేవని చెప్పారు. క్రషర్ అటవీశాఖ భూమిలో ఉందని చెప్పారు. అనుమతుల్లేకుండా అక్కడ రోడ్లు వేశారన్నారు. అక్కడ నుంచి కంకరను ఆర్అండ్‌బీ శాఖ కొన్నదని తెలిపారు. ఆ క్వారీ నిర్వాహకుడైన జీవస్టోన్ ఇండస్ట్రీస్ అధినేత వంశీరెడ్డి మంత్రి ప్రశాంత్‌రెడ్డికి సోదరుడు అవుతారని తెలిపారు. ఆ క్వారీ మంత్రి ప్రశాంత్‌రెడ్డిదే అని ఆ నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారన్నారు. ఆ క్వారీ కరెంటు బిల్లు రూ.51 లక్షలకుపై ఉందనీ, డియర్ జగ్గూ(మంత్రి జగదీశ్‌రెడ్డి) దాన్ని ఎందుకు వసూలు చేయలేదని ప్రశ్నించారు. వంశీరెడ్డి మీద మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డిలకు ఎందుకంత ప్రేమని నిలదీశారు. ఆ క్వారీపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాల్కొండ నియోజకవర్గంలో కేంద్రం నిధులతో పలు అభివృద్ధి పనులు చేసి రాష్ట్ర నిధులతో అని శిలాఫలకాలు వేయడమేంటని ప్రశ్నించారు. కేంద్రం నిధులు ఇవ్వడం లేదని మంత్రి కేటీఆర్ ఇంకోసారి అంటే దవడ పండ్లు రాలగొడ్తానని విమర్శించారు. కేంద్రం ఇచ్చిన రూ.100 కోట్లతోనే సిరిసిల్ల చుట్టూ రింగు రోడ్డు వేసుకున్నారన్నారు. సిద్దిపేట ఆస్పత్రికి వంద కోట్ల రూపాయలను హరీశ్‌రావు మళ్లించుకుపోయాడని ఆరోపించారు. ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల వెనుక కేసీఆర్ హస్తం ఉందనీ, కర్నాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌పార్టీకి కేసీఆర్ డబ్బులు పంచుతున్నాడని ఆరోపించారు. అభ్యర్థులను నిర్ణయించేది కేసీఆరే అనీ, ఎన్నికలు అయిపోగానే వారంతా కేసీఆర్ వైపు వెళ్తారని విమర్శించారు.

సైదాబాద్‌లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ- సంతోష్ నగర్

సైదాబాద్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి గురువారం సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలు, బస్తీలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారులతో పాటు కాలనీల్లోని డ్రైనేజీ, వీధిలైట్లు, మురుగు నీరు, విద్యుత్ తదితర వాటికి మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలని, అంతర్గత రహదారులను సైతం ఆధునీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు అధికారులు పాల్గొన్నారు.

బోనం ఎత్తిన
మేయర్ పారిజాత నర్సింహ రెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఆషాఢ మాసంలో తెలంగాణలో జరుగుతున్న బోనాల పండుగ సందర్భంగా బాలాపూర్‌లోని పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు. అమ్మకు ప్రత్యేక పూజలు మేయర్ నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజలు భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకోవాలన్నారు.

బోనాల ఉత్సవాలలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్‌లో నల్ల పోచమ్మ, బంగారు మైసమ్మ, మంకాలమ్మ ఆలయాలలో గురువారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ అనితా హరినాథ్ రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గుండోజి రఘునందన్ చారి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ చిగురింత శ్రీరామ్ రెడ్డి, కొలన్ కృష్ణారెడ్డి, తిమ్మల గిరీష్, కొప్పుల రాజు, సురేష్ గౌడ్, అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్
ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రిన్సిపాల్ రఘునందన్ రావు



నవతెలంగాణ- బడంగ్ పేట్

ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో సీట్లురాని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కందుకూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రఘునందన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్, ఇబ్రహీంపట్నం, కొందుర్గు, కందుకూరు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఈ ఎంఈసీ, బైపీసీ గ్రూపులో పరిమిత ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు మీ యొక్క సర్టిఫికెట్లతో ఈ నెల 15 శనివారం రోజున నోబుల్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల నాదర్గుల్ నందు హాజరై.. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు మీ యొక్క పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌన్సిలింగ్ నిర్వహించడం, ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని వివరించారు. నాదర్ గుల్ గ్రామంలోని నోబుల్ ఇంజనీరింగ్ కళాశాలలో సర్టిఫికేట్ల పరిశీలన ఉంటుందన్నారు.పూర్తి వివరాల కోసం సెల్ నెంబర్ 7995010637 కు ఫోన్ చేయాలని కోరారు.

గ్రామ, పట్టణాల అభివృద్ధికి రాష్ట్ర సర్కార్ కృషి

మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

గ్రామ, పట్టణాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మండలంలోని ఎదులాబాద్, మరిపెల్లి గూడ, ఔషపూర్, ఘట్కేసర్ మున్సిపల్‌లో పలు అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. సీఎం కసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను ఎంతోమంది పేద ప్రజలు , వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ పలువుల మాధవరెడ్డి, కమిషనర్ వేమన రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొంతమంది రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు రమాదేవి, బండారు ఆంజనేయులు గౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, సల్లూరి నాగజ్యోతి నర్సింగ్ రావు పాల్గొన్నారు.

మలక్‌పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



• ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ - సంతోష్ నగర్

మలక్ పేట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి గురువారం కాలనీ పరిశ్రమల ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ డివిజన్ పరిసరాల ప్రాంతాల్లో సీసీ రోడ్డు, డ్రయినేజీ, తాగునీటి సరఫరా, స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే తెలియజేశారు. వర్షాకాలం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కార్యకర్తలు, ఎంఐఎం ఆక్టివ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కార్పొరేటర్ సాయం



నవతెలంగాణ-బోడుప్పల్

పుట్టిన ఊరిపై మమకారంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి తన సొంత గ్రామం ఆలేరు మండలం, ఇక్కుర్తి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సొంత ఖర్చులతో నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ జీవనోపాధి కోసం ఎక్కడ ఉన్నా. పుట్టి పెరిగిన ఊరును ఏ రోజు మరిచిపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మొగులయ్య, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం



• ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ-నాగోల్

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కుల వత్తులకు బాసటగా నిలిచిందని రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ వైశ్య సామాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. గురువారం సైదాబాద్ లో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెదవులే బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ గాడ్గే రజక సంఘం కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాస గుప్త మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏ వత్తిదారులకు, ఏ వర్గానికి ఏమి కావాలో గుర్తించిన వ్యక్తి మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ధోబి గాట్లకు, ల్యాండ్రి షాపులకు, హేర్ కటింగ్ షాపులకు నెలకు 250 యూనిట్ల చొప్పున విద్యుత్ ఉచితంగా అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం కులవత్తులపై ఆధారపడి జీవించే కమ్మరి, కుమ్మరి, చాకలి, మంగలి తదితర వర్గాలకు కావాల్సిన పనిముట్లతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని శ్రీనివాస గుప్త తెలిపారు. కులవత్తి వారికి పెన్షన్ తో పాటు ప్రమాద బీమా పథకాన్ని కూడా ప్రవేశపెట్టినట్లు ఆయన వివరించారు. పేదల ఆశాజ్యోతి కేసీఆర్ పాలన కోరుకుంటూ ఆయన వెంటే నడుస్తూ మూడవసారి ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఊరి బ్రహ్మయ్యలతోపాటు రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం'



నవతెలంగాణ-సంతోష్ నగర్

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమనిసంతోష్ నగర్ భాష్యం ఉన్నత పాఠశాల సీఈవో చైతన్య, జోనల్ ఇన్‌చార్జ్ అంకమ్మరావు అన్నారు. బుధవారం సంతోష్ నగర్ భాష్యం ఉన్నత పాఠశాల కర్మన్ ఘట్ వంగ అనంత రెడ్డి గార్డెన్‌లో నూతన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో చైతన్య మాట్లాడుతూ "ఈ మధ్య విడుదలైన జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌లో ఆల్ ఇండియా ర్యాంక్‌లు సాధించిన భాష్యం విద్యార్థులను అభినందిస్తూ మీరు కూడా భవిష్యత్‌లో అలాంటి ర్యాంకులు మరెన్నో సాధించాలన్నారు. ఉన్నత రంగాన నిలవాలని అందుకు భాష్యం ఎప్పుడు తోడ్పాటునిస్తుందని చెప్పారు. జోనల్ ఇన్‌చార్జ్ అంకమ్మరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించడానికి చక్కని ప్రోత్సాహం అందించే విషయంలో తమ భాష్యం విద్యాసంస్థలు ఎప్పుడు ముందుంటాయన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ భాష్యంలో చేరిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, భాష్యంలో విద్యతో పాటు ఆటలు,పాటలు అన్ని కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-చైతన్యపురి

చైతన్యపురిలోని శివ మెడికల్ స్టోర్ కూరేళ్ల రమేష్ అకాల మరణంతో వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డా. పెండెం కష్ణ కుమార్ పిలుపు మేరకు సేవా దక్పధం తో కొంతమంది మెడికల్ షాప్ యజమానులు విరాళాలు అంద చేశారు. మొత్తం రూ. 52,617 చెక్కును షాప్ యజమాని సతీమణి కూరేళ్ల ఆండాళ్‌కు డా. పెండెం కష్ణ కుమార్, ట్రెజరర్ సత్యనారాయణ, శ్రీను దివ్య ఫార్మసీ యాదగిరి, శివ,కోడి గణేష్ దాతలు కలిసి అందజేశారు. సకాలంలో స్పందించి సహదయంతో విరాళం అందజేసిన దాతలకు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డా., పెండెం కష్ణ కుమార్ కతజ్ఞతలు తెలిపారు.

స్ట్రామ్ వాటర్ డ్రైవ్ పనులు వేగవంతం

• ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఎస్.ఎన్.డి.పీ.డి.ఈ పవన్ చే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ పనుల్లో వేగం పెంచాలని తెలిపారు. గతంలో సాహెబ్ నగర్‌లోని గాయత్రీ నగర్ ఫేస్.4 నుంచి క్రిస్టల్ విల్లా వరకు దాదాపు రెండు కోట్ల రూపాయల వ్యయంతో వరద కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం క్రిస్టల్ విల్లా నుంచి దిగువ ప్రాంతంలోకి మహాలక్ష్మి నగర్ వరకు దాదాపు కోటిన్నర రూపాయల వ్యయంతో పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన స్టామ్ వాటర్ డ్రైన్స్ పనులు ప్రారంభించాలని అధికారులకు సూచనలు, సలహాలు అందజేశారు. రాబోయే వర్షాకాలన్నీ దష్టిలో పెట్టుకుని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. నిత్యం పనులను పర్యవేక్షణ చేయాలని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి అయితే వరదముంపు నుంచి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. దానిలో భాగంగా ప్రజలు కూడా అధికారులకు తమ సహాయ, సహకారాలు అందించాలని సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బి.ఎస్.రెడ్డి.నగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధి కోసం తగిన కృషి



దర్గా దయాకర్ రెడ్డి

నవతెలంగాణ-ఘట్కేసర్

రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రంథాలయాల అభివద్ధి కోసం ఎంతో కషిని చేస్తున్నారని మేడ్చల్ జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి అన్నారు ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గ్రంథాలయ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో గ్రంథాలయాల నిర్మాణం కోసం ఎన్నో కోట్లు సీఎం కేసీఆర్ ఖర్చు చేస్తున్నారని తెలిపారు. మేడ్చల్ జిల్లాలోని ప్రతీ మండలానికి గ్రంథాలయ అభివద్ధి కోసం నాలుగు కోట్ల పైచిలుకతో అభివద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు అందులో కేవలం ఘట్కేసర్‌లో రూ. 50 లక్షలతో అభివద్ధి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. గ్రంథాలయ అభివద్ధి కోసం దాతలు కొమ్మిడి రాఘవరెడ్డి రెండు కంప్యూటర్లు, కండకట్ల మాధవ రెడ్డి ఒక కంప్యూటర్ గ్రంథాలయానికి అందజేస్తున్నట్టు తెలిపారు జిల్లాలో మొత్తం 18 గ్రంథాలయాలు ఉన్నాయని వాటి అభివద్ధి కోసం నాలుగు కోట్ల రూపాయలు కేటాయించినట్టు, వాటితో ఎంతో అభివద్ధి కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సమస్త సెక్రటరీ సురేష్ బాబు డీఈ బుగ్గయ్య, ఏఈ జవహర్ గ్రంథ పాలకుడు మల్లయ్య పాల్గొన్నారు.

జీఎస్ఆర్ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ



నవతెలంగాణ-సంతోష్ నగర్

జీఎస్ఆర్ హాస్పిటల్ సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కోర్ర మోతిలాల్ నాయక్ జన్మదిన వేడుక పురస్కరించుకొని శుక్రవారం సైదాబాద్ జీఆర్ఎస్ ఆస్పత్రిలో రోగులకు, చిన్నపిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ప్రజాసేవకై కషి చేస్తానని, ప్రజా సమస్యకై పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రమావత్ దేవా నాయక్, వర్త్య సక్రి బాయ్, ధరావత్ గణేష్ నాయక్, జుక్కి బాయ్, శాంతి బాయ్, సరితబాయి, రేవంత్ నాయక్ పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యం



• జెడ్ ఈ ఓ అంకమ్మరావు

నవతెలంగాణ-చైతన్యపురి

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఆటపాటలు ఎంతో ముఖ్యమని ఎల్బీనగర్ జోన్ భాష్యం పాఠశాల జెడ్ఈఓ అంకమ్మరావు అన్నారు. ఆర్కేపురం భాష్యం పాఠశాల ఫ్రెషర్స్ డే వేడుకలు పల్లవి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అంకమ్మరావు హాజరై జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలోనే విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు పునాదులు వేసుకోవాలన్నారు. పాఠశాలలో కల్పిస్తున్న వసతులను సద్వినియోగపరుచుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు, చదువుతోపాటు అన్ని రంగాల్లో పేరు ప్రఖ్యాతలు సంపాదించే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. పాఠశాలలో ఈ ఏడాది కూడా ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఎస్.పి.ఎల్‌గా తొమ్మిదవ తరగతి నుండి రిషికేష్, డిప్యూటీ ఎస్‌పీఎల్‌గా ఎనిమిదో తరగతి నుంచి అక్షర రెడ్డి, ఏవియేటర్స్ హౌస్ లీడర్‌గా కీర్తన్, మెరైన్స్ హౌస్ లీడర్‌గా సాయి రిత్విక్, ట్రాకర్స్ హౌస్ లీడర్‌గా కార్తీక్‌లు ఎన్నికయ్యారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లిటిల్ చాంప్స్ హెచ్ఎం అనుపమ, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సంతోషనగర్

ఎల్బీనగర్ నియోజ కవర్గం బీజేపీ కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధు సూదన్ రెడ్డి జన్మదిన వేడుకల ను శుక్రవారం తన స్వగహం లో ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని గాంధీ బొమ్మ వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, స్థానిక నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఆయనకు పూలమాలలు వేసి, శాలువతో సన్మానిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రజల, మహిళలకు ప్రత్యేకంగా ఉచిత క్యాన్సర్ స్క్రీన్ టెస్ట్ నిర్వహించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి సేవలు అభినందనీయమన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడు తూ ప్రజలందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మోతే రాజు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర బీఆర్ఎస్ యువజన నాయకుడు మోతే రాజు జన్మదిన వేడుకలను గురువారం బోడుప్పల్‌లో ఘనంగా నిర్వహించారు. నగరపార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి నేతృత్వంలో కేక్ కట్ చేశారు. సంజీవరెడ్డి మాట్లాడుతూ మోతే రాజు తెలంగాణ ఉద్యమ సమయం నుండి నేటి వరకు పార్టీ విజయం కోసం ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, రాసాల మహేష్ యాదవ్, శత్రజ్ఞ, ఉప్పరి విజయ్, అలీం, సదానంద్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం నూతన ఆర్డీఓగా కే.అనంత రెడ్డి



నవతెలంగాణ-తుర్కయాంజల్

ఇబ్రహీంపట్నం నూతన ఆర్డీఓ కే.అనంత రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సిద్దిపేట ఆర్డఓగా పనిచేసినట్టు ఆయన తెలిపారు. ప్రస్తుత ఆర్డీఓ వెంకటా చారి నూతన ఆర్డీఓకు బాధ్యతలను అప్పగించారు.ఈ సందర్భంగా నూతన ఆర్డీఓ మాట్లాడుతూ డివిజన్ లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ధరణి సమస్యలపై దష్టి సారించి పరిష్కార దిశగా కషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత పనులను పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ఆరు నెలలు ఎన్నికల పనులను పూర్తి చేస్తామని తెలిపారు. 58, 59 రెగ్యులరైజేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



నవతెలంగాణ -సంతోష్ నగర్

చంపాపేట్ డివిజన్ భారత్ గార్డెన్ వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ సష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ విక్రమ్ సింగ్, ఎస్ఐ సత్యనారాయణ హెచ్చరించారు. గురువారం వారు మాట్లాడుతూ ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ రద్దీకి ఇబ్బందులు కలిగిస్తున్న దుకాణదారులపై, గుడ్స్ ఆటోలపై కేసులను నమోదు చేసి జరిమానాలను విధించినట్టు తెలిపారు. రోడ్డుపైనే ఇరువైపులా వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సష్టిస్తున్నారని, అదే విధంగా పండ్ల బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్టయితే వాహన యజమానికి మోటర్ వెహికల్ యాక్ట్ 129 (2) రూ. 2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. 35 ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లను పట్టుకున్నారు. బాలురు తల్లిదండ్రులతో పాటు వారికి వాహనాలు ఇచ్చి యజమానులను కౌన్సిలింగ్ హాజరు కావాల్సి ఉంటుందని ఎస్ఐ చెప్పారు. ఆ తర్వాత న్యాయస్థానం ముందు హాజరై జరిమానా కూడా చెల్లించాలన్నారు. తల్లిదండ్రులు యజమానులు ఎట్టి పరిస్థితులలో మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. దాడులు కొనసాగిస్తామని చెప్పారు ట్రాఫిక్ పోలీస్ ఏ ఎస్ ఐ అలివేలు సిబ్బంది పాల్గొన్నారు

రోడ్లపై వాహనాలతో సర్కస్ ఫీట్లు చేస్తే జైలుకే



సీఐ జలంధర్ రెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం

రోడ్లపై యువకులు సర్కస్ ఫీట్లు చేస్తూ అజాగ్రత్తగా ద్విచక్రవాహనాలను నడిపితే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జలందర్ రెడ్డి హెచ్చరించారు. వనస్థలిపురం పరిధిలో ముగ్గురు బాలురు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు రోడ్లపై ద్విచక్రవాహనాలతో రాష్ డ్రైవింగ్, సింగల్ వీల్ డ్రైవింగ్, జిగ్ జ్యాగ్ డ్రైవింగ్, అధిక శబ్దం గల సైలెన్సర్ లు కలిగి ఉన్న ద్విచక్ర వాహనాలను సడన్ కట్ చేస్తూ నడుపుతూ తోటి వాహనాల దారులకు, ప్రజా శాంతికి భంగం కలిగే విధంగా వాహనాలను నడిపితే చట్టరీత్యా కఠినచర్యలు తప్పవన్నారు. ద్విచక్రవాహనాలను అజాగ్రతగా నడిపిన ముగ్గురు మైనర్‌లపైన కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనాలను నడిపే విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని లేదంటే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రాజకీయ పబ్బం గడుపుకుంటున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - మీర్ పేట్

తన రాజకీయ స్వార్థం కోసం మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజలను మభ్యపెట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆరోపించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లెల్లగూడ లలిత నగర్ చౌరస్తా నుండి మీర్ పేట్ మున్సిపల్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీతో వచ్చి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు నన్ను గెలిపిస్తే పన్నులు తగ్గిస్తాను అని మంత్రి సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చి గెలిచి.. నాలుగు సంవత్సరాలు దాటినా పరిష్కారం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు మార్లు స్థానిక ప్రజల స్థితిగతులపై విన్నవించడం జరిగిందని, పన్నుల భారం వేయమని మంత్రి హామీ ఇచ్చి తుంగలో తొక్కారని విమర్శించారు. కాలనీల సంక్షేమ సంఘాలను పిలుచుకొని పన్నుల తగ్గింపు చేస్తామని మాయ మాటలు చెప్పి మభ్య పెట్టారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగబద్ధంగా ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పోరాడుతుంటే పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడం భావ్యం కాదని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒకే గూటి పక్షులని అన్నారు. నాలుగు రోజుల్లో సమస్యలు పరిష్కారం చేయకపోతే కార్యాలయం ముందే నిరాహారదీక్ష చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మీర్ పేట్ కార్పొరేటర్లు చల్ల కవిత బాలరెడ్డి, సిద్దాల మౌనిక శ్రీశైలం, ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి, ఆవుల యాదయ్య, హైమద్ భామ్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎరకల వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి నిమ్మల వెంకటేష్ గౌడ్, పద్మశ్రీ, అరుణాదేవి, రవీందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కీసర యాదిరెడ్డి, మహిళా సీనియర్ నాయకురాలు గంగమ్మ, ఎరుకల ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మురళి గౌడ్, గిల్లా సుభాష్ రెడ్డి, ఐతరాజు భాస్కర్, పైళ్ల శేఖర్ రెడ్డి, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లోని ఎల్లారెడ్డి గూడ శిరిడీనగర్‌లో రూ.30లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజుతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడిడ్డి శంకుస్థాన చేశారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్ కుమార్, ఏఈ రోహిత్ కుమార్, స్థానిక కాలనీవాసులు రిజ్వాన్ ఖాన్, పాల సత్తయ్య, స్వామిగౌడ్, చెన్నారెడ్డి, వెంకట్రాంరెడ్డి, సత్తిరెడ్డి, మౌలాలి, వేణుగోపాల్ రాము యాదవ్, కుశాల్ ,సుకుమారి, గోవిందు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, గిల్బర్ట్, పవన్ సుశీల్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై నిరసన



నవతెలంగాణ-కాప్రా

24 గంటల విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్ నాయకులు సైనిపురి కాలనీలో ఉన్న విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ దిష్టిబొమ్మను ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు అవలంభిస్తుందని విమర్శిం చారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడుతు ందని తెలిపారు.

మున్సిపల్ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం



నవతెలంగాణ-జవహర్‌నగర్

మున్సిపల్ ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తానని మున్సిపల్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్ యాదవ్ అన్నారు. గురువారం టీఎన్జీవో భవన్ నాంపల్లిలో మున్సిపల్ ఉద్యోగుల రాష్ట్ర సంఘం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్‌కు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ నియామక పత్రం అందజేశారు. అనంతరం ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఉద్యోగుల సమస్య లపై నిరంతరం పోరాటం చేస్తానన్నారు. సమస్యలను ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు వివరించి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జగదీశ్వర్, ఎండీ సాబేర్ అలీ, సత్యనారాయణగౌడ్, వెంకటేశ్వర్లు, పర్వతాలు, శ్రీనివాస్ గౌడ్, వెంకట్, గోపాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి అమ్మవారికి చీర సమర్పించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

లాల్‌దర్వాజలో ఆది, సోమవారం జరిగే బోనాలు జాతర సందర్భంగా సింహ వాహిని మహంకాళి అమ్మవారికి మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక ప్రత్యేకంగా ఏర్పాటు చేయించిన పట్టు చీరను గురువారం ఆలయ అధికారులకు అందజేశారు. శుక్రవారం పూజరులు మహంకాళి అమ్మవారికి ఆ చీరను కట్టించునున్నారని కార్పొరేటర్ దీపిక పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి బీఎల్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ఓల్డ్ మీర్‌పేట్ శాంతినగర్‌కు చెందిన ఉదయ్‌కుమార్ బెయిన్ స్ట్రోక్‌తో మరణించాడు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి.. మృతుడి సోదరుడు క్రాంతికుమార్‌కు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బండారి లక్ష్మారెడ్డి అనేక సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జంపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రాకేశ్, రాజు, శ్యాం, కుందన్, దయానంద్, మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడలోని శివసాయి నగర్‌లో నిర్మిస్తున్న కమ్యూనిటీహాలు భవన నిర్మాణానికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఆర్థికసాయం అంద జేశారు. గురువారం స్పీకర్‌ను మినిస్టర్స్ క్వాటర్స్‌లో కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న బండారి లక్ష్మారెడ్డిని అభినంది ంచారు. కార్యక్ర మంలో చర్లపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్, శివసాయి నగర్ కాలనీ, నర్సింహులు, షాబాద్ దామోదర్ రెడ్డి, కాసుల రమేశ్ రావు, కృష్ణ పండ, సరికొండ రమేశ్, పురుషోత్తం, ధర్మన్నగారి సత్యనారాయణ రెడ్డి, రామచంద్ర రెడ్డి, కొండగళ్లఅశోక్ పాల్గొన్నారు.

సీపీఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలి

- కీసర మండల వైద్యాధికారి సరిత



నవతెలంగాణ-కీసర

సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కీసర మండల వైద్యధికారి డాక్టర్ సరిత అన్నారు. గురువారం కీసర మండల కేంద్రంలో మండల స్థాయిలో వివిధ డిపార్ట్‌మెంట్ సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. ఆకస్మాతుగా గుండెపోటుతో కుప్పకూలి స్పృహ కోల్పోయిన వ్యక్తులకు సీపీఆర్ చేస్తే ప్రాణాలను కాపాడవచ్చు అని వివరించారు. కార్యక్రమంలో అధికారులు, సూపర్వైజర్ సూర్యకాంత, ఏఎన్ఎం రాణీ పాల్గొన్నారు.

మొక్కలు నాటడమే కాదు..సంరక్షించాలి

- కార్పొరేటర్ సునిత శేఖర్ యాదవ్



నవతెలంగాణ -నేరేడ్‌మెట్

మొక్కలను నాటుదాం.. వాటిని సంరక్షిద్దామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం మౌలాలి డివిజన్ పరిధిలోని సుధానగర్‌లో నిర్వహించిన హరితహారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థుల తో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఖాళీ స్థలంలో విరివిగా మొక్కలను నాటాలన్నారు. నాటిన ప్రతి ఒక్క మొక్కనూ సంరక్షించాలని సూచించారు. నేడు నాటిన మొక్క రేపటి వృక్షాలుగా మారి స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకర వాతావరణానికి తోడ్పడుతుందన్నారు.

సీనియర్ పాత్రికేయుడు మూర్తికి సన్మానం



నవతెలంగాణ -నేరేడ్‌మెట్

R1.Darga chandraiah S/O.Late.Lingaiah, Age : 72 years,
R2.Darga Achaiah S/O.Late.Lingaiah, Age : 56 years,
R3.Darga YadaiahS/O.Late.Yenkaiah, Age 72 years, Occ : Govt Servant
R4. Rachamalla Nagaiah S/O. Late. Pentaiah, Aged : 69years
R5.Pedda Gandu Jangmma W/O. Late. Ramulu, Age : 74years
R6.Pothuganti Yenkaiah S/o.Laxamaiah Age:74years,
R7.Pothuganti Devaiah S/o.Laxmaiah, Age:69years,
R8.Pothuganti Raju S/o.P.Pentaiah, Age: 49years,
All.Respdts.No.1 to 8 are Occ:Agriculture, all R/o.Shamshabad village & Mandal. R.R. Dist.

Please take notice that the Petitioner/ Plaintiff has filed amendment Petition in the above suit, as per directions of the Hon'ble court through paper publication You are hereby Show cause notice to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the petition on the 4th day of August' 2023 at 10:30 O'clocks in the forenoon to answer the claim,
Take notice that in default of your appearance and file counter the above application shall be heard and determined on your absence
//BY THE ORDERS OF THE HON'BLE COURT//
P.SHANKER RAO PATIL ADVOCTE (HIGH COURT OF .T.S)
H.No.11-3-366/34/A7, Plot .No. 18. Madhuvan Residency, 1st Floor, Flat No.101, Srinivas nagar, Secunderabad - 61. Cell: 9391647089 Email:patiladvocate@rediffmail.com

---

IN THE COURT OF THE II ADDL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT : LB NAGAR
IA No 1243 OF 2022
IN
IA No 1244 OF 2022
IN
IA No 1245 OF 2022
IN
IA No 1191 OF 2019
IN
OS No. 944 OF 2013

Between:
Sri Karthik Kailah Agrawal
Rep by his GPA Sri Kailash Agrawal ....Petitioner/Plaintiff
AND
M/s KNR Projects
Rep by Sri K Narsing Rao & others ....Respondents/Defendants

To
1. Smt T Radha Devi W/o Late T Singa Rao Aged about 44 years, Occupation : Housewife
2. Kumari T Sai Prasanna D/o Late T Singa Rao Aged about 23 years, Occupation : Student (Both are R/o HNo 8-3-192/1/2/A Sai Baba Temple Lane, Vengal Rao Nagar Yellareddy guda, Hyderabad – 38)

NOTICE

The Petitioner has filed IA No 1243 of 2022 under Section 5 of Limitation Act to condone the delay of (1019) days delay in filing IA No 1244 of 2022 under Order XXII Rule 9 CPC to set aside the abatement and IA No 1245 of 2022 to bring you both as legal heirs of late T Singa Rao deceased Respondent No 3 as Respondent No 4 & 5 in the said IAs in OS No 264 of 2022 on the file of II Additional District Judge, Ranga Reddy District at LB Nagar. The Hon'ble Court directed to issue notice to you both in all the IAs and posted the matter to 28.07.2023 for your appearance & counter, if any. You are all required to attend the Hon'ble Court on 28.07.2023 on 10; 30 A.M, either in person or through your counsel, failing which the matter will be decided ex-parte in your absence.
//BY ORDERS OF THE COURT//
Sd/- xx
M/s Y SATYA KUMAR
RP SUNDEEP
ADVOCATES
SRI GAYATHRI MILAYAM 11-10-13, PCR Enclave, Rampally Ghatkesar Sub-Post – 501302 Medchal-Malkajgiri District,Telangana. Mobile No. 9966078748

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RAJENDRA NAGAR. AT : RAJENDRA NAGAR. O.S. NO. 94 OF 2023.

Between:
Rani Bai and others. ---- PLAINTIFFS.
Vs.
The Tahsildar, Gandipet Mandal and another. ---- DEFENDANTS.

NOTICE

To,
All Concerned. ---DEFENDANT No 2.

Sir/Madam,
Please take notice that the plaintiffs have filed suit for declaration to declare them for legal status of Smt. Laxmi Bai in O.S.No.94 of 2023 on the file of above Court and the same is posted to 10-8-2023 for appearance.
Incase anybody has got any objections, make it convenient to be present either yourself in person or through authorized agent before the above mentioned Court at 10.30 AM on 10-8-2023. Otherwise the matter will be decided in ex-parte.
(BY ORDER OF THE COURT)
Y.KONDAL REDDY
M. PENTA REDDY
Advocate
COUNSEL FOR PLAINTIFFS.
Flat No.309, My Home Mountview Apartments, Navodhaya Colony, Advocates. Srinagar Colony, Hyderabad.
Cell Nos.9848296495,9440496495.

IN THE COURT OF THE HON'BLE II ADDL.SENIOR CIVIL JUDGE : R.R.DISTRICT COURT : AT NTR NAGAR.
E.P.No. 85 OF 2017
IN
O.S.NO. 1154 OF 2010

Between:
M/s Margadarsi Chit Fund Limited .....Decree Holder
AND
Mr.P.Ganesh & Others .....**Judgment Debtors**

To,
Mr.G.Srinivas Goud, S/o. G.V.Goud, R/o. H.No.8-2-33, Mailardevpally, Rajendra Nagar, R.R.Dist.
.......JDR.No.4

TO WHOMSOEVER IT MAY BE CONCERN

In the above mentioned E.P., the below mentioned Immovable property is brought for Sale to realize the remaining Decree Debt of Rs.3,84,735/-. Auction is going to be held on the 11 Day of August 2023 at court premises at 10.30 A.M. Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which opened to one & all.

SCHEDULE OF PROPERTY BELONGING TO JDR No.4 Mr.G.SRINIVASGOUD REGISTERED VIDE SALE DEED.No.7292/2008, DT.26.12.2008.

All that the House bearing House bearing Municipal No.8-2-33, in Survey No.167 admeasuring 100.00 Sq.Yds or 83.6 Sq.Mtrs Situated at Milaredevpally Village, GHMC Rajendranagar Circle, R.R.Dist, Registered under the S.R.O: Rajendra Nagar, R.R.Dist and within the following boundaries:
NORTH: 15" Wide Road
SOUTH: H.No.8-2-32 of Venkatesh
EAST: H.NO.8-2-39
WEST: H.No.8-2-32 of Venkatesh
TThe terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said Court.
((BY ORDER OF THE COURT))
K.YADAGIRI RAO, ADVOCATE,
104, Aditya Towers, Vinayaka Nagar, Neredmet, Secunderabad.

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-V ADDITIONAL METROPOLITAN MAGISTRATE AT MALKAJGIRI MEDCHAL DISTRICT UPPAL AT : L.B.NAGAR.
I.A.No.2015 of 2019
IN
O.S.No. 1070 of 2022

Between:
1. I.Murali Manohar Rao, S/o. L.Krishna Rao aged about 59 years, Occ: Private R/o.1-7-145/13, Srinivasa Nagar Colony, Musheerabad, Hyderabad - 500 020. Telangana State. ....Petitioner/Plaintiff
AND
1) Bathula Narayana, S/o.Rajamallu age about 79 years, Occ: Agriculture R/o. Ankushapur Village, Ghatkesar Mandal, Ranga Reddy District.
2) Bathula Maheswar S/o. Shankaraiah, aged about 67 years, Occ: Agriculture, R/o.Ankushapur Village, Ghatkesar Mdl,Ranga Reddy District.
3) Bathula Naveen Kumar S/o. B.Ramchandraiah aged about 25 years, Occ: Business R/o.Ankushapur Village, Ghatkesar Mandal,R.R District.
4) Aurora Educational Society, Rep.By Its Chariman N.Raja Babu,S/o. N. Seethaiah, aged about 56 years,C/o 1-8-168/2/1,Chikkadpally,Hyd-500 020.
...Respondents/Defendants

Whereas the above named Petitioner/Plaintiff instituted the above I.A.2015 of 2019 in the above suit against the Respondents/Defendants R1 to R4 for Perpetual Injunction Under Sec 26, Order VII Rule 1 of CPC before the Hon'ble 1st Additional Junior Civil Judge-cum- V Additional Metropolitan Magistrate- at Malkajgiri Medchal District - Uppal At L.B.Nagar, but in spite sending notices by registered post as well as by Nazarat Respondents/Defendants R1 to R3 are failed to appear before the Hon'ble Court to answer the claim of the Petitioner/Plaintiff. Hence with the permission of Hon'ble Court we are issuing this public notice. Hence, You are hereby directed to appear before the court on 21-07-2023 at 10.30 a.m. personally to answer the claim of the petitioner/Plaintiff, failing which the case will be heard and decided in your absence in accordance with law.
//By order of the Court//
Vasa Madhu Sudhan-Advocate
H.No.1-7-145/13, Srinivasa Colony, Musheerabad, Hyderabad- 20, Cell: 9010444367

అంగరంగ వైభవంగా బోనాలు నిర్వహిస్తాం

కనకాల కట్ట మైసమ్మ ఆలయం కమిటీ



నవతెలంగాణ-అడిక్‌మెట్

కనకాల కట్టమైసమ్మ ఆలయంలో ఆషాడమాసం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో సాంబశివరావు, చైర్మెన్ గౌతమ్ కుమార్ తెలిపారు. ఆషాడం బోనాల ను పురస్కరించుకొని లోయర్ ట్యాంక్ రోడ్డు కనకాల కట్ట మైసమ్మ దేవాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఈవో సాంబశివరావు చైర్మన్ గౌతమ్ కుమారులు హాజరై మాట్లాడుతూ కనకాల కట్ట మైసమ్మ దేవాలయం అతి ప్రాచీనమైనదని, ఆషాడ మాసం లో జరుగు బోనాల ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. 16వ తేదీన బోనాలు 17వ తేదీన రంగం కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ ఉత్సవాలలో గంగ తెప్పోత్సవం, గావు కళ్యాణం తో పాటు పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి అన్నారు.

బోనాల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గోషామహల్ నియోజకవర్గంలోని మహంకాళి బోనాల జాతర వాల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న గన్ ఫౌండ్రీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా, గోషామహల్ మాజీ కార్పొరేటర్ ముఖేష్ సింగ్, బీఆర్ఎస్ నాయకులు సంతోష్ గుప్తా. దిలీప్ ఘణటే, ఆనంద్ కుమార్ గౌడ్, బిజిని శ్రీనివాస్, రమేష్ గుప్తా, సురేష్ ముదిరాజ్, ఏ.పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

- ఆర్వో ప్లాంటు 23వ వార్షికోత్సవ వేడుకల్లో ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆరోగ్య సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేం దర్ అన్నారు. ఆస్పత్రిలో భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి, హే ల్పే నీడి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి ఆర్వో ప్లాం టు 23వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాఆరోగ్య కోసం ముఖ్య మంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఎంతోమంది చికిత్సలు పొందు తున్న పేద, మధ్యతరగతి రోగు లకు, సహాయకులకు ఆస్పత్రి ప్రాంగణంలో ఉచిత ఆర్వో మంచి నీటిని బాస్ సంస్థ అందించడం అభినందనీయమన్నారు. ప్రతి రోజు వివిధ రాష్ట్రాలనుండి వచ్చే రోగులకు, వారి సహాయకులకు 15వేల లీటర్ల మంచి నీటిని ఉచితంగా సేవ చేస్తూ, ఆర్వో ప్లాం టునకు సహకరించిన దాతలను శాలువాతో సన్మానించి, మెమో ంటోస్ అందజేశారు. మంచినీటి సేవతో పాటు రోగులను తరలించేందుకు వీల్ చైర్స్, స్ట్రెచర్లను అందించడం అభినందనీ యం అన్నారు. ప్రభుత్వం రోగులకు మెరుగైన చికిత్స, సేవలు పెం పొందించడానికి నూతన భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు.బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రతి రోజు రోగులు, వారి సహా యకులకు 15వేల లీటర్ల ఉచిత మంచినీళ్ల పంపిణీ చేస్తున్నామన్నా రు. ఈ వేడుకలను బీఆర్ఎస్ గోశామహల్ ఇంచార్జి నంద్ కిషోర్ వ్యాస్ బిలాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్స్ శంకర్ యాదవ్, బాస్ ప్రతిని ధులు, ఆస్పత్రి వైద్యులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ బజార్ ఏసీపీ దేవేందర్, , ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి ఎం.రాకేష్, హెల్పీనీడి ప్రతినిధులు నర్సింగ్ రావు, విజేందర్ రెడ్డి, కె.రాజు, ఉస్మానియా ఆరెమ్మోలు డాక్టర్.శేషాద్రి, డాక్టర్.రఫీ, దేవర రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

'సీఎం కేసీఆర్ ఆదేశాలను అధికారులు అమలు చేయాలి'

- ఈనెల 15న ఓయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల మహాధర్నా



నవతెలంగాణ-ఓయు

రాష్ట్రవ్యాప్తంగా 12యూనివర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల రాక సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తమను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ. ఈనెల 15న, ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొపె.సర్ల జేఏసీ రాష్ట్ర నాయకులు తెలిపారు. గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట మహాధర్నా పోస్టర్స్ ఓయూ గణిత శాస్త్ర ప్రొపెసర్ కిషన్ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లతో కలిసి ఆవిష్కరించారు. అనం తరం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఏ పరశురాం, వర్కింగ్ చైర్మన్ డాక్టర్ డి. ధర్మ తేజ, కో చైర్మన్ డాక్టర్ రాందాస్ నాయక్ లు మాట్లా డుతూ గత ఎన్నో ఏళ్లుగా యూనివర్సిటీలలో బోధన, పరిశోధన, పరిపాలన విధుల్లో పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తూ తమను పట్టించుకోవడం లేదన్నారు. అందువల్ల వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకుని రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ ఈ మహా ధర్నా కార్యక్రమాన్ని తలపెట్టామని చెప్పారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా 12యూనివర్సి టీల నుంచి కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు హాజరవుతు న్నారన్నారు.ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ డి తిరు పతి, డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.విజయ్ కుమార్, డాక్టర్ పరమేశు, మోడెం రమేష్, తదితరుల పాల్గొన్నారు.

రాష్ట్ర పోలీస్ శాఖతో బ్యాంక్ ఆఫ్ బరోడా' అవగాహనా ఒప్పందం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భారతదేశంలోని అగ్రగామి ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా తెలంగాణ పోలీస్ శాఖ సిబ్బందికి "బరోడా పోలీస్ శాలరీ ప్యాకేజ్" అందించ డానికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖతో అవగాహన ఒప్ప ందం (ఎంఓయు) కుదుర్చుకున్నట్లు గురువారం బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రకటించింది. ఒప్పందంలో భాగంగా తెలం గాణ పోలీస్ శాఖ సిబ్బందికి ఉచిత సమగ్ర వ్యక్తిగత ప్ర మాద బీమా కవర్ (పిఏఐ) హెూదా రిటైల్ పై ప్రత్యేక ఆఫర్‌ను డెబిట్, క్రెడిట్ కార్డు సేవలతో పాటు అనేక ప్రత్యేక ప్రయోజనాలను బ్యాంక్ అందించనుంది. ఖాతాధారు ప్ర మాదవ శాత్తు మరణిస్తే రూ. 1.05 కోట్ల వరకు విధి నిర్వాహయేతర సమయంలో మరణిస్తే రూ.90 లక్షల వర కు శాశ్వత వైకల్యం రూ.60 లక్షల వరకు పాక్షిక వైకల్యం రూ.30 లక్షల వరకు వ్యక్తిగత ప్రమాద భీమ అందించ నుంది. తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంజన్ కుమార్ (ఐపీఎస్)తో అవగాహన ఒప్పం దం ఆమోదం పొందిన తర్వాత తెలంగాణ పోలీస్ శాఖ తరపున ఏడిజిపి సంక్షేమం, క్రీడలు, అభిలాష బిస్త్ (ఐపీఎస్), బ్యాంక్ ఆఫ్ బరోడా తరఫున జనరల్ మేనేజర్ జోనల్ హెడ్ హైదరాబాద్ రితేష్ కుమార్ మధ్య ఎంఓయు ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.

బధిరులు, వికలాంగులకు

ఆర్టీసీలో 4శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

- రిజర్వేషన్ ప్రకారం ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగాలను భర్తీ చేయాలి
- షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణ సముదాయాలు కేటాయించాలి
- డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ డిమాండ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్ఆర్టీసీ పరిధిలోని ప్రభుత్వ కాంటాక్ట్ ఉద్యోగాల్లో, పబ్లిక్ స్థలాలు పార్కింగ్ దుకాణ సముదా యంలో నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోవడం వలన వికలాంగులు చాలా నష్టపోతు న్నారని , అన్ని వర్గాల వారు ఉద్యోగం ఉపాధి పొందుతున్నారని, ఏ ఒక్క బధిర వికలాంగులకు ఉద్యోగం ఉపాధి కల్పించకపోవడం విడ్డూరంగా ఉందని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ తెలంగాణ స్టేట్ కమిటీ విమర్శించింది. ఈ మేరకు గురువారం వికలాంగుల చట్టం -2016 ప్రకారం ఆర్టీసీలో వికలాంగులకు సమాన అవకాశాల కోసం నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్డు లోని బస్సు భవన్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సంద ర్భంగా బధిరులు, వికలాంగులు సొసైటీ జెండాలు పట్టుకొని సైగలు చేసుకుంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ అధ్యక్ష , కార్యదర్శులు వల్లభనేని ప్రసాద్, వి భారతి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, మహమ్మద్ మున్నా బస్‌భవన్ లో ఆర్టీసీ ఎండి సజ్జనార్ కలిసి వినతి పత్రం అందజేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం అధ్యక్ష ,కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో బస్ స్టేషన్ పరిధిలో వేలాది షాపింగ్ కాంప్లెక్స్ దుకాణ సముదాయాలు ఉన్న ఏ ఒక్క బధిర వికలాంగులకు ఉద్యోగంతో పాటు సముదాయాలు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేసి ప్రభుత్వ కాంటాక్ట్ బధిర వికలాంగులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డేఫ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, మహమ్మద్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వండి!

-టీటీయూసీ నేతలు,కార్మికులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వాలని, అవకాశం ఇస్తే లక్ష మెజారిటీతో గెలిపించుకుంటామని టీటీయూసీ నేతలు తెలిపారు. టికెట్ ప్రకటించేదాకా మా పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని ఇప్పటికైనా వారికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాల్సిందేనని ముక్తకంఠంతో టీటీయూసీ నేతలు, కార్మిక సంఘల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా గులాబీ పార్టీలో ఒకరిగా ఉంటూ సీఎం కేసీఆర్కు నాటి నుంచి నేటిదాకా వెన్నంటి నిలుస్తున్న టీటీయూసీ వ్యవస్థాపక అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డికి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కచ్చి తంగా కేటాయించాలని కార్మిక నేతలు, కార్మికులు డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా టీటీయూసీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి నాను నాయక్ మాట్లాడుతూ.. తార్నాకలో తొలి జెండా ఎగురవేసి వేలాది మందితో ఆనాడే సభను నిర్వహించిన సమర్ధుడు శోబాన్ రెడ్డి అని గుర్తు చేశారు. సీనియర్ నాయకులు కుమార్ మాట్లాడుతూ.. ఎంతోమందికి పదవులు వచ్చినా శోభన్ రెడ్డి మాత్రం ఓపికతో పని చేసుకుంటూ వెళ్లారని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయ కులు ఎస్ఎన్ రెడ్డి, సుదర్శన్, మేకల సోమిరెడ్డి, అడాల శివ కుమార్,ఆటో యూనియన్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, టిటియుసి మహిళా నాయకులు మంజుల, విజయ డైరీ యూనియన్ నాయకులు, పలు జిల్లాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్ష పదవికి తులసి శ్రీనివాస్ రాజీనామా



నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడిగా తన పదవికి రాజీనామా చేసినట్లు తులసి శ్రీనివాస్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల సమాఖ్యకు పూర్తి సమయం కేటాయించ లేకపోవడం వల్ల బుధవారం తన రాజీ నామా లేఖను రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మకు పంపించినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత 9 సం.లుగా తనపై ఉంచిన బాధ్యతను శక్తి మేరకు నిర్వర్తించానని పేర్కొన్నారు. ఈనెల 9న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించిన బ్రాహ్మణ గర్జనలో బ్రాహ్మణుల డిమాండ్లను రాజకీయ పార్టీల దృష్టికి తీసుకురావడంలో సఫలీకృతం అయ్యినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

నిర్బంధాలతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరు



- ఓయూ వామపక్ష విద్యార్థి సంఘాలు

నవతెలంగాణ-ఓయు

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, ప్రయివేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులు దోపి డీ నియ ంత్రించాలని, ప్రభుత జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించి,మౌలిక సదుపా యాలు మెరుగుపరచాలని తదితర డిమాండ్స్‌తో (జూలై12, బుధవారం) వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వ ర్యంలో నిర్వహించిన విద్యా సంస్థ ల బంద్ నిర్వహించారు. ఈ బంద్‌ను పోలీసులు విద్యా ర్థులపై ప్రభుత్వ నిర్బంధాన్ని , ఖమ్మం జిల్లాలోని విద్యా ర్థి నాయకులపై కార్పొరేట్ విద్యాసంస్థలలోని ప్రైవే ట్ గుండాల దాడులను నిరసిస్తూ ఓయూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఓయు ఆర్ట్స్ కాలేజ్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎన్.సుమంత్, కె.స్వాతి (పీడీఎస్‌యూ),అంజి,రవి,శ్రీను(ఎస్.ఎఫ్.ఐ),సత్య, ఉదయ్ (ఏఐఎస్ఎఫ్),అఖిల్(పీడీఎస్‌యూ విజృంభణ)లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం సమస్యలకు నిలయాలుగా మారయనేది స్వయంగా ముఖ్యమంత్రి మనవడు హిమాన్షు చెబుతున్నాడు అంటే కేసీఆర్ ప్రభు త్వం ఎంత అసమర్థ పాలన చేస్తుందనేది తేటతెల్లం అయ్యి ందన్నారు. అకడమిక్ ఇయర్ ప్రారంభం అయ్యి నెలలు గడుస్తున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,స్కూల్ యూని ఫాం, జూనియర్ కళాశాలలోమధ్యాహ్న భోజనం వసతి కల్పించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి సమస్య లు పరిష్కరించాలనీ డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్య బద్ధం గా ఆందోళన చేస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయ కులపై హైదరాబాద్‌లో, వివిధ జిల్లాలో పోలీసులు అత్యు త్సాహం ప్రదర్శించి లాఠీఛార్జ్ చేశారని, అక్రమంగా అరెస్టు చేశారు అని అన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యల పరి ష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక ప్రకటించి, ఆచరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే రోజుల్లో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరిం చా రు. పీడీఎస్‌యూ,ఓయూనేతలురుక్మత్ పాషా పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

జెఎఫ్ఆర్ఓపీఎస్ హైదరాబాద్ జిల్లా కమిటీ

- 23న జరిగే రాష్ట్రస్థాయి ఐక్య సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- సిటీబ్యూరో

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిం చాలని జాయింట్ ఫోరం ఫర్ రెసో ్టరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (జెఎఫ్ ఆర్ఓపిఎస్) హైదరాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం నాంపల్లిలో 23న జరిగే రాష్ట్ర ఐక్య సదస్సు పోస్టర్ ను హైదరాబాద్ జిల్లా నాయ కులు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, టీ పీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, డిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు మల్లయ్య, వినోద్ కుమార్, టీఆర్టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షద్రక్ లతో పాటు నాయకులు సీతారామశాస్త్రి, విద్యావతి,రేణుక, అన్నపూర్ణ, కామేశ్వరి, సోమిరెడ్డి తదితరులు కలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 2004 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, దీని కోసం జరిగే పోరాటంలో జె ఎఫ్ ఆర్ ఓపీఎస్ అగ్రభాగాన ఉంటుందని తెలియజేశారు. జూలై 23వ తేదీన రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 33 జిల్లాల ఉద్యోగ, ఉపాధ్యాయులతో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రస్థాయి సదస్సు జరుగుతుందని దీనికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

'డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు..?

- టెట్ పరీక్షలు 45 రోజులలో పూర్తి చేయాలి
- ఆర్.కృష్ణయ్య డిమాండ్
- పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి




నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత 7 ఏండ్ల కాలం నుంచి డీఎస్సీ నోటిఫికేషన్ జాడ లేదని, డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడూ జారీ చేస్తారని రాజ్య సభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ మేరకు గురువారం తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో వందలాది మంది నిరుద్యోగులతో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ, టెట్ పరీక్షలు 45 రోజులలో పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సైఫాబాద్ లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాల యాన్ని ముట్టడించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో 44 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేసి విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు లేక విద్య ప్రమా ణాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, విద్యార్థులకు సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ తదితర 23 సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చదువులో వెనుకబడి పోతున్నారని, పాఠశాల విద్యా నిర్వీర్యమవు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టెట్ పరీక్షలు 45 రోజులలో పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీలు ఉన్న భర్తీ చేయకుండా ఇటు విద్యార్థుల భవిష్యత్ అటు నిరు ద్యోగుల జీవితాలతో ప్రభు త్వం చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాబోయే 45 రోజులలో టెట్ పరీక్షల నోటిఫికేషన్ జారీ చేసి 44 వేల టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, లేకపోతే ప్రగతి భవన్, సచివాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు భూపేష్ సాగర్, అనంతయ్య, సి.రాజేందర్, భాస్కర్, అనిల్, రామకృష్ణ పాల్గొన్నారు.



తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి నిర్వహించిన పూజా కార్యక్ర మంలో పా ల్గొన్న అంబర్ పేట ఎమ్మెల్యే కాలే రు వెంకటేష్, సీని య ర్ నాయకులు పులిజాల గేల్వెయ్య ఎర్రబోలు నరసిం హారెడ్డి, మిరియాల రవీందర్, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



ఆషాడ మాసం బోధనల సందర్భంగా బేల మాతేశ్వరి ముత్యాలమ్మ దేవాలయంలో గురువారం అమ్మవారికి లక్ష పుష్పాలతో లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ అధ్యక్షుడు పటేల్ సదానంద యాదవ్. పొట్టేల్ రాము యాదవ్. హెూటల్ శ్రీనివాస్ యాదవ్. పొటెల్ కృష్ణ యాదవ్ లా ఆధ్వర్యంలో జరిగింది.

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

ప్లాట్ ఫామ్ 65లో రైల్వే ఫీస్ట్



నవతెలంగాణ-బంజారాహిల్స్

భారతీయ రైల్వే సిబ్బందికి తన వంతు బాధ్యతగా18శాతం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించిన ప్లాట్ ఫామ్ 65 రేల్వేఫీస్ట్ తెలిపింది. భారతదేశంలోని అతిపెద్ద టాయ్-ట్రైన్-నేపథ్య రెస్టారెంట్ అయిన ప్లాట్‌ఫామ్ 65,అంకిత భావంతో పనిచేసే బారతీయ రైల్వే ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా 18 శాతం ప్రత్యేక తగ్గింపును గురువారం ప్రకటించింది. మేనేజింగ్ డైరెక్టర్, వ్యవస్థాపకులు సద్గుణ్ పథ కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే ఉద్యోగుల కోసం ప్రత్యేక తగ్గింపు గురించి మరింత సమాచారం కోసం, ఈ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

బోనాల ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ - అడిక్ మెట్

ఆషాడ మాసం బోనాల పండుగ జాతర ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేయాలని గాంధీ నగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ సూచించారు. గాంధీనగర్ డివిజన్ పరిధిలోని దేవాలయాల వద్ద జిహెచ్ఎంసి ద్వారా నిర్వహిస్తున్న జాతర ఏర్పాటు పనులను కార్పొరేటర్ పర్యవేక్షిం చారు. మాట్లాడుతూ. ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ దీపాల అలంకరణ దేవాలయాల వద్ద గుంతలు లేకుండా రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్, రఘు యాదవ్, సత్యేందర్,సాయి కుమార్ ,ఆనంద్ రావు, బస్తి వాసులు, చెన్నయ్య,శివ,సాయి వెంకట్, వసంత, భవాని,చెంద్ర కల,లక్ష్మీ భాయ్, ఎలక్ట్రికల్ సిబ్బంది, రాజు, నాయక్ వారి బృందం పాల్గొన్నారు.

భోలక్‌పూర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని భోలక్ పూర్ డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ అధ్యక్షులు వై శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరిమా మసీదు నుండి అంజుమన్ పాఠశాల వరకు నిర్మిస్తున్న వీడిసిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ మహమ్మద్ గౌసుద్దీన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోలక్పూర్ డివిజన్లో గత 30 సంవత్సరాలుగా డ్రైనేజీ వ్యవస్థ,రోడ్ల నిర్మాణం అభివృద్ధికి నోచుకోలేదని వీర్య కాలింగ్ కంగా పెండింగ్లో ఉన్న సమస్యలన్నీటిని యుద్ధ ప్రాతిపదికతను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత కాంగ్రెస్ హయాంలో బోలక్ పూర్ డివిజన్‌కు నిధులు విడుదల అయ్యాయి తప్ప అభివృద్ధి పనులు జరగలేదని విమర్శించారు. డివిజన్ నాయ కులు కే.ఎం.సాయి, శంకర్ గౌడ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ వ్యవస్థ పై దృష్టి సారించండి

దూసరి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

డ్రయినేజీ వ్యవస్థ పై అధికారులు దృష్టి సారించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం గోల్నాక డివిజన్ పరిధిలోని ఆక్వా హెూటల్ సమీపంలో గత కొన్ని రోజులుగా డ్రయినేజీ సమస్య నెలకొన్నది అని దానివలన ప్రజలకు ఇబ్బ ందులు పడుతున్నారని గుంతలు గుంతలుగా ఉన్నటువంటి రోడ్డుని తొలగించి సమస్య పరిష్కారానికి సీసీ రోడ్డు వేయాలని అధికారులకు సూచించారు.

బోనాల ఉత్సవాలకు ఆహ్వానం



ఈనెల 16 న బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలో బతుకమ్మ కుంటలో మైసమ్మ ఆలయంలో నిర్వహించే బోనాల వేడుకలకు రావాలని ఆహ్వానం పత్రికను అంద జేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల శివకుమార్, బాగ్ అంబర్ పేట బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చంద్ర మోహన్ సీనియర్ నాయకులు కొట్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సాధారణంగా ఆరోగ్యపరిస్థితి తెలుసుకోడానికి రక్త పరీక్షలు, ఈ.సి.జీ లు, బయాప్సిలు చేస్తుంటారు. అయితే ఇంజక్షన్ అంటేనే భయపడే వారు చాలా మంది ఉంటారు. అంతే కాకుండా వైద్య పరీక్షలకు, రిపోర్టులకు ఎంతో సమయం వెచ్చించాలి. అంత సమయం కేటాయించలేక కొందరు, భయపడి కొందరు పరీక్షలు చేయించుకోరు. దాంతో చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నారు. కొన్నిసార్లు అనారోగ్యాన్ని గుర్తించడంలో ఆలస్యమై ప్రాణాలను కూడా కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదని అనారోగ్యాన్ని ముందుగానే కనిపెట్టే పరికరం కనిపెట్టింది చాడా గాయత్రి. అదే 'ఆర్కా హెల్త్ కేర్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ థర్మల్ కెమెరా స్క్రీనింగ్'. నిమిషాల్లో అనారోగ్య సమస్యను పసిగట్టే ఆ పరికరం గురించి, అసలు ఇలాంటి ఓ పరికరాన్ని కనిపెట్టాలనే ఆలోచన ఆమెకు ఎలా వచ్చిందో తెలుసుకుందాం...





అనారోగ్యాన్ని ముందే కనిపెడుతుంది

గాయత్రి స్వస్థలం గుంటూరు జిల్లా, తాడికొండ. అమ్మ నిర్మలాదేవి, నాన్న బ్రహ్మచారి. ఇద్దరూ ఉపాధ్యాయులుగా పని చేశారు. ఈమెకు ఓ చెల్లి, పేరు అనూహ్య. వృత్తిరీత్యా ఈవిడ వైద్యురాలు. గాయత్రి పదవ తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు. బి.టెక్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కాకినాడలోని జె.ఎన్.టి.యులో చదివారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్ళి ఎం.బి.ఎ చేస్తూనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశారు. అమెరికా, సింగపూర్‌లలో ఉద్యోగం చేసిన గాయత్రి 2014లో భారతదేశం తిరిగి వచ్చి 'డిజిటల్ మార్కెటింగ్ స్టార్టప్ కంపెనీ' ప్రారంభించారు. అది చాలా బాగా కొనసాగింది. అప్పుడే డేటా ఎనాలసిస్ పైన వచ్చిన ఓ పుస్తకాన్ని నారా లోకేష్ చదివారు. అది రాసిన ఐదుగురిలో గాయత్రి ఒకరు. లోకేష్ సిఫారసుతో చంద్రబాబు నాయుడు నుండి కబురు వచ్చింది గాయత్రికి.

2014 ఎలక్షన్ సమయంలో సోషల్ మీడియా ద్వారా ప్రచారానికి డేటా ఎనలిస్ట్‌గా పనిచేసారు. అంతే కాకుండా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వం తరపున గాయత్రికి ఓ.ఎస్.డిగా (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ)గా బాధ్యతలు ఇచ్చారు. 2018లో తాను స్టార్ట్ చేసిన డిజిటల్ మార్కెటింగ్ స్టార్టప్ కంపెనీని ఒకరు కొనుక్కున్నారు. వెంటనే 2019లో 'ఆర్కా హెల్త్ కేర్ రీసెర్చ్ అండి టెక్నాలజీ' సంస్థకు శ్రీకారం చుట్టారు.

వి హబ్ ప్రోత్సాహం

'వి హబ్ నాలాంటి నూతన ఆవిష్కరణలను చేసే మహిళలకు ఎంతో ప్రోత్సహం ఇచ్చి సహాయ సహకారాలు అందిస్తున్నది. అవి ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఆర్థికంగా కూడా సహాయ సహకారాలు అందిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బయో ఏషియా ఎగ్జిబిషన్‌లో కూడా ఆర్కా రీసెర్చ్ థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు వందల మందికి చేయగలిగాం' అంటూ ఆర్కా రీసెర్చ్ సి.ఈ.ఓ గాయత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

తండ్రి మరణంతో...

2018లో గాయత్రి తండ్రి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి 10 రోజులు మృత్యువుతో పోరాడి చనిపోయారు. ఆ సంఘటనను ఆమె జీర్ణించుకోలేకపోయారు. తండ్రికి మధుమేహం ఉంది. దాని సైడ్ ఎఫెక్ట్ వల్లే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందన్నారు డాక్టర్లు. గాయత్రి చెల్లి అప్పటికే వైద్యురాలిగా వున్నారు. అయినా తండ్రిని కాపాడుకోలేక పోయామని బాధపడ్డారు. తండ్రి ఆరోగ్య పరిస్థితి ముందే తెలిస్తే పోయేవారు కాదని, ఇలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదని భావించారు. ఆ బాధతో అనారోగ్యాన్ని ముందే కనిపెట్టే పరికరాన్ని రూపొందించాలని సంకల్పించారు. దాని ఫలితమే ఆర్కా రీసెర్చ్ స్థాపన. వారి థర్మల్ కెమెరా ద్వారా మధుమేహం, హృద్రోగ సమస్యలు, బి.పి, కొలెస్ట్రాల్ లాంటివి ముందే తెలుసుకుంటారు. అదే సమయంలో ఈ కెమెరా గురించి చెన్నై ఎస్.ఆర్.ఎం. కాలేజీకి చెందిన బయో మెడికల్ ఇంజనీర్, శాస్త్రవేత్త డా.జయంతి రాసిన జర్నల్ చదివారు గాయత్రి. వెంటనే తన చెల్లెలు డా.అనూహ్యతో పాటు వెళ్ళి ఆమెను సంప్రదించారు. ఆ ముగ్గురు కలిసి అందుబాటులో ఉన్న సాంకేతికతతో పరిశోధన చేశారు. గాయత్రికున్న డేటా ఎనలిస్ట్ అనుభవం, సెన్సార్, సిగ్నల్ అనాలసిస్‌పై వారికున్న పరిజ్ఞానం ఈ ఆవిష్కరణకు ఎంతగానో తోడ్పడింది. దాదాపు ఏడాది కాలం పరిశోధనలు జరిపి 2019లో 'ఆర్కా హెల్త్ రీసెర్చ్' ప్రారంభించారు.

పనితీరు, ప్రయోగాలు

ఈ థర్మల్ కెమెరాకు 'ఐరా' (ఇంటెలిజెంట్ హెల్త్ రిస్క్ అసిస్మెంట్)సాఫ్ట్‌వేర్‌ని ఇనిస్టాల్ చేశారు. మొదట 200 మందికి రక్త పరీక్షలు, అల్ట్రాసౌండ్ పరీక్షలు చేయించి థర్మల్ కెమెరాతో పరీక్షించారు. ఆ పరిశోధన విజయవంతం అయింది. థర్మల్ కెమెరా ముందు ముఖాన్ని ఓ నిముషం పాటు ఉంచితే చాలు ఆ కెమెరా వీడియో తీస్తుంది. ఆ వీడియోని కంప్యూటర్‌కి కనెక్ట్ చేసి ఐరా సాఫ్ట్‌వేర్ ద్వారా కేవలం ఐదు నిముషాల్లో ఫలితాలు చెపుతారు. ఆ వ్యక్తికి మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్, హృద్రోగ సమస్యలు 5 నుండి 7 ఏండ్ల వ్యవధిలో వచ్చే సూచనలు ఉన్నాయా లేదా అని గుర్తించి తెలియచేస్తుంది. ఈ టెక్నాలజీ ద్వారా థర్మల్ కెమెరా ఒక సెకనుకు 30 చొప్పున, ఒక నిముషానికి 1800 ఫొటోలు తీస్తుంది. వీటి ద్వారా నుదురుపైన మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే నరాలు, వాటిలో రక్తప్రసరణ వేగం లాంటి వాటిని సిగ్నల్స్ ద్వారా పరిశీలన చేసి ముందుగానే అనారోగ్య సమస్యలను, ప్రమాదాలను కనిపెట్టి నివారించవచ్చు.



ఆర్కా రీసెర్చ్ పొందిన అవార్డులు

గాయత్రి చేసిన ఈ కొత్త ఆవిష్కరణకు 'కామన్ వెల్త్ డిజిటల్ అవార్డ్', 'బెస్ట్ హెల్త్ కేర్ స్టార్టప్ అవార్డ్', 'సమ్మెన్ టోర్ ప్రో వారి నుండి టైమ్స్ టూ లీప్ అవార్డ్', 'వెస్టర్న్ డిజిటల్ అవార్డ్', బ్రాండ్ ఇండియా నుండి గ్లోబల్ విమెన్ లీడర్షిప్ సెర్టిఫికెట్ లాంటివి ఎన్నో పొందారు.

ఐదు వేల మందికి పరీక్షలు

థర్మల్ స్క్రీనింగ్ టెక్నాలజీ సహాయంతో హెల్త్ చెకప్ కోసం రక్త పరీక్షలు, బయాప్సి, ఈ.సి.జి అంటూ చేసే రకరకాల పరీక్షలు తగ్గించుకోవచ్చు. ఇప్పటి వరకు 5000 మందికి ఈ థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. 91 శాతం మందికి కచ్చితమైన ఫలితాలు వచ్చాయని గాయత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్‌తో పాటు మరికొన్ని సెంటర్లలో వీరి థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు అతి తక్కువ ధరలతో 100రూ. నుంచి 150 రూపాయలకు అందిస్తున్నారు. తన తండ్రిలా ఎవరూ ప్రాణాలు పోగొట్టుకోవద్దని భావించి ఎన్నో వ్యయ ప్రయాసాలతో పరిశోధనలు చేసి థర్మల్ స్క్రీనింగ్ ఆవిష్కరించిన గాయత్రి మరిన్ని నూతన ఆవిష్కరణలు చేయాలని కోరుకుందాం...

- లేళ్ళపల్లి శ్రీదేవిరమేష్, 9445360139

ఐరా సాఫ్ట్‌వేర్‌కి గుర్తింపు

ఆర్కా రీసెర్చ్ వారి 'ఐరా' సాఫ్ట్‌వేర్‌కి 5 పేటెంట్స్ వచ్చాయి. అంతే కాదు మహారాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఒక పైలెట్ ప్రాజెక్ట్ ప్రోగ్రాం చేశారు. ప్రస్తుతం ఏ.ఐ. సైంటిస్ట్ సమీర్‌తో కలిసి ఇండియాలోని హైదరాబాద్, ముంబై, బెంగుళూరుల్లోని వేల సంఖ్యలో హాస్పిటల్స్, డయోగ్నస్టిక్ సెంటర్లలో, జిమ్ సెంటర్‌లలో ఈ రకమైన థర్మల్ కెమెరా స్క్రీనింగ్‌తో పరీక్ష చేసే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. త్వరలో విదేశాలకు ఈ థర్మల్ స్క్రీనింగ్ సౌకర్యాన్ని అందించబోతున్నారు. అన్నట్టు వీరి ప్రయోగం ప్రపంచంలోనే మొట్టమొదటిది. అలాంటి ప్రయోగం మన తెలుగు వారు చేయడం తెలుగువారికి, భారతదేశానికే గర్వకారణం.

పోషకాల కివి



ఒకప్పుడు పండ్లు అంటే కాలాలను బట్టి అందుబాటులో ఉండేవి. టెక్నాలజీ పెరిగిన తర్వాత కాలాలతో సంబంధం లేకుండా పండ్లు విరివిగా అందుబాటులో ఉంటున్నాయి. సీజన్‌కు కొంచెం అటు ఇటుగా ఈ మధ్య కివి కూడా అందుబాటులో ఉంటోంది. ఇందులో అనేక పోషకాలున్నాయి. అనేక రకాల అనారోగ్య సమస్యలు దరి చేరకుండా చేస్తుంది కూడా. ఇందులో ఉండే పోషకాలేంటో చూద్దాం..

- మన శరీరంలో ఉండే అనవసరపు టాక్సిన్‌లని అరికట్టాలంటే కివి పండును ఆహారంలో భాగంగా చేసుకోవడం మంచిది.
- కివిలో ఉండే పొటాషియంతో గుండె సమస్యలు దూరమవుతాయి. రోజుకి నాలుగు మిల్లీగ్రాముల పొటాషియం తీసుకునేవారు.. హృద్రోగ సమస్యల బారినపడే అవకాశం చాలా తక్కువని నిపుణులు చెబుతున్నారు.
- అధిక రక్తపోటుతో బాధపడే వారు.. కివి పండుని ఆహారంలో భాగంగా తీసుకుంటే ఎంతో మంచిది.
- ఇందులో వుండే యాక్టినిడిన్ ఎంజైమ్ జీర్ణాశయాన్ని ఉత్తేజపరుస్తుంది. అలాగే ఆహారాన్ని బాగా అరిగేలా చేస్తుంది.
- కివిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన కంటి టిష్యూలు, కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.
- ఇందులోని విటమిన్ కె, కాల్షియమ్‌లు వివిధ రకాల ఎముక సమస్యలు అదుపు చేయ గలుగుతాయి.
- వేరే పండ్లతో పోల్చితే గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ స్థాయిలో ఉండడం వల్ల షుగర్ ఉన్నవారు కూడా దీన్ని తీసుకోవచ్చు.
- ఇందులో వుండే విటమిన్ సి శరీరంలో చర్మాన్ని ఇబ్బంది పెట్టె సెల్స్‌తో పోరాడుతుంది.
- ఈ పండులోని తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, హై ఫైబర్ కంటెంట్ మొదలైనవి మన శరీరంలో కొవ్వుని పేరుకు పోకుండా చేస్తాయి. దాంతో బరువు నియంత్రణలో వుంటుంది.

చంద్రయాన్ కౌంట్‌డౌన్ షురూ..

సూళ్లూరుపేట (తిరుపతి) : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చంద్రయాన్-3 ప్రయోగానికి రంగం సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో ఈ ప్రయోగానికి గురువారం మధ్యాహ్నం 1.05 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ కౌంట్‌డౌన్ దాదాపు 25 గంటల పాటు సాగనుంది. శుక్రవారం మధ్యాహ్నం 2:35:13 గంటలకు రెండో ప్రయోగ వేదిక నుంచి ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది.తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరిని ఇస్రో చైర్మెన్ సోమనాథ్ గురువారం ఉదయం దర్శించి పూజలు చేశారు. శ్రీహరికోట నుంచి గురువారం జరిగే చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ పూజలు చేశారు. ఈ సందర్భముగా సోమనాథ్ మీడియాతో మాట్లాడుతూ చంద్రయాన్ -3 ప్రయోగం నిర్ణయించిన సమయానికి జరుగుతుందని తెలిపారు. ప్రయోగం అనంతరం 40రోజులు చంద్రయాన్-3 ప్రయాణం చేస్తుందనీ, ఆగస్టు 23 తరువాత చంద్రయాన్-3 చంద్రుని పైకి దిగుతుందని తెలిపారు. చంద్రయాన్-3 ప్రయోగం అన్ని విధాలుగా విజయవంతమవుతుందని ఇస్రో మాజీ చైర్మెన్ జి మాధవన్ నాయర్ ఆశాభావం వ్యక్తంచేశారు. చంద్రుడి ఉపరితలంపై ఇస్రో ప్లాన్ చేసిన సాఫ్ట్ ల్యాండింగ్ సంక్లిష్టమైందని తెలిపారు. ఆయన జాతీయ మీడియా సంస్థతో గురువారం మాట్లాడారు. మిషన్ ఇస్రోకు ఓ మైలురాయి అనీ, నాలుగేండ్ల కిందట చంద్రయాన్-2 సాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో ఎదురైన సమస్యలు, సవాళ్లను దృష్టిలో పెట్టుకొని ఈసారి వ్యవస్థను పటిష్టం చేసిందన్నారు.

చంద్రయాన్-3 ద్వారా కొత్త విషయాలు

- శాస్త్రవేత్త రామకృష్ణ
- బ్రోచర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - బంజారాహిల్స్

చంద్రయాన్-3 ద్వారా చంద్రుడిపై నూతన పరిశోధనలు నిర్వహిస్తారని, ప్రపంచానికి కొత్త విషయాలు చెబుతామని ఇస్రో రిటైర్డ్ సీనియర్ శాస్త్రవేత్త రామకృష్ణ అన్నారు. చంద్రయాన్-3 లాంచ్ నేపథ్యంలో హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం బ్రోచర్లను ఆవిష్కరించారు. ప్లానిటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎన్.శ్రీరఘునందన్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తన 38 సంవత్సరాల సర్వీసులో ఇస్రో అనేక పరిశోధనలు జరిపి విజయవంతమైన ప్రయోగాలు చేసిందన్నారు. భూమిపై మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారిన క్రమంలో చంద్రాయన్-3 ద్వారా చంద్రునిపై నివాసం తదితర అంశాలపై పరిశోధనలు జరుగుతాయని తెలిపారు. చంద్రునిపై దక్షిణ ధ్రువంలోకి ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నామని, రోవర్ ద్వారా అనేక విషయాలను వెలుగులోకి తీసుకొస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఓయూ జియో ఫిజిక్స్ రిటైర్డ్ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ జి.రాందాస్, ఓయూ కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర్‌రావు, సెంటర్ ఫర్ స్పేస్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యూసీసీకి మేం వ్యతిరేకం

న్యూఢిల్లీ : తమిళనాడులోని అధికార డీఎంకే వివాదాస్పద ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని వ్యతిరేకించింది. ఒకే రకమైన వ్యక్తిగత చట్టం మత స్వేచ్ఛను, సమాఖ్యను బలహీనపరుస్తుందని ఆరోపించింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో యూసీసీ బిల్లును తీసుకురావటానికి కేంద్రంలోని మోడీ సర్కారు చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 22వ లా కమిషన్ దేశ పౌరులు, మత సంస్థల నుంచి అభిప్రాయాలను తీసుకుంటున్నది. ఇందులో భాగంగా డీఎంకే యూసీసీని వ్యతిరేకిస్తున్నది. రాజ్యాంగ చెల్లుబాటుకు, మత సామరస్యానికి విఘాతం కలిగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. యూసీసీని అమలు చేసే ఏ ప్రతిపాదనకైనా డీఎంకే తీవ్ర వ్యతిరేకతను నమోదు చేసింది. 22వ లా కమిషన్ ఆఫ్ ఇండియాకు వివరణాత్మక సమర్పణలో డీఎంకే యూసీసీపై ఆందోళనను వ్యక్తం చేసింది. యూసీసీని అమలు చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 29కి "అన్యాయమైన ఆక్రమణ" అని డీఎంకే వాదించింది. డీఎంకే ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ లా కమిషన్‌కు తమ అభిప్రాయాన్ని అందజేశారు. యూసీసీ అమలుకు వ్యతిరేకంగా 2018 ఆగస్టులో 21వ లా కమిషన్ వ్యక్తం చేసిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

విద్యుత్ సంక్షోభానికి బీఆర్ఎస్ సర్కారే కారణం

(మొదటిపేజీ తరువాయి)

ఫామ్‌హౌస్‌లు, భూములున్న ప్రాంతాల్లో 10 నుంచి 12 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా జరుగుతున్నదని తెలిపారు. ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్‌తో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఆ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందేనని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా కూడా 12 గంటలకు మించి ఉచిత విద్యుత్ సరఫరా కానప్పుడు..రూ.16 వేల కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు.

విద్యుత్ కేటాయింపుల్లో సగం దోపిడీ

సీఎం కేసీఆర్ ఉచిత విద్యుత్ పేరుతో ఆ బడ్జెట్ కింద కేటాయించిన నిధుల్లో సగం అంటే ఏడాదికి రూ. 8వేల కోట్లు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. 24 గంటల విద్యుత్ పేరుతోఆయన ఈ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. ఎక్కడా లేని ధరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు చేస్తోందని వివరించారు. కేంద్రం చెప్పినా వినకుండా అధిక రేటుకు విద్యుత్ కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని అప్పట్లో కేసీఆర్ గొప్పగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రూ. 2.60 పైసలకే విద్యుత్ సరఫరా చేస్తామనీ, ప్లాంట్ల నిర్మాణాన్ని విరమించుకోవాలంటూ అప్పటి కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి పీయూష్ గోయెల్ చెప్పినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ఏ ప్లస్ గ్రేడ్ ఉన్న డిస్కంలు... కేసీఆర్ పాలనలో సీ మైనస్‌కు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.తమ ప్రభుత్వం హయాంలో మొదటి పది స్థానాల్లో ఉన్న డిస్కంలు...కేసీఆర్ హయాంలో చివరి పది స్థానానికి పడిపోయాయని తెలిపారు.

24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతాం

రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ విషయంలో కాంగ్రెస్‌కు ఎలాంటి శశభిషలు లేవని రేవంత్ ఈ సందర్భంగా చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆ విషయాన్ని సెప్టెంబర్ 17న ప్రకటిస్తామన్నారు.

పవర్ ప్లాంట్ల విషయంలో కేసీఆర్ రూ. 45వేల కోట్లకు టెండర్లు ఇచ్చి అందులో అవినీతికి పాల్పడ్డారనీ, దోపిడీ చేసి ప్రజలను మోసంచేస్తున్నారని తెలిపారు. అందువల్ల ఆయా టెండర్లను రద్దు చేస్తామన్నారు. అన్ని సబ్‌స్టేషన్ల లాక్ బుక్కులను సరెండర్ చేయాల్సిందిగా అధికారులు ఆదేశాలు ఇచ్చారు. 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సవాల్‌ను స్వీకరించాలంటూ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావును కోరారు. అసలు విషయం బయటపడుతుందనే భయంతోనే బీఆర్ఎస్ నిరసనల డ్రామాలు ఆడుతున్నదని విమర్శించారు. 'కరీంనగర్ చౌరస్తాలో గుమ్మికింద పందికొక్కు నన్ను ఉరి తీస్తా అని మాట్లాడుతుండు.తాను చంద్రబాబు శిష్యుడినంటున్నారు. మరి కేసీఆర్ ఎక్కడి నుంచి వచ్చారు. చంద్రబాబు దగ్గర చెప్పులు మోసిన మీరు నా గురించి మాట్లాడుతారా?' అని ఎద్దేవా చేశారు. 27.50 లక్షల మోటార్లకు రాష్ట్ర ప్రభుత్వం మీటర్లు బిగించబోతుందనీ, ఇది నిజం కాదని చెప్పడానికి బీఆర్ఎస్ నేతల్లో ఎవరొస్తారో చెప్పాలంటూ సవాల్ విసిరారు. తెలంగాణకు 53శాతం, ఏపీకి 47 శాతం విద్యుత్ వాటా కాంగ్రెస్ చొరవేనన్నారు. లేకుంటే అప్పటి సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి చెప్పినట్టు తెలంగాణరాష్ట్రంలో చీకట్లు కమ్ముకునేవన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా వినియోగం ఆధారంగా విద్యుత్ కేటాయించేందుకు అప్పటి కేంద్ర మంత్రి సూదిని జైపాల్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతలు కృషిచేశారని గుర్తు చేశారు.

బీఆర్ఎస్‌కు కాంగ్రెస్సే ప్రత్యర్థి అనేది తేలిపోయింది

బీఆర్ఎస్ బుధవారం చేపట్టిన నిరసనలతో ఆ పార్టీకి కాంగ్రెస్సే ప్రత్యర్థి అని తేలిపోయిందని రేవంత్ అన్నారు. 104 మంది బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో 80 శాతం ఎమ్మెల్యేలు ఓడిపోతారని సర్వే రిపోర్టులో తేలిందని వివరించారు. సీఎం కేసీఆర్ కూడా గజ్వేల్‌లో ఓడిపోతారని సర్వేల్లో తేలిందని చెప్పారు. అందుకే కేసీఆర్ పక్క నియోజకవర్గాలను వెతుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో ఇప్పుడున్న సిట్టింగ్‌లకే టికెట్లు ఇస్తానని కేసీఆర్ ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఉచిత కరెంట్ ఇవ్వడం కుదరదని తెలుగుదేశంతో చెప్పించిన వ్యక్తి చంద్రశేఖర్‌రావు, ఆనాడు విద్యుత్ ఉద్యమ సందర్భంగా బషీర్‌బాగ్‌లో రైతులను చంపిన పాపం ముమ్మాటికీ కేసీఆర్‌దేనన్నారు. ఊర్లో పెళ్లికి కుక్కల సందడిలాగా పుట్టలో పడుకున్న పాములు బయటకి వచ్చి తనను నిందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అమెరికాలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో కొందరు నిపుణులు తెలంగాణ ప్రభుత్వ పాలసీలపై ప్రశ్నలు సంధించారని... కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు తాను క్లియర్‌గా వివరించినట్టు తెలిపారు. తాను చెప్పిన సమాధానంలో కొంత భాగాన్ని కట్ చేసి ప్రచారం చేశారని ఆరోపించారు. ఐటీ మంత్రి అతి తెలివి ప్రదర్శించి చిల్లర వ్యవహారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.'సొంతంగా వ్యవసాయం చేసిన వ్యక్తిని. వ్యవసాయం గురించి పూర్తిగా తనకు తెలుసు. దుక్కి దున్నిన వాడిని. కేటీఆర్ లాగా అమెరికాలో బాత్‌రూంలు కడగలేదు.నేను పాస్‌పోర్ట్ బ్రోకర్ కొడుకుని కాదు.నేను దళారీ కొడుకును కాను' అని స్పష్టం చేశారు. తెలుగుదేశం హయంలో జరిగిన బషీర్‌బాగ్ కాల్పుల సమయంలో కేసీఆర్ ఆ పార్టీలో కీలకంగా ఉన్నారని గుర్తు చేశారు.



పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని వివరించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వారి సమస్యలను పరిష్కరించాలంటూ అధికారులకు సమ్మె నోటీసును ఇచ్చారని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శిం చారు. దీంతో జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల ఆరు నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తున్నారని తెలిపారు. పారిశుద్ధ్య పనులన్నీ నిలిచిపోయి గ్రామాలు చెత్తా, చెదారం, దుర్గంధంతో కంపుకొడుతున్నాయని పేర్కొన్నారు. వర్షాకాలం కాబట్టి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని వివరించారు. గత్యంతరం లేక స్వయంగా సర్పంచ్‌లే చెత్త సేకరణ లాంటి పనులు చేసే దుస్థితి వచ్చిందని తెలిపారు. ప్రజల ఇబ్బందులను గమనించి కొన్ని గ్రామపంచాయతీ పాలకమండళ్లు వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని తీర్మానాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒక్కరి పేరుతో వచ్చే రూ.8,500ల అతి తక్కువ వేతనాన్ని ఇద్దరు ముగ్గురు సిబ్బంది పంచుకుంటున్నారని వివరించారు. ఈ క్రమంలో తక్కువ వేతనంతో, అత్యంత దీనస్థితిలో వారు బతుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారికి కనీస వేతనం, పీఎఫ్, ఆరోగ్య బీమా, గ్రాట్యూటీ, సెలవులు, గుర్తింపు కార్డుల సౌకర్యం లేదని తెలిపారు. చనిపోయిన సిబ్బందికి కనీసం అంత్యక్రియల ఖర్చు, ఆర్థిక సహాయం కూడా అందించడంలేదని పేర్కొన్నారు. ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి వారికి న్యాయం చేస్తుందని ఎంతో ఆశతో చాలా కాలంగా ఎదురుచూస్తున్నారని సీఎంకు తెలిపారు. సమస్యల తీవ్రత రీత్యా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జేఏసీ నాయకులతో చర్చలు జరిపి, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించి, సమ్మెను విరమింపజేయాలని తమ్మినేని కోరారు.

ప్రాజెక్టులపై కేంద్రం వివక్ష

(మొదటిపేజీ తరువాయి)

ఖండించాలి' అని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్రంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షపూరిత వైఖరి పట్ల తీవ్ర నిరాశతో కేటీఆర్ గురువారం బహిరంగ లేఖ రాశారు. 'రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి స్వయంగా ప్రధానమంత్రి తెలంగాణ ఏర్పాటును ప్రశ్నించే విధంగా పలుమార్లు వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎదురైన అన్ని రకాల ఆటంకాలను దాటుకుని, తనదైనశైలిలో సంక్షేమం, అభివద్ధి కార్యక్రమాలతో దేశానికే ఆదర్శంగా నిలుస్తూ ముందుకుసా గుతున్నది. తెలంగాణ ప్రగతిని, పురోగతిని ఓర్వలేని కేంద్ర ప్రభుత్వం, తన పరిధిలో ఉన్న అంశాలను సైతం తేల్చకుండా తెలంగాణ అభివద్ధిని అడ్డుకునే ప్రయత్నం గత తొమ్మిదేండ్లుగా కొనసాగిస్తూనే ఉన్నది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన వివక్షతో వ్యవహరిస్తున్నది. ఈ ప్రాజెక్టు రెండో దశకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజల తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. కరువు పీడిత ప్రాంతాలైన నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్, నారాయణపేట, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఆశాకిరణం. 12.03 లక్షల ఎకరాలకుపైగా భూమికి సాగునీటిని, ప్రజలకు తాగునీటికి భరోసా అందిస్తూ, పరిశ్రమల నీటి అవసరాలను తీర్చే ఈ బహుళార్థక ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం అడ్డంకులు సష్టించడం శోచనీయం. ఈ ప్రాజెక్టు పూర్తయితే లక్షలాది ఎకరాలు సాగులోకి రావడంతో ప్రాజెక్టు పరిధిలోని కోట్లాది ప్రజల జీవితాల్లో కచ్చితంగా గుణాత్మక మార్పు వస్తుంది. తెలంగాణ రాకముందు మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో కరువు కాటకాలతో తల్లడిల్లేవి. తాగునీరు లేక నల్లగొండ ఫ్లోరైడ్ సమస్యను ఎదుర్కొంటే, సాగునీటి సౌకర్యం లేక మహబూబ్‌నగర్ జిల్లా వలసలకు కేంద్రమైంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథతో నల్లగొండ ఫ్లోరైడ్ రాక్షసభూతాన్ని మా ప్రభుత్వం తరిమికొట్టింది. నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలను మరింత సస్యశ్యామలం చేసేందుకు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. ఒకప్పుడు కరువుతో తల్లడిల్లిన ఈ జిల్లాల పచ్చబడడం కేంద్రానికి ఇష్టం లేదు. అందుకే అడ్డు తగులుతున్నది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వాలన్న తెలంగాణ ప్రజల డిమాండ్‌ను పెడచెవిన పెట్టిన కేంద్ర ప్రభుత్వం, అనుమతుల పేరుతోనూ అడ్డంకులు సష్టిస్తున్నది. నిధులు ఇవ్వకుండా నిరాకరిస్తున్న కేంద్రం, తాజాగా పర్యావరణ అనుమతుల పేరుతో మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నది. పాలమూరుకు పక్కనే ఉన్న కర్ణాటకలోని ఎగువభద్ర నీటిపారుదల ప్రాజెక్టుకు జాతీయ హెూదాను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు మాత్రం మొండిచేయి చూపించడం తెలంగాణ వ్యతిరేక వైఖరికి నిదర్శనం. ఒకవైపు కష్ణ జలాల పంపిణీ, వినియోగంపై నాలుగు రాష్ట్రాల మధ్య ఉన్న నీటి వివాదాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తున్నది. రాజ్యాంగబద్ధంగా నీటి వినియోగ అంశం రాష్ట్ర జాబితాలో ఉన్నా, ముందస్తు కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా తన సొంత సాగునీటి ప్రాజెక్టుల నుంచి కూడా నీరు వాడుకోలేని దుస్థితిలోకి నెట్టేసింది. కష్ణా నీళ్లలో 500 టీఎంసీల వాటా కావాలంటూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న డిమాండ్‌ను పట్టించుకోకుండా, కనీసం ట్రిబ్యునల్‌కు పంపకుండా తొమ్మిదేండ్లుగా దాటవేత ధోరణిని అనుసరిస్తున్నది. బీజేపీ నేతత్వంలోని కేంద్రం తెలంగాణ పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్య పూరిత, వివక్షపూరిత వైఖరి దుర్మార్గం. ఇతర రాష్ట్రాల మాదిరి తెలంగాణ ప్రజలు తమ అవసరాల, అకాంక్షల మేరకు నిర్ణయాలు తీసుకుని, అభివద్ధి పథంలో నడిచేందుకు సైతం కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యాల మీద ఆధార పడేలాచేయాలనుకోవడం ముమ్మాటికి అవమానిం చడమే. ఇప్పటికే దాదాపు దశాబ్ద కాలంగా కేంద్రం అడుగడుగునా అడ్డంకులు సష్టించినా, ఏ అంశంలోనూ సహకరించకపోయినా అనేక రంగాల్లో ఇతర రాష్ట్రాల కన్నా ముందు వరుసలో నిలుపుతూ, తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలబెట్టడంలో మేం విజయం సాధించాం. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని అడ్డుకునే ఏలాంటి శక్తులనైనా రాజీ పడకుండా ఎదుర్కొంటాం. అయితే కేంద్ర ప్రభుత్వ పక్షపాత నిర్ణయాలు, వివక్షపూరిత వైఖరి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని అడ్డుకోకుండా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని తెలంగాణ ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని లేఖలో ఆయన పేర్కొన్నారు.



మహేంద్ర సింగ్ ధోని

అత్తాకోడళ్ళకు పడకపోతే?

పెళ్లి చేసుకుని ఇంట్లోకి అడుగు పెట్టి అందరినీ కలుపుకుని వెళ్లాల్సిన కోడలు.. అసలు అత్తతో నేను కలిసి ఉండలేనంటే పరిస్థితి ఎలా మారుతుంది?, పెళ్లి చేసుకునే యువకుడు ఏం చేయాలి? చివరకు అతని జీవితంలో జరిగిన మార్పులేంటి? ఓ వైపు తల్లి, మరో వైపు ప్రేయసి మధ్య అతను ఎలా నలిగిపోయాడనే విషయాలు తెలియాలంటే 'ఎల్‌జీఎం' (లెట్స్ గెట్ మ్యారీడ్) సినిమా చూడాల్సిందేనని అంటున్నారు మేకర్స్.

ఇండియన్ క్రికెట్ హిస్టరీలో సక్సెస్‌ఫుల్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. ధోని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈ సినిమాను రూపొందిస్తున్నారు. తమిళంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని తెలుగులోనూ విడుదల చేస్తున్నారు.

హరీష్ కళ్యాణ్, ఇవానా, నదియా, యోగిబాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రమేష్ తమిళ్ మణి దర్శకత్వంలో సాక్షి ధోని, వికాస్ హస్జా దీన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఆడియో రిలీజ్ ఫంక్షన్ చెన్నైలో జరిగింది.

మూవీ ట్రైలర్‌ను ధోని, ఆయన సతీమణి సాక్షి ధోని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మహేంద్ర సింగ్ ధోని మాట్లాడుతూ, 'నేను సినిమా చూశాను. చాలా క్లీన్ మూవీ. చక్కటి ఎంటర్‌టైనర్. నేను నా కుమార్తెతో కలిసి ఎల్‌జీఎం సినిమా చూస్తాను. తను నన్ను చాలా ప్రశ్నలు వేస్తుంది. అయినా కూడా నేను తనతోనే సినిమా చూస్తాను. నటీనటులు, టెక్నీషియన్స్ అద్భుతంగా వర్క్ చేశారు. ఈ సినిమాను నేను నిర్మించినందుకు గర్వంగా ఉంది. డైరెక్టర్ రమేష్ తమిళ్ మణి ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. త్వరలోనే సినిమాను రిలీజ్ చేస్తాం' అని తెలిపారు. 'మన చుట్టూ చాలా మంది ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటుంటారు. ఈ సినిమాని పర్టికులర్‌గా తమిళంలోనే చేయటానికి కారణం ధోనీనే. చెన్నైతో మాకున్న అనుబంధం కారణంగా మా తొలి సినిమాను ఇక్కడే చేశాం' అని సాక్షి ధోని చెప్పారు. దర్శకుడు రమేష్ తమిళ్ మణి మాట్లాడుతూ, 'అందరూ ఎంజాయ్ చేసేలా ఉండే సినిమా. ఇది అందరి ఇళ్లలో ఉండే యూనివర్సల్ సమస్యతో తెరకెక్కింది. అందరికీ సినిమా కెనెక్ట్ అవుతుంది' అని తెలిపారు.

నవచిత్రం

నార్నే నితిన్ నయా సినిమా షురూ



అల్లు అరవింద్, నార్నే నితిన్, నయన్ సారిక

అల్లు అరవింద్ సమర్పణలో జీఏ 2 పిక్చర్స్ పతాకంపై నిర్మాత బన్నీ వాస్ ఓ కొత్త చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ నెం.9గా ఈ సినిమా గురువారం అన్నపూర్ణ గ్లాస్ హౌస్‌లో లాంఛనంగా పూజా కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. హీరోగా నటిస్తున్న నార్నే నితిన్‌పై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, దిల్ రాజు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. డైరెక్టర్ చందు మొండేటి గౌరవ దర్శకత్వం వహించారు. డైరెక్టర్ మారుతి స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందించారు.

ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మాతలుగా ప్రతిష్టాత్మకంగా రూపొందనున్న ఈ సినిమాలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు వర్క్ చేయబోతున్నారు. నార్నే నితిన్ హీరోగా నటిస్తున్న రెండో సినిమా ఇది. నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంతో అంజిబాబు కంచిపల్లి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రానికి సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, రామ్ మిర్యాల సంగీతాన్ని సమకూరుస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ చెప్పారు. ఈ చిత్రానికి సహ నిర్మాత: ఎస్.కె.ఎన్, ఎడిటర్: కోదాటి పవన్ కళ్యాణ్, ఆర్ట్: కిరణ్ కుమార్ మన్నె, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: భాను ప్రతాప్, రియాజ్ చౌదరి, అజయ్ గద్దె.

భావోద్వేగ భరితంగా హాయ్ నాన్న గ్లింప్స్

నాని ప్రస్తుతం చేస్తున్న పాన్ ఇండియా చిత్రానికి కోర్ పాయింట్‌గా తండ్రీకూతుళ్ళ భావోద్వేగాలతో కూడిన ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ఎంచుకున్నారు. నానికి జోడిగా మృణాల్ ఠాకూర్ నటిస్తున్న ఈ సినిమాతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గురువారం సినిమా టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు.

ఈ చిత్రానికి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో 'హాయ్ నాన్న' అనే ప్లజంట్ టైటిల్‌ను పెట్టారు. హిందీలో 'హాయ్ పాపా' అనే టైటిల్‌ను లాక్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ టైటిల్‌లానే ప్లజంట్‌గా ఉంది. గ్లింప్స్‌లో నాని, మృణాల్ అద్భుతంగా నటించారు. పాప అందరినీ ఆకట్టుకుంది. నూతన దర్శకుడు శౌర్యువ్ చిన్న గ్లింప్స్‌తో మనల్ని భావోద్వేగానికి గురి చేశాడు. హేషామ్ అబ్దుల్ వహాబ్ మనసుని కదిలించే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ఎమోషన్ జోడించారు. సాను జాన్ వరుగీస్ మాస్టర్ వర్క్ విజువల్స్‌లో కనిపిస్తుంది. ఓవరాల్‌గా టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. తండ్రీకూతుళ్ల భావోద్వేగానికి భాష అడ్డంకి కాదు. సినిమా అన్ని భాషల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుంది అని చిత్ర బృందం పేర్కొంది.

వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తుండగా, కోటి పరుచూరి సిఇఒగా వ్యవహరిస్తున్నారు.

యూనిక్ స్టోరీ లైన్‌తో పూర్తిస్థాయి ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం ఈ ఏడాది డిసెంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.



'హాయ్ నాన్న' చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్

బైక్స్‌ని ఇష్టపడే ప్రతి ఒక్కరికీ నచ్చే పాట

'మత్తువదలరా' వంటి వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న యువ కథానాయకుడు శ్రీసింహా కోడూరి. ఆయన హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'ఉస్తాద్'. ఆగస్ట్ 12న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. వారాహి చలనచిత్రం, క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై ఈ చిత్రాన్ని ఫణిదీప్ దర్శకత్వంలో రజినీ కొర్రపాటి, రాకేష్ రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్నారు.

ఈ మూవీ అనౌన్స్‌మెంట్ నుంచి అందరి అటెన్షన్‌ను సంపాదించుకుంది. రీసెంట్‌గా విడుదలైన మూవీ టీజర్, 'రోజు...' అనే సాంగ్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి 'ఆకాశం అదిరే..' అనే వీడియో సాంగ్ రిలీజైంది.

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఈ పాటను విడుదల చేశారు. ఈ సాంగ్ ఎనర్జిటిక్‌గా యూత్‌కు నచ్చేలా ఉంది. ఎవరైతే బైక్స్‌ను బాగా ఇష్టపడతారో వారందరికీ ఈ సాంగ్ నచ్చుతుంది. ఉస్తాద్ అనే తన బైక్‌ను ఇష్టపడే హీరో గురించి ఈ పాటలో చూపించారు.



శ్రీ సింహా కోడూరి

అతను బైక్ రైడ్ ఎలా నేర్చుకున్నాడు? అతని జీవితంలో ఉస్తాద్ అనే బైక్ ఎలాంటి పాత్రను పోషించిందనే విషయాలను చక్కగా ఎలివేట్ చేశారు. లక్ష్మీ ప్రియాంక రాసిన ఈ పాటను కాల భైరవ, ఆదిత్య శ్రీరామ్ పాడారు. వీరిద్దరి ఎనర్జిటిక్ వాయిస్‌కు అకీవా.బి అందించిన మ్యూజిక్ నెక్ట్స్ రేంజ్‌లో కనెక్ట్ అవుతుంది. శ్రీసింహ మూడు డిఫరెంట్ షేడ్స్‌లో కనిపించ బోతున్నారు. 'బలగం' ఫేమ్ కావ్యా కళ్యాణ్ రామ్ హీరోయిన్. డిఫరెంట్ మూవీస్, పరిమిత బడ్జెట్‌లతో రూపొందుతున్న సినిమాలకు అద్భుతమైన స్పందన వస్తున్న నేపథ్యంలో ఉస్తాద్ నిర్మాతలు అదే నమ్మకంతో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు.

ఇంకా ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, అనుహాసన్, రవీంద్ర విజయ్, వెంకటేష్ మహ, రవి శివ తేజ, సాయికిరణ్ ఏడిద కీలక పాత్రల్లో నటించారు అని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: పవన్ కుమార్ పప్పుల, ఎడిటర్: కార్తీక్ కట్స్, లైన్ ప్రొడ్యూసర్స్: ప్రజనయ్ కొనిగరి, రాజేష్ గడ్డం.



మార్కెట్ అభివృద్ధికి అనితా నాయక్ అడుగులు

- ప్రణాళికలు వేస్తూ ముందుకు దూసుకుపోతున్న మలక్‌పేట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్
- అన్ని రకాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి
- ఆదర్శంగా నిలుస్తున్న జాతీయ వ్యవసాయ మార్కెట్

నవతెలంగాణ-సంతోష్‌నగర్



రైతుల అకాంక్షలకనుగుణంగా వారి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక ముందుకు సాగుతున్నారు హైదరాబాద్ మలక్‌పేట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనిత నాయక్. ఏడాదిపాటు ఇబ్బందులెదురైనా తనవంతుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి, రాష్ట్రంలోని పేరు ప్రఖ్యాతి గాంచి చిన్న వయస్సులోనే పెద్ద మనసు చాటుకున్న ఆమె.. రైతుల సమస్యలు పరిష్కరించి హైదరాబాద్ నగరం వ్యవసాయ మార్కెట్ పరిధిలో బెస్ట్ వార్డుగా మలక్‌పేట్ వ్యవసాయ మార్కెట్‌ను నిలపాలని ఆశాభావంతో ఉన్నారు. రెండేండ్ల క్రితం జాతీయ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆన్‌లైన్ టెండర్ హాల్ ఏర్పడ్డ ప్రాంతం వడివడిగా అభివృద్ధివైపు అడుగులేస్తోంది. 42 ఎకరాల మార్కెట్ అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అందులో భాగంగానే మొదటి సంవత్సరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంగోత్ అనిత నాయక్ పరిశుభ్రత పరిరక్షణ, వీధిలైట్లు, చెత్త చెదారం, డ్రయినేజీ, హమాలి మహిళలు, హమాలీలు, విశ్రాంతి గదులు, రైతుల క్యాంటీన్, చలి వేంద్రాలు, సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. తాజాగా చైర్ పర్సన్ అనిత నాయక్ నవ తెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. తెలంగాణలో నేలను తడుపుదామంటే ఒకప్పుడు కన్నీళ్లు తప్ప మరే నీళ్ల దొరకని దుస్థితి, కరువు కొలువై, కొలువు కరువై వలసలన్నీ నమ్ముకున్న బతుకులు మనవి అని గుర్తు చేశారు. అయితే తెలంగాణ ఇప్పుడు అన్ని రంగాలలో పెద్దదిగా దూసుకుపో తున్నదన్నారు. సాగు బడిలో ఇక్కడ రైతే రాజు అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని చక్కగా తీర్చిదిద్దిన ఘనత మన పెద్దన్న సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మెన్, డైరెక్టర్లు అందరి సహకారంతో దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. మార్కెట్ పరిసరాల ప్రాంతాలను ప్రత్యేకంగా అధికారులతో సందర్శించి రైతన్నకు గిట్టు బాటు ధర ఉందా లేదా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అభివృద్ధి లక్ష్యంగా రూ. 50 లక్షలతో వ్యవసాయ మార్కెట్‌లో విశ్రాంతి గదులు, రైతులకు క్యాంటీన్‌లు, చాటా హమాలి మహిళలకు శారీస్, హామాలీలు ఒక్కొక్కరికి రెండు జతలు డ్రస్సులు వంపిణీ, సీసీటీవీలు, నరుకు దొంగతనం జరగకుండా పెట్రోలింగ్ సెక్యూరిటీ, చలివేంద్రం, ఉచిత వైద్య శిబిరం, వీధిలైట్లు, పెన్షన్‌లు, సరుకులు తడవకుండా, రైతులకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు చేశారు. భవిష్యత్తులో బస్తీ దవాఖాన రావాలని, మార్కెట్ అన్ని షెడ్డులో వెంట్లు కట్టాలన్నారు, గిట్టుబాటు ధరలలో పేరు ప్రఖ్యాతి గల వ్యవసాయ మార్కెట్ మనది అని చెప్పారు. మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలని రైతులు కోరుతున్నారని చైర్ పర్సన్ అన్నారు. రైతన్న కష్టకాలంలో మానవత్వం చాటుకుని.. అందరికీ అందుబాటులో ఉండేవిధంగా క్యాంటీన్ ఏర్పాటు చేసి, చలివేంద్రాలు, సీసీటీవీ అందుబాటులో అనిత నాయక్ కేటాయించారు. పరిశుభ్రత విషయంలో పటిష్ట చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. పస్తుతం డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారమైతే అత్యంత సంతృప్తిగా భావిస్తామని అనితా నాయక్ అన్నారు.

ఉచిత విద్యుత్‌తో రైతులకు ఎంతో మేలు

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- రూ.30 కోట్లతో నాదర్‌గుల్ రైతు సేవా సహకార సంఘం బ్యాంకు లావా దేవిలు
- బ్యాంక్ చైర్మెన్ మర్రి నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయ కత్వంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ను సరఫరా చేయటంతో ఎంతో మేలు చేకూరుతుందని, పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని నాదర్‌గుల్ ది భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం బ్యాంక్ చైర్మెన్ మర్రి నార్సిహ్మా రెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని రైతు సేవా సహకార సంఘం బ్యాంకు కార్యాలయంలో ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్లు, ఖాతాదారుల సహకారంతో ప్రస్తుతం రూ.30 కోట్ల నిధులతో లావాదేవీలు జరుగుతున్నా యన్నారు. రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ఆర్థికాభివృ ద్ధికి ఎంతో కృషి చేస్తున్న దన్నారు. ముఖ్యంగా రైతులకు కావాల్సిన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు రైతులకు ఎల్లపుడు అందుబాటులో ఉండి అంది స్తున్నామన్నారు. ముఖ్యంగా రైతులకు రైతు బీమా, రైతు బంధు, 24 గంటల ఉచిత విద్యుత్, రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధరను కల్పిస్తున్న ట్లు తెలిపారు. ప్రస్తుతం బ్యాంకు రూ.4కోట్ల నిధులతో లాభాల బాటలో నడుస్తుందని చైర్మెన్ తెలిపారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రా రెడ్డి సహకారంతో ఇప్పటికే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రైతుల కోసం అమలు చేస్తున్నామని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఉగ్ర యమునా

విద్యా సంస్థలకు సెలవు ప్రకటించిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

- పలు ప్రాంతాలు నీటి మునక ..జలమయమైన రోడ్లు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



యమునా నది ఉగ్రరూపం దాల్చింది. నదీ పరీవాహక ప్రాంతం ప్రమాద స్థాయిని మించింది. గురువారం మధ్యాహ్నం 2 గంటల వరకు యమునా నీటి మట్టం ఎన్నడూ లేని విధంగా 208.82 మీటర్లకు చేరి ప్రమాదకర స్థాయిని దాటింది. దీనివల్ల నీటి మట్టం పెరిగిపోవడంతో ఢిల్లీలోని వీధులు, లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. సీఎం కేజ్రీవాల్ నివాసం కూడా వరద తాకిడికి గురైంది. ఎర్రకోటను వరద నీరు ముంచెత్తింది. యమునా ఉగ్రరూపంతో ఢిల్లీ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఔటర్ రింగు రోడ్డులోని కొన్ని ప్రాంతాలతోపాటు పలు రహదారులపై నీళ్లు వచ్చి చేరడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రత్యామ్నాయ మార్గాలలో వాహనాలను తరలించడంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. వరద వల్ల నగరంలోని మెట్రోపై కూడా ప్రభావం పడింది. యమునా బ్యాంక్ మెట్రో స్టేషన్ వద్ద రోడ్డులో వరద నీరు వచ్చి చేరడంతో ఈ స్టేషన్ తోపాటుగా బ్లూలైన్ మూసివేశారు. వరద తాకిడితో ఢిల్లీలోని ప్రాంతాలలో రోడ్లను మూసివేశారు. మరోవైపు కొన్నిచోట్ల ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే 144 సెక్షన్ అమలవుతోంది. దీంతో అప్రమత్తమైన ఎన్డీఆర్ఎఫ్ 12 బృందాలను రంగంలోకి దింపింది. సహాయ చర్యల్లో భాగంగా లోతట్టు ప్రాంతాల్లోని 20 వేలకు పైగా మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. మరో కొన్ని గంటల్లో వరద ఉధృతి క్రమంగా తగ్గే అవకాశముందని సీడబ్ల్యూసీ అంచనా వేస్తోంది. ఇప్పటికే ఢిల్లీ నగరంలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. సహాయ చర్యలు కొనసాగుతున్నాయి.

నదులను తలపిస్తున్న రహదారులు...

ఢిల్లీ రహదారులన్నీ నదులను తలపిస్తున్నాయి. సాధారణ జనజీవనం స్తంభించిపోయింది. ఇండ్లు, ఆస్పత్రులు, శ్మశానవాటికలు, షెల్టర్ హోమ్ లలోకి కూడా నీరు ప్రవహించింది. రోడ్లన్ని జలమయమయ్యాయి. ఢిల్లీ సచివాలయంలోని ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఆయన క్యాబినెట్ సహచరుల కార్యాలయాలు నీట మునిగాయి. రాజ్‌ఘాట్ నుంచి సచివాలయం వరకు ఉన్న రోడ్డు కూడా మునిగింది. ఇండియా గేట్ పరిసరాల్లోకి వరద నీరు చేరడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యకలాపాలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే కాశ్మీరీ గేట్, ఐటీఓ, మజ్ను కటిలా, లోహపూల్, మయూర్ విహార్, సరితా విహార్, సివిల్ లైన్స్ తోపాటుగా సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇల్లు కూడా వరద ప్రభావానికి గురైంది. ఎర్రకోట వెనుక ప్రాంతం వరదలకు గురైంది. ఇదే ప్రాంతలోనే ఉన్నటువంటి నిగంబోధ్ స్మశాన వాటికలో నీరు చేరడంతో దహన సంస్కారాలను నిలిపివేశారు. ఇప్పటికే దాదాపు 20 వేల మంది లోతట్టు ప్రాంత ప్రజలను ఢిల్లీ ప్రభుత్వం సురక్షిత ప్రాంతాలకు తరలించింది. ఇదిలాఉండగా యమునా నది ప్రవాహనంలో నగరంలోని వీధుల్లోకి రాకుండా ఉండేందుకు వరద ముంపు నివారణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా యుమునా నది ఘాట్ వద్ద నిలువ ఉంచిన ఇసుక, మట్టిని వేలాది బస్తాల్లో నింపి నీటి ఉధృతిని అడ్డుకునేందుకు వాటిని తరలిస్తున్నారు.

వరద నీటితోనే ముప్పు..

ఢిల్లీలో వర్షాలు కురువనప్పటికీ ఎగువ వదిలిన నీటితోనే యుమునా రికార్డు స్థాయిని దాటి ప్రవహిస్తోంది. నీటి మట్టం గురువారం గత కాలపు రికార్డులను అధిగమించి, ప్రమాద స్థాయిని దాటి 208.48 మీటర్లకు పెరిగింది. 45 ఏళ్ళ క్రితం 207.49 మీటర్ల నీటి మట్టం నమోదైంది. యమునా నదిపై రెండు ప్రధాన బ్యారేజీలు ఉన్నాయి.. ఒకటి డెహ్రాడూన్లోని దప్పత్తర్లో, మరొకటి హిమాచల్ లో హత్నికుండ్ బ్యారేజి. అయితే ఈ వరదలకు కారణం యమునా నదిపై ఎలాంటి భారీ ప్రాజెక్టులు లేవు. దీంతో వర్షాకాలం వచ్చిన వరద నీటిని కిందకి విడిచిపెట్టడంతో ఢిల్లీకి వరద పోటెత్తుతుంది. ఇదే ఇప్పుడు ఢిల్లీకి ముప్పు తెచ్చి పెడుతుంది.



గత మూడు రోజులుగా ఢిల్లీలో యమునా నది నీటిమట్టం వేగంగా పెరుగుతుండటంతో, హత్నికుండ్ బ్యారేజీ నుంచి నీటిని నెమ్మదిగా విడుదల చేయాలని కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాసినప్పటికీ, ఎగువన భారీ వర్షాలు నమోదు కావడంతో కిందకు నీటిని వదులుతున్నారు. దీంతో యమునా నది వరద ఉధృతిపై ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సమావేశం నిర్వహించింది. ఇందులో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఢిల్లీ పరిధిలోని అన్ని విద్యా సంస్థలకు ఆదివారం వరకు సెలవులను ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ప్రకటించారు. అత్యవసర సేవలు మినహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇంటి నుంచే పని చేయాలని నిర్ణయించారు. ప్రైవేట్ కార్యాలయాలు కూడా వర్క్ ఫర్ హోమ్ చేయాలని సూచించారు. అవసరమైన సేవల వాహనాలు మినహా భారీ వాహనాలను రాకపోకలను రద్దు చేశారు.

సుశ్రుత ట్రామా సెంటర్ లోకి వరద నీరు..

నార్త్ ఢిల్లీలోని మెట్కాఫ్ రోడ్ లోని సుశ్రుత ట్రామా సెంటర్ లోకి వరద నీరు వచ్చి చేరింది. అయితే ఆస్పత్రిలో 40 మంది రోగులు చికిత్స పొందుతున్నారు. ఇందులో ముగ్గురు పేషంట్లకు వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నారు. రోగులందరిని సుశ్రుత ట్రామా సెంటర్ నుంచి ఎల్ఎన్జెపి ఆస్పత్రికి తరలించారు. సౌత్ వెస్ట్ ఢిల్లీలోని చత్తాపూర్, ఐజీఎన్ ఓయూ, అయానగర్, దీరామండి, ఎన్సీఆర్ పరిధిలోని గుర్గామ్, మనేసర్, ఇవేకాక సికిందరాబాద్, బులంద్ షేహర్, ఖార్జా, యుపిలోని పలు ప్రాంతాల్లో రాబోయే కొన్నిగంటలలో ఉరుములు మెరుపులతో కూడిన సాధారణ వర్షపాతం నమోదవుతుదయ్యే అవకాశం ఉందని రీజినల్ వెదర్ ఫోర్ కాస్ట్ సెంటర్ వెల్లడించింది.

10,11గంటలూ కరెంట్ ఇవ్వడంలే

- రేవంత్ ఏం అన్నారో తెలుసుకోకుండా ధర్నాలా? ఇకనైనా నాటకాలు కట్టిపెట్టండి :ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవ తెలంగాణ- భువనగిరి రూరల్

మంత్రి కేటీఆర్ 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నామంటున్నారని, కానీ 10, 11 గంటలకు మించి రైతులకు కరెంట్ ఇవ్వడం లేదని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం యాదాద్రిభువనగిరి మండలంలోని బండసోమారం సబ్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. సబ్ స్టేషన్ లాగ్‌బుక్ వివరాలను పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న వారి నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఇంకా జీతాలు రాలేదని, బండ సోమవారం సబ్ స్టేషన్‌లో పని చేస్తున్న బాల నర్సయ్యను ఎలా బతుకుతున్నారని అడిగితే అప్పు చేసి బతుకుతున్నామని చెప్పాడని అన్నారు. కేసీఆర్, కేటీఆర్.. ఒకసారి బాల నర్సయ్య లాంటి వారి బాధలు వినాలన్నారు. రైతులకు 24 కరెంట్ అందడం లేదని, బండ సోమవారం సబ్ స్టేషన్ బుక్‌లో అన్ని వివరాలూ ఉన్నాయని, బీఆర్ఎస్ వాళ్లు పని లేక ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియాతో బీఆర్ఎస్ వాళ్లు కోట్లు సంపాదించారని, డబ్బులు ఇచ్చి ధర్నాలు చేయించారని ఆరోపించారు. 24 గంటల కరెంట్ అంటున్న మంత్రి కేటీఆర్‌ను బండ సోమవారం సబ్ స్టేషన్ నుంచి ప్రశ్నిస్తున్నానని అన్నారు. 10, 11 గంటలకు మించి రైతులకు కరెంట్ ఇవ్వడం లేదని, మధ్యలో కట్ కూడా అవుతోందనారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 9 గంటల ఉచిత కరెంట్ అందించామనారు. దేశంలో ఉచిత కరెంట్ తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్‌కు పెరిగిన ప్రజాదరణ చూసి ఓర్వలేక, ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ నాటకాలు ఆడుతోందనారు. బీఆర్ఎస్ ధర్నాను అడ్డుకున్నారని మహబూబ్‌నగర్‌లో సబ్ మెజిస్ట్రేట్ భర్తపై దాడి చేశారని, ఆఖరికి కానిస్టేబుల్ పైనా దాడికి పాల్పడ్డారని, ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఏం మాట్లాడారో తెలియకుండా ధర్నాలు చేస్తారా? ప్రజలను ఇబ్బంది పెడతారా? నాటకాలు ఇకనైనా ఆపండి అని హెచ్చరించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో 24 గంటల ఉచిత కరెంట్ హామీని పెడతామని ఠాక్రే చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పోత్నక్ ప్రమోద్ కుమార్, నానం కృష్ణ గౌడ్, గోదా శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

కనీస వేతనం కంటే చాలా తక్కువే..

- దోపిడీకి గురవుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు :
అఖిల భారత మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం అధ్యక్షులు డా. బి.వి. విజయలక్ష్మి



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం కంటే మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే వేతనం చాలా తక్కువ అని అఖిల భారత మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం అధ్యక్షులు డా.బి.వి.విజయలక్ష్మి అన్నారు. సకాలంలో వంట బిల్లులు, వేతనాలు చెల్లించక ప్రభుత్వం నిరంతరం వారిని దోపిడీకి గురిచేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రేమ్ పావని అధ్యక్షత గురువారం ధర్నా చేశారు.

ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 54,201 మందికిపైగా మధ్యాహ్న భోజన వంట కార్మికులు, 28 లక్షల మందికిపైగా విద్యార్థులకు ఆహారాన్ని అందిస్తున్నారన్నారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి విద్యార్థులకు సకాలంలో ఆహారాన్ని వండి పెడుతున్న కార్మికుల శ్రమకు తగ్గ ఫలితం మాత్రం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి కూరగాయలు, కిరాణం సామాన్లు, కోడి గుడ్లు కొనుగోలు చేసి వంటలు చేస్తే, దానికి బిల్లులతోపాటు వేతనాలు కూడా ఐదారు నెలల వరకు ఇవ్వకపోతే ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులు తీరక, కొత్త అప్పులు దొరక్క కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వంటలు చేస్తున్న సమయాల్లో గ్యాస్ లేకపోతే కట్టెల పొయ్యిల పొగతో కార్మికుల కంటి చూపు దెబ్బతింటోందని, కొన్ని సందర్భాల్లో వేడి గంజి మీదపడి కాళ్లు, చేతులు కాలిన ఘటనలు ఉన్నాయని చెప్పారు. అయినా ప్రభుత్వం వీరి సమస్యలపై స్పందించకపోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ.. సంవత్సరన్నర కిందట మధ్యాహ్న భోజన పథకం కార్మికుల రూ.1000 గౌరవ వేతనాన్ని రూ.3000కు పెంచుతున్నట్టు ప్రకటించారని, ఇప్పటివరకు కార్మికుల ఖాతాలో జమకాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమైన డిమాండ్‌ల సాధనకు సమ్మెను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ.. వేతనాలతోపాటు బిల్లులు 9 నెలలుగా పెండింగ్ ఉన్నాయని, పదే పదే అధికారులకు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం దక్కడం లేదని అన్నారు.

ఈ ధర్నాలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఏం.నరసింహ, కార్యదర్శి నందూరి కరుణకుమారి, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు డి. కమల రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పూసల రమేష్, ఉపాధ్యక్షులు కోరిమి సుగుణ, కుంటల రాములు, దండు లక్ష్మణ్, చెన్నం దశరథం, కార్యదర్శులు బి.రాజేశ్వరి, బి.ప్రసాద్ పాల్గొన్నారు.

హైకోర్టు సీజేకు వీడ్కోలు



నవతెలంగాణ హైదరాబాద్

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌కు హైకోర్టు ఫుల్ కోర్టు గురువారం వీడ్కోలు చెప్పింది. న్యాయవ్యవస్థకు ఆయన అందించిన సేవల్ని కొనియాడింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన నేపథ్యంలో ఆయనకు వీడ్కోలు తెలిపింది. భూయాన్‌ను హైకోర్టు న్యాయవాదుల సంఘం కూడా ఘనంగా సత్కరించింది. జస్టిస్ భూయాన్ దంపతులను జస్టిస్ నవీన్‌రావు దంపతులు సత్కరించారు. భూయాన్ శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరిస్తారు. కొత్త సీజేగా మధ్యప్రదేశ్‌కు చెందిన జస్టిస్ అలక్ అరధే (కర్నాటక హైకోర్టు జడ్జిగా పని చేస్తున్నారు) నియమితులయ్యారు. కొత్త సీజే వచ్చే వరకు యాక్టింగ్ సీజేగా జస్టిస్ నవీన్‌రావు శుక్రవారం విధులు నిర్వహిస్తారు. అదే రోజు ఆయన రిటైర్ అవుతారు. ఆ వెంటనే యాక్టింగ్ సీజేగా జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి బాధ్యతలు స్వీకరిస్తారు.

హైకోర్టుకు లోకేష్‌కుమార్ హాజరు

లహైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సినీ హీరోలు వెంకటేష్, రానా, నిర్మాత సురేష్ బాబుకు నందకుమార్‌లకు చెందిన వివాదాస్పద భూమి విషయంలో బలవంతపు చర్యలు వద్దంటూ హైకోర్టు ఆదేశించినా ఆ భూమిలోని కట్టడాన్ని కూల్చివేయడంపై హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఆ స్థలానికి సంబంధించిన వివాదం సివిల్ కోర్టులో పెండింగ్‌లో ఉందనీ, నందకుమార్ నిర్వహిస్తున్న డెక్కన్ కిచెన్ విషయంలో ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోద్దనే ఆదేశాల్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించింది. జీహెచ్‌ఎంసీ అధికారులు కిచెన్‌ను కూల్చివేశారని పేర్కొంటూ జూబ్లీహిల్స్ ఫిల్మ్‌నగర్‌లో డబ్ల్యూ3 హాస్పిటాలిటీ సర్వీసెస్(నందకుమార్) ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌ను గురువారం జస్టిస్ కన్నెగంటి లలిత విచారించారు. విచారణకు పూర్వపు జీహెచ్‌ఎంసీ కమిషనర్ హోదాలో లోకేష్ కుమార్ విచారణకు స్వయంగా హాజరయ్యారు. తెలియక కూల్చివేత చర్యలు తీసుకున్నామన్న ఆయన జవాబుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఆదివారం కూల్చివేత చర్యలు తీసుకోరాదన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా తెలియదా? అని ప్రశ్నించింది. ఈ నెల 28న జరిగే తదుపరి విచారణకు కూడా హాజరుకావాలని ఆయనతోపాటు ఇతర అధికారులను ఆదేశించింది.

ధరలను తగ్గించకుంటే కేంద్ర ప్రభుత్వం ఇంటికే : ఐద్వా



నవతెలంగాణ - మట్టెవాడ

కేంద్రప్రభుత్వం పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించకుంటే మహిళలంతా బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతారని ఐద్వా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలిగంటి రత్నమాల పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో కూరగాయల దండలతో నిరసన తెలుపుతూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిత్యవసర వస్తువుల ధరలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా ఆకాశాన్ని అంటాయని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేటప్పుడు ధరల నియంత్రణ చట్టాన్ని అమలు చేస్తామని హామీనిచ్చి నేడు ఆ చట్టాన్ని కాలరాస్తోందన్నారు. దేశ వనరులు, సంపద, ఆర్థిక స్వావలంబనాన్ని, నిత్యవసర వస్తువులను సహితం అంబానీ, అదానీలకు ప్రధాని మోడీ కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ అధికారంలోకి వచ్చేటప్పుడు వంట గ్యాస్ ధర రూ.450 ఉంటే నేడు రూ.1250 ఉందన్నారు. నిత్యం వాడుకునే టమాటా, మంచి నూనెలు, అల్లం, ఎల్లిగడ్డ.. తదితర కూరగాయల ధరలు పెరగడంతో ప్రజలు మూడు పూటలా తినే ఆహారాన్ని రెండు పూటలకే కుదించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రేషన్ షాపుల్లో నాలుగున్నర కేజీల బియ్యం ఇచ్చి చేతులు దులుపుకుంటూ పేదలు తింటున్న తిండిపై ధరలు పెంచి మధ్య దళారీలకు దోచిపెట్టడం సరి కాదన్నారు. రేషన్ షాపుల ద్వారా కేరళ రాష్ట్ర ప్రభుత్వం 14 రకాల నిత్యవసర సరుకులు ఇస్తుందని, అలాగే కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళల ఆరోగ్యంపై అంతర్జాతీయ ఆహార సంస్థ ఆరోగ్య సంస్థలు వెంటనే సర్వేలు చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు తగ్గించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రాస్తారోకోలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్ రేణుక, టి. భవాని, ఎం. సునీత, సుభద్ర, రాజేశ్వరి, ప్రీతి, శారద, రాజక్క, రాజ కళ, తదితరులు పాల్గొన్నారు.

గ్వాంటనామో వద్ద అమెరికా అణుజలాంతర్గామి

- ఖండించిన క్యూబా

పనామా : గ్వాంటనామో బే నౌకా స్థావరం వద్ద కొన్ని రోజుల పాటు అమెరికాకు చెందిన అణు జలాంతర్గామి తిష్టవేయడాన్ని క్యూబా ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఇది అమెరికా యొక్క రెచ్చగొట్టే చర్యగా విమర్శించింది. ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకూ అమెరికా జలాంతర్గామని నౌకా స్థావరంలో ఉందని క్యూబా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. నౌకాస్థావరంలోకి జలాంతర్గామి ప్రవేశాన్ని క్యూబా ప్రభుత్వం తిరస్కరిస్తుందని, ఇది అమెరికా రెచ్చగొట్టే చర్య అని, ఈ చర్య యొక్క రాజకీయ, వ్యూహాత్మక ఉద్దేశ్యాలు ఇంకా వెల్లడికాలేదని ప్రకటనలో పేర్కొంది. క్యూబా ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా 121 ఏళ్లుగా గ్యాంటనామో బే అమెరికా నౌకా స్థావరం తమ దేశ భూభాగాన్ని ఆక్రమించిందని ఈ ప్రకటన తెలిపింది. ప్రస్తుత సమయంలో ఈ శాంతియుత ప్రాంతంలో నౌకా స్థావరం వద్ద అణు జలాంతర్గామి ఉండటానికి సైనిక కారణం ఏమిటి?, ఏ లక్ష్యంతో అక్కడ ఉంది?, ఏ వ్యూహాత్మక ప్రయోజనంతో ఉంచారు?.. అని ప్రకటన ప్రశ్నించింది. క్యూబాలో అమెరికా సైనిక ఉనికిని ఖండిస్తున్నామని, గ్వాంటనామోలో చట్ట విరుద్ధంగా ఆక్రమించిన భూభాగాన్ని తిరిగి ఇవ్వాలనే డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తున్నట్లు క్యూబా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటన స్పష్టం చేసింది.

సమ్మెకు దిగనున్న ఇంగ్లండ్ టీచర్లు

లండన్ : ప్రభుత్వ రంగ వేతనాల పెంపుపై ఇంగ్లండ్ ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోకపోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆ దేశంలో టీచర్లు సమ్మెకు దిగనున్నారు. సెప్టెంబరులో సమ్మె ప్రారంభించనున్నట్లు ఉపాధ్యాయుల సంఘం ఎన్ఎఎస్‌యుడబ్ల్యూటి వెల్లడించింది. తమ సభ్యుల్లో ప్రతీ పది మందిలో తొమ్మిది మంది సమ్మెకు అనుకూలంగా ఓటు వేసినట్లు తెలిపింది. సమ్మె విషయంపై మిగిలిన ఉపాధ్యాయ సంఘాలు ఎన్ఇయు, ఎన్ఎహెచ్‌టి కూడా త్వరలో నిర్ణయం తీసుకోనున్నాయి. వేతన పెంపు నిర్ణయం ఆలస్యంపై ఇప్పటికే ఉపాధ్యాయులు తమ ఆందోళనలను ప్రారంభించారు. ఈ నెల 5న లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ మీదుగా పార్లమెంట్ స్క్వేర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. 'ఏ ఉపాధ్యాయుడు కూడా తన ఆరోగ్యం, శ్రేయస్సుకు హాని కలిగించే పరిస్థితుల్లో పని చేయాలని ఆశించకూడదు' అని ఎన్ఎఎస్‌యుడబ్ల్యూటి పేర్కొంది. లక్షలాది మంది ప్రభుత్వ రంగ ఉద్యోగుల వేతనాలు పెంచేందుకు స్వతంత్ర వేతన సమీక్షా సంస్థల సిఫార్సులను ఆమోదించాలా.. లేక సూచనలను తిరస్కరించాలా.. అనే అంశంపై ఇంగ్లండ్‌లోని రిషి సునాక్ ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. 2023-24 ఏడాదికి ఉపాధ్యాయులు 6.5 శాతం వేతన పెంపును పొందాలని, పోలీసు అధికారులు, జైలు అధికారులు, జూనియర్ డాక్టర్లు 6 శాతం లేదా అంతకంటే ఎక్కువ వేతన పెంపును పొందాలని స్వతంత్ర వేతన సమీక్షా సంస్థలు సిఫార్సు చేశాయి.

ఆగస్టు 14 నుంచి ఐసెట్ కౌన్సెలింగ్

- 16 నుంచి ధ్రువపత్రాల పరిశీలన
- 21 వరకు వెబ్ఆప్షన్ల నమోదు
- 25న సీట్ల కేటాయింపు
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కోసం ఐసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ వచ్చేనెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఐసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ గురువారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. వచ్చేనెల 14 నుంచి 18 వరకు ఆన్‌లైన్‌లో సమాచారం అందుబాటులో ఉంచడంతోపాటు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని కోరారు. అభ్యర్థులు ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. వచ్చేనెల 16 నుంచి 19 వరకు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు. అదేనెల 16 నుంచి 21 వరకు అభ్యర్థులు వెబ్ఆప్షన్లు నమోదు చేయాలని సూచించారు. 21న వెబ్ఆప్షన్లను ఫ్రీజింగ్ చేస్తామని తెలిపారు. వచ్చేనెల 25న ఐసెట్ తొలివిడత కౌన్సెలింగ్ ద్వారా సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. 25 నుంచి 28 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించడంతోపాటు వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ సిస్టం ఆధారంగా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఐసెట్ తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. అదేనెల రెండున ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందనీ, మూడు వరకు వెబ్ఆప్షన్ల నమోదుకు అవకాశముందని తెలిపారు. ఏడో తేదీన సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. అదేనెల ఏడు నుంచి తొమ్మిది వరకు ట్యూషన్ ఫీజు చెల్లించడంతోపాటు వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలని సూచించారు. సెప్టెంబర్ ఏడు నుంచి తొమ్మిదో తేదీ వరకు కేటాయించిన కాలేజీల్లో అభ్యర్థులు చేరాలని కోరారు. ఇతర వివరాలకు వచ్చేనెల ఐదో తేదీ నుంచి https://tsicet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలను సెప్టెంబర్ ఎనిమిదో తేదీన విడుదల చేస్తామని తెలిపారు.

దేశంలో మొదటిసారి గ్రీన్ ప్రాపర్టీ షో

- హైదరాబాద్‌లో జులై 28 నుంచి 30 వరకు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోనే మొదటిసారిగా గ్రీన్ ప్రాపర్టీ షోను హైదరాబాద్ ఈ నెల 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇండస్ట్రీ (సీఐఐ) అనుబంధ విభాగం ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) హైదరాబాద్ చాప్టర్ కో చైర్మెన్ శ్రీనివాసమూర్తి, సీఐఐ-ఐజీబీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్.వెంకటగిరి, ఐజీబీసీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిత భవిష్యత్తు కోసం పెట్టుబడి పెట్టేలా కొనుగోలుదారులకు అవగాహన కల్పించడం, ఆ దిశగా ప్రేరేపించడం తమ షో లక్ష్యమని తెలిపారు. ఈ ప్రదర్శనలో నిర్మాణ ఉత్పత్తులు, సేవలు, గ్రీన్ రెసిడెన్షియల్ ప్రాపర్టీలను చూడవచ్చని చెప్పారు. ప్రదర్శన డెవలపర్లు, పర్యావరణ అవగాహన కలిగిన కొనుగోలుదారుల మధ్య సంబంధాలను మరింత పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఐఐ తెలంగాణ చైర్మెన్ సి.శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సచివాలయ ప్రాంగణం, యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం తదితర నిర్మాణాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని తెలిపారు.

మా ఆదేశాలంటే లెక్క లేదా?

- ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని నిలదీసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలంటే లెక్క లేదా అని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు నిలదీసింది. యావజ్జీవ కారాగార శిక్షను అనుభవిస్తున్న ఖైదీలకు ఉపశమనం కల్పించే విషయంలో గత సంవత్సర కాలంగా నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వ అధికారులపై మండిపడుతూ కోర్టు ఆదేశాలంటే వారికి గౌరవం లేకుండా పోతోందని తప్పుపట్టింది. చట్టానికి ఎవరూ అతీతులు కారని జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించే విషయంలో గవర్నర్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్న ప్రభుత్వ వాదనను ప్రస్తావిస్తూ 'ఎవరైనా కానివ్వండి. చట్టానికి అతీతులు కారు. ఖైదీలలో చాలా మంది 30 సంవత్సరాలుగా జైలు జీవితం గడుపుతున్నారు. క్షమాభిక్ష కోసం వారు పెట్టుకున్న దరఖాస్తులను మూడు నెలలలో పరిష్కరించాలని మేము గత సంవత్సరం మేలో ఆదేశించాం' అని గుర్తు చేసింది. ఖైదీల దరఖాస్తులను నాలుగు వారాలలో పరిష్కరించని పక్షంలో ఆగస్ట్ 29న రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి స్వయంగా కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది.

పరిశోధకులకు నిధుల కొరత విడుదల చేయని కేంద్రం

న్యూఢిల్లీ : తాము నిర్వహించే పరిశోధనలకు కేంద్ర సంస్థల నుండి సకాలంలో నిధులు అందకపోవడంతో దేశంలోని సీనియర్ పరిశోధకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పరిశోధనలకు సంబంధించి ఏప్రిల్‌లోనే నిధులు విడుదల కావాల్సి ఉంది. అయితే అధికారుల అలసత్వం కారణంగా నేటి వరకూ అవి అందలేదు. దీంతో ప్రాజెక్టులలో పనిచేస్తున్న సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. నేషనల్ రిసెర్చ్ ఫౌండేషన్ (ఎన్ఆర్ఎఫ్)ను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున నిధులు సమకూరుస్తానని కేంద్ర ప్రభుత్వం గతంలో గొప్పలు చెప్పింది. అయితే నిధులను ఐఐటీలు, ఐఐఎస్‌లకు బదిలీ చేసేందుకు కేంద్రం ప్రయత్నించడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. 'చివరిసారిగా నాకు 2022 మార్చిలో గ్రాంట్లు అందాయి. దేశంలోని అన్ని ప్రాజెక్టుల అకౌంట్లు ఆమోదం పొందే దాకా పరిశోధకులకు వార్షిక గ్రాంట్లు ఇవ్వబోమని ఇప్పుడు చెబుతున్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ (డీఎస్‌టీ), బయోటెక్నాలజీ శాఖ (డీబీటీ)లో పనిచేస్తున్న ప్రతి పరిశోధకుడిదీ ఇదే సమస్య. నా జేబులో డబ్బు తీసి సిబ్బందికి జీతాలు ఇస్తున్నాను' అని బీహెచ్‌యూ సీనియర్ పరిశోధకుడు లఖోటియా వాపోయారు. సివిల్, రిసెర్చ్ ప్రాజెక్టుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఆర్థిక శాఖ అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. డీబీటీ నుండి ఎవరికీ నిధులు రావడం లేదని, ఇదేమని అడిగితే తమ చేతిలో ఏమీ లేదని అంటున్నారని ఐఐటీ పరిశోధకుడొకరు తెలిపారు. పరిశోధకులు మార్చి నెల వరకూ యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించినప్పటికీ పనులు కొనసాగించేందుకు అవసరమైన నిధులు ఖాతాలలో జమ కావడం లేదు.

ముగిసిన ఎయిర్ పోర్ట్ మెట్రో టెండర్..

- రెండు అంతర్జాతీయ సంస్థలు బిడ్లు దాఖలు

నవతెలంగాణ-సిటీ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎయిర్ పోర్టు టెండర్ గడువు ముగిసింది. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో నిర్మిస్తున్న ఎయిర్ పోర్టు మెట్రో పనులు చేపట్టేందుకు జూన్ 5 నుంచి జూలై 12వ తేదీ వరకు ఇచ్చిన గడువులో రెండు అంతర్జాతీయ సంస్థలు బిడ్లు దాఖలు చేసినట్టు హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మాణ రంగంలో పేరొందిన ఎల్ అండ్ టీ, ఎన్‌సీసీ లిమిటెడ్ (నాగార్జున కంపెనీ) పోటీ పడ్డాయన్నారు. ఈ రెండు కంపెనీలు తమ సంస్థల డాక్యుమెంట్లు, అనుభవం, సాంకేతిక, ఆర్థిక బలాలతో పాటు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ 29 కోట్ల బ్యాంక్ గ్యారంటీలు సమర్పించినట్టు చెప్పారు. రెండు సంస్థల్లో దేనికి ఎక్కువ అనుభవం ఉందో, ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన అర్హతలు, మానవ వనరులు, నిర్మాణ పద్ధతి, కన్‌స్ట్రక్షన్ షెడ్యూల్, డిజైన్‌తో పాటు వారు సమర్పించిన ఎయిర్‌పోర్టు నమూనాలను సిస్ట్రా, ఎల్ఈఏడీ సంస్థలకు చెందిన జనరల్ కన్సల్‌టెంట్ల నిపుణులతో పరిశీలిస్తామని, పది రోజుల అనంతరం అర్హత కలిగిన సంస్థ వివరాలను ప్రభుత్వానికి అందజేస్తామని ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

బిజినెస్

విప్రోలో తగ్గుతోన్న ఉద్యోగులు

- క్యూ1లో రూ.2,870 కోట్ల లాభాలు



బెంగళూరు: టెక్ దిగ్గజం విప్రోలో వరుసగా మూడో త్రైమాసికంలోనూ ఉద్యోగుల్లో తగ్గుదల చోటు చేసుకుంది. 2023 జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 8,812 ఉద్యోగులు తగ్గారు. దీంతో మొత్తం నికర ఉద్యోగుల సంఖ్య 2,49,758కి తగ్గింది. కాగా.. గతేడాది ఇదే సమయంలో మాత్రం 15,446 కొత్త ఉద్యోగులను చేర్చుకుంది. 2023 మార్చి త్రైమాసికంలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,56,921కి పడిపోయింది. కాగా.. గడిచిన త్రైమాసికంలో మరో ప్రధాన పోటీదారు టిసిఎస్ నికరంగా 523 మందిని, హెచ్‌సిఎల్ టెక్నలాజీస్ 2,500 మందిని జోడించింది. బెంగళూరు కేంద్రంగా పని చేస్తోన్న అజీం ప్రేమ్‌జీకి చెందిన విప్రో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన ప్రథమ త్రైమాసికం (క్యూ1) లో లాభాల ఆర్జనలో మార్కెట్ అంచనాలను చేరలేకపోయింది. గడి చిన క్యూ1లో 11.9 శాతం వృద్ధితో రూ.2,870 కోట్ల లాభాలు నమోదు చేసిం ది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.2,563 కోట్ల లాభాలు ప్రకటించింది. క్రితం క్యూ1లో రూ.3000 కోట్ల మేర లాభాలు ఆర్జించవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేయగా.. విప్రో చేరలేకపోయింది. క్రితం క్యూ1లో కంపెనీ రెవెన్యూ 6 శాతం పెరిగి రూ.22,831 కోట్లుగా చోటు చేసుకుంది. గడిచిన త్రైమాసికంలో కంపెనీ పెద్ద క్లయింట్లను సాధించినట్లు విప్రో సిఇఒ, ఎండి తియెరి డెలపోర్ట్ తెలిపారు. 3.7 బిలియన్ డాలర్ల బుకింగ్స్‌ను నమోదు చేయగా.. ఇందులో పెద్ద ఒప్పందాల విలువ 1.2 బిలియన్ డాలర్లుగా ఉందన్నారు.

సెల్‌కాన్ చేతికి టచ్ మొబైల్స్

- 200 ఫ్రాంచైజీ స్టోర్ల ఏర్పాటు లక్ష్యం
- ఔత్సాహిక యువత కోసం శిక్షణ కేంద్రం
- సెల్‌కాన్ సిఎండి వై గురు వెల్లడి



నవతెలంగాణ - హైదరాబాద్ బ్యూరో

మల్టీ మొబైల్స్ రిటైల్ చెయిన్ టచ్ మొబైల్స్‌ను ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సెల్‌కాన్ గ్రూప్ స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. తమ విస్తరణ వ్యూహంలో ఈ ఒప్పందం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలువనుందని సెల్‌కాన్ గ్రూప్ సిఎండి వై గురు అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళి రేతినేనితో కలిసి గురు మీడియాతో మాట్లాడారు. టచ్ మొబైల్స్‌కు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో 42 అవుట్‌లెట్లు ఉన్నాయన్నారు. వచ్చే మార్చి ముగింపు నాటికి దక్షిణాదిలో మరో 200 ఫ్రాంచైజీ స్టోర్లను, సొంతగా మరో 50 అవుట్‌లెట్‌లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి దేశ వ్యాప్త విస్తరణపై దృష్టి పెట్టనున్నామన్నారు. రూ.15 లక్షల మొత్తంతో ఫ్రాంచైజీ తెరవడానికి వీలు కల్పిస్తున్నామన్నారు. యువ ఔత్సాహికవేత్తలకు, టెక్నీషన్లకు అవకాశాలు కల్పించనున్నామన్నారు. 2022-23లో సెల్‌కాన్ గ్రూప్ రూ.2,600 కోట్ల ఆదాయం ఆర్జించిందని.. 2023-24లో రూ.5,000 కోట్లు అంచనా వేస్తున్నామన్నారు. గతేడాది టచ్ మొబైల్స్ రూ.200 కోట్ల టర్నోవర్ నమోదు చేసిందన్నారు. మొబైల్స్ సర్వీస్, విక్రయాలలో సమగ్ర శిక్షణ అందించడానికి హైదరాబాద్, తిరుపతి నగరాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. 10వ తరగతి, ఐటిసి చేసిన వారికి నైపుణ్యాలు అందించి.. వారికి ఉపాధిని కల్పించనున్నామన్నారు. ప్రతీ ఏడాది 500-1000 మందికి శిక్షణ ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మహిళల ఆధ్వర్యంలో ఎక్స్‌క్లూజివ్ స్టోర్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి రూ.100 కోట్లు, ఎపి ప్రభుత్వం నుంచి రూ.125 కోట్ల ఆర్డర్లను కలిగి ఉన్నామన్నారు.

డ్రోగో డ్రోన్స్ నుంచి క్రిషి 2.0

- పురుగు మందులు పిచికారికి ఉపయోగం

హైదరాబాద్ : ప్రముఖ డ్రోన్ తయారీ, టెక్నాలజీ ప్రొవైడర్ డ్రోగో డ్రోన్స్ మానవరహిత వైమానిక వాహనం (యుఎవి) క్రిషి 2.0ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఈ డ్రోన్ 10 కిలోల పేలోడ్ సామర్థ్యంతో రూపొందించబడిందని.. రోజుకు 30 ఎకరాల్లో క్రిమిసంహారక, పురుగు మందులను పిచికారీ చేయగలదని డ్రోగో డ్రోన్స్ సంస్థ సిఇఒ యశ్వంత్ బొంతు తెలిపారు. వీటిని హైదరాబాద్, గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో తయారు చేస్తున్నామన్నారు. ఇది వ్యవసాయ రంగాన్ని శాశ్వతంగా మారుస్తుందని విశ్వసిస్తున్నామన్నారు. నెలకు 200 డ్రోన్‌లను తయారు చేస్తున్నామన్నారు. ఎపిలో 26 సేవా కేంద్రాలను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి లక్ష మంది ఖాతాదారులకు ఇ-రూపీ సౌలభ్యం

ముంబయి: ప్రయివేటు రంగంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌నకు చెందిన లక్ష మంది ఖాతాదారులు, 1,70,000 వ్యాపారులకు పైలట్ ప్రాజెక్టు కింద డిజిటల్ కరెన్సీ వినియోగానికి అవకాశం కల్పించింది. "సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సిబిడిసి) అందుబాటులోకి తెచ్చిన ఇ-రూపీ లావాదేవీలకు వారికి అవకాశం కల్పించనున్నాము. క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించి చెల్లింపులు చేయడానికి వీలుంది." అని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తెలిపింది. ఈ ఏడాదిలో 10 లక్షల ఇ-రూపీ లావాదేవీలు చేపట్టా లని ఆర్‌బిఐ లక్ష్యంగా పెట్టుకున్నామని.. ప్రస్తుతం ఇది 5,000 నుంచి 10,000గా ఉందని ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ టి రబి శంకర్ తెలిపారు. ఇది తమ వినియోగదారుల నుంచి నుండి డిజిటల్ రూపాయి కరెన్సీ రూపంలో లావదేవీలను అనుమతిస్తుందని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుతం హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా దేశం లోని ఇతర కీలక నగరాల్లో డిజిటల్ రూపాయి చెల్లింపులను అందిస్తోన్నామని తెలిపింది.

నవీ టెక్నాలజీలో 200 మందికి ఉద్వాసన

న్యూఢిల్లీ : ఫ్లిప్‌కార్ట్ ఫౌండర్ సచిన్ బన్సల్ ఆధ్వర్యంలోని స్టార్టప్ సంస్థ నవీ టెక్నలాజీ 200 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. ఇందులో దాదాపు 60 నుంచి 70 శాతం మంది ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగానికి చెందిన వారు ఉన్నారు. మిగిలిన ఉద్యోగులు పలు విభాగాలకు చెందిన వారని తెలుస్తోంది. కొన్ని వారాల క్రితమే ఈ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిసింది. భవిష్యత్తులో మరి కొంత మందిని ఇంటికి పంపించే అవకాశాలున్నాయి. ప్రస్తుతం సంస్థలో 4680 మంది పని చేస్తున్నారు. మరోవైపు నవీ టెక్నాలజీస్ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానున్న సమయంలో ఈ చర్య చోటు చేసుకోవడం గమనార్హం.

పోలీస్ శాఖతో బిఒబి ఒప్పందం

నవతెలంగాణ - బిజినెస్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర పోలీస్ డిపార్ట్‌మెంట్‌తో ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) కీలక ఒప్పందం కుదుర్చుకుంది. తెలంగాణ పోలీస్ శాఖ సిబ్బందికి "బరోడా పోలీస్ సాలరీ ప్యాకేజీని" అందించడానికి గురువారం అవగాహన ఒప్పందం ఏర్పాటు చేసుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా తెలంగాణ పోలీస్ శాఖ సిబ్బందికి ఉచిత సమగ్ర వ్యక్తిగత ప్రమాద బీమా కవర్ (పిఎఐ), యోధా రిటైల్ లోన్లపై ప్రత్యేక ఆఫర్లు, డెబిట్, క్రెడిట్ కార్డ్ సేవలతో పాటు అనేక ప్రత్యేక ప్రయోజనాలను బ్యాంకు అందచేయనుంది. వాటిలో ముఖ్యంగా, ఖాతాదారు విధి నిర్వహణ సమయంలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1.05 కోట్ల వరకు, విధినిర్వహణేతర సమయంలో మరణిస్తే రూ.90 లక్షల వరకు, శాశ్వత వైకల్యంపై రూ.60 లక్షల వరకు, పాక్షిక వైకల్యంపై రూ.30 లక్షల వరకు వ్యక్తిగత ప్రమాద బీమాను అందించనుంది. డిజిపి అంజనీకుమార్ ఆధ్వర్యంలో పోలీసుల శాఖ తరపున ఎడిజిపి భిలాష బిష్త్, బిఒబి తరుపున రితేష్ కుమార్ ఒప్పందాలను మార్చుకున్నారు.

బీజేపీని గద్దె దింపాల్సిందే

- రాష్ట్రంలోని మూడు పార్టీలూ కేంద్రానికి సాగిలపడ్డాయి
- వ్యతిరేకంగా ప్రజాసమీకరణ చేపడతాం : 'అనంత' బహిరంగ సభలో వక్తలు



బహిరంగ సభావేదిక నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న సిపిఎం నాయకులు

అనంతపురం : దేశానికి అత్యంత ప్రమాదకరంగా మారిన మతతత్వ, ప్రజా వ్యతిరేక బీజేపీని గద్దె దించాలని లక్ష్యమని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి పిలుపునిచ్చారు. సిపిఎం అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బహిరంగ సభ నిర్వహించారు. అంతకుముందు టవర్‌క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ మీదుగా నగర పాలక సంస్థ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బివి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ ప్రసంగించారు. ఎం.ఎ.బేబి మాట్లాడుతూ.. మతతత్వ, ప్రజా వ్యతిరేక విధానాలు బీజేపీ అవలంభిస్తోందని విమర్శించారు. ప్రజల మధ్య వైషమ్యాలు పెంచి ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు.

బీజేపీపై వ్యతిరేకత దేశవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. కలిసొచ్చే పార్టీలతో రాబోయే ఎన్నికల్లో పనిచేయనున్నట్లు తెలిపారు. బివి.రాఘవులు మాట్లాడుతూ.. నిత్యావసర సరుకులను సబ్సిడీతో అందివ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం మోపుతోందన్నారు. విభజన సమయంలో రాష్ట్రానికిచ్చిన ఏ ఒక్క హామీని కేంద్రం నెరవేర్చకపోయినా గట్టిగా అడిగే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదని విమర్శించారు. బీజేపీ, ఆ పార్టీతో కలిసి పనిచేసే ఇతర పార్టీల ఓటమే లక్ష్యంగా వామపక్షాలు పనిచేస్తాయని తెలిపారు. ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనమిస్తామని ప్రతిపక్షనేత హోదాలో జగన్ హామీనిచ్చారని గుర్తు చేశారు.

అయితే అక్కడ రూ.13,500 ఇస్తుంటే.. ఇక్కడ రూ.10 వేలు లోపే ఇస్తున్నారని తెలిపారు. అసంఘటిత రంగంలోని కార్మికులకు వేతనాలు సవరించాలని..వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో వినతిపత్రం ఇచ్చామని, 40 రోజుల్లో కమిటీ వేసి వేతనాలు సవరిస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చారని గుర్తు చేశారు. నాలుగున్నరేళ్లు అయినా ఇప్పటికీ పరిష్కారం చేయలేదన్నారు. మాట తప్పను మడమ తిప్పనంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఒ.నల్లప్ప, సావిత్రి, బాలరంగయ్య, సీపీఐ(ఎం) నగర కార్యదర్శి రామిరెడ్డి పాల్గొన్నారు.

కేరళలో కుల వివక్షను ప్రదర్శించిన మసీదు

- ఐఎంఎస్‌డి ఖండన
- ఇస్లాంలో కుల వివక్షకు చోటు లేదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ : ఇస్లాం మతంలో కులానికి, కుల ప్రాతిపదిక వివక్షకు చోటు వుండరాదని ఇండియన్ ముస్లిమ్స్ ఫర్ సెక్యులర్ డెమోక్రసీ (ఐఎంఎస్‌డి) స్పష్టం చేసింది. కేరళలోని కొట్టాయం జిల్లాలో చంగనస్సేరిలోని చారిత్రక పుతూరప్పళి మసీదు కమిటీ నిర్ణయాన్ని, చర్యను తీవ్రంగా ఖండించింది. సర్వసభ్య సమావేశానికి దళిత ముస్లిం హాజరు కారాదంటూ మసీదు కమిటీ నిషేధించింది. ఆ వ్యక్తి పూర్వీకులు ఇటువంటి సమావేశాలు, సభల నుండి సాంప్రదాయంగా మినహాయించారని ఆ కమిటీ పేర్కొంది. అయితే మసీదు కమిటీ నిర్ణయంపై ఐఎంఎస్‌డి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. దళిత్ వసమండా కలెక్టివ్ జస్టిస్ ప్రాజెక్ట్ (డిపిసిజెపి) కూడా ఈ చర్యను ఖండించింది. దళిత ముస్లింలకు సంఘీభావాన్ని ప్రదర్శించింది. కేరళ ప్రభుత్వం, పోలీసులు తక్షణమే ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం తగురీతిలో స్పందించని పక్షంలో న్యాయం కోరుతూ తాము ఉద్యమిస్తామని తెలిపింది. ఐఎంఎస్‌డి కూడా శాంతియుత నిరసనలకు మద్దతిచ్చింది. ముస్లింల్లో అణచివేతకు గురయ్యే ఒసాన్ కమ్యూనిటీకి చెందిన ముస్లిం యువకుడి పట్ల మసీదు పాలక మండలి వివక్ష ప్రదర్శించింది. మహల్ కమిటీ జనరల్ మీటింగ్స్‌లో భవిష్యత్తులో పాల్గొనరాదంటూ జులై 3న అనీష్ సాలి (34)కి మసీదు కమిటీ నోటీసు జారీ చేసింది. ఇటువంటి సమావేశాలకు ఆయన పూర్వీకులను కూడా రాకుండా నిషేధించిన చట్టాలను ఉదహరించింది. పుతూరప్పళి ముస్లిం జమాత్ కార్యదర్శి ఎం.హెచ్‌ఎం.హనీఫా సంతకంతో ఈ నోటీసు వెలువడింది.

మరోసారి ఇటువంటి సంఘటన పునరావృతం కారాదంటూ అనీష్‌కు సూచించారు. కేరళలో ముస్లింల్లో క్షౌరవృత్తిదారులను, సున్తీ చేసేవారిని ఒసాన్ ముస్లింలుగా పిలుస్తారు. జుట్టు కత్తిరించడమనేది చాలా నీచమైన పనిగా అది చేసే వారిని తక్కువ స్థాయిలోని వారిగా కొందరు పెత్తందార్లు భావిస్తారు. ఒసాన్ ముస్లింలు నిజానికి ఇస్లామ్‌ను స్వీకరించడానికి ముందు హిందువుల్లో అట్టడుగున ఉండే దళితులు. హిందూమతంలో వివక్షను సహించలేక వీరంతా క్రమంగా ఇస్లాం వైపు వెళ్లారు.

గుజరాత్‌లో ఇద్దరు దళిత సోదరుల హత్య



గాంధీనగర్ : గుజరాత్‌లో పెత్తందారులు రెచ్చిపోయారు. భూ ఆక్రమణలను అడ్డుకున్న దళితులపై మూకదాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో ఇద్దరు దళిత సోదరులు హత్యకు గురయ్యారు. మరో 15 మంది గాయపడ్డారు. ఈ దారుణం సురేంద్రనగర్ జిల్లా చుడా తాలుకాలోని సమధియాలా గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగింది. మృతుల్ని అజి పర్మార్ (60), మనోజ్ పర్మార్ (54)గా గుర్తించారు. ఈ ఘటనపై 21 మందిపై గురువారం ఉదయం పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిలో ఆరుగురిని గుర్తించారు. మరో 15 మందిని గుర్తుతెలియని వ్యక్తులుగా పేర్కొన్నారు.

ఉత్తరాది వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- ఎఐకెఎస్ డిమాండ్



న్యూఢిల్లీ : ప్రస్తుతం ఉత్తరాదిని ముంచెత్తుతున్న భారీ వర్షాలను, వరదల్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని ఆల్ ఇండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) డిమాండ్ చేసింది. బాధిత ప్రజలకు ఉపశమనం కలిగించడానికి అత్యంవసర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అశోక్ దావలే, విజూ కృష్ణన్ ఒక ప్రకటన విడుదల చేశారు. భారీ వర్షాలు, వరదలతో కష్టాలు పడుతున్న ప్రజల పట్ల తీవ్రమైన ఆందోళన, సానుభూతిని ఎఐకెఎస్ వ్యక్తం చేసింది. ఉత్తరభారతంలోని హిమాచల్ ప్రదేశ్, జమ్ముకాశ్మీర్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌తో పాటు ఈశాన్యంలోని అస్సాం, దక్షిణాన కేరళ వంటి రాష్ట్రాలు భారీ వర్షాలు, వరదలతో ప్రభావితమయ్యాయని తెలిపింది. చాలా రాష్ట్రాల్లో పంటలు పూర్తిగా నాశనమయ్యాయని, రాష్ట్రాల్లో జరిగిన విధ్వంసం జాతీయ విపత్తు కంటే తక్కువ కాదని పేర్కొంది. నివేదికల ప్రకారం 100 మందికి పైగా మరణించారని, పశువులు, ఆస్తులు, వాహనాలు నీటిలో కొట్టుకుని పోయాయని, లక్షల ఎకరాల్లో పంటలు మునిగిపోయాయని తెలిపింది. ఎడతెరిపి లేని, కుండపోత వర్షాలు ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడ్డం వంటి వాటికి కారణమయ్యాయని, రోడ్లు, వంతెలను ధ్వంసమయ్యాయని చెప్పింది. అనేక గ్రామాలు నీట మునగడంతో సాధారణ జీవితం స్తంభించిందని తెలిపింది. ఆప్తులను కోల్పోయిన వారి దు:ఖాన్ని పంచుకోవడంతో పాటు, పంటలు, ఆస్తులు కోల్పోయి నిరాశ్రయులైన వారందరికీ సంఘీభావాన్ని ఎఐకెఎస్ తెలియజేస్తుంది. వారికి పరిశుభ్రమైన తాగునీరు, ఆహారం, ప్రాధాన్యత ప్రాతిపదికన వైద్య సహాయం వంటి ఉపశమన చర్యలు అవసరమని తెలిపింది. యుద్ధ ప్రాతిపదికన తక్షణ సహాయక చర్యలు, బాధితులకు తగిన నష్ట పరిహారాన్ని ఎఐకెఎస్ డిమాండ్ చేసింది.

అటవీ చట్ట సవరణలో లోపాలు

- ఆమోదించొద్దని ఎంపీలకు మాజీ అధికారుల వినతి



న్యూఢిల్లీ : 1980వ సంవత్సరపు అటవీ చట్టంలో చేసిన సవరణలు తప్పుదోవ పట్టించేవిగా, లోపభూయిష్టంగా ఉన్నాయనీ, వాటిని ఆమోదించొద్దని వంద మందికి పైగా మాజీ సీనియర్ అధికారులు పార్లమెంట్ సభ్యులను కోరారు. అటవీ (సంరక్షణ) సవరణ బిల్లును మార్చిలో లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత దానిని పార్లమెంట్ సంయుక్త కమిటీకి నివేదించారు. గతవారం దానిని కమిటీ ఆమోదించింది. అయితే కమిటీలోని 31 మంది సభ్యుల్లో 18 మంది అధికార బీజేపీకి చెందిన వారే. దీంతో మందబలంతో అధికార పార్టీ దానికి ఆమోదముద్ర వేయించుకుంది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ బిల్లు వ్యూహాత్మక, భద్రతా సంబంధమైన ప్రాజెక్టుల అమలును వేగవంతం చేస్తుందని, వాతావరణ లక్ష్యాలను సాధించడంలో దోహదపడుతుందని ప్రభుత్వం చెబుతున్నది. అయితే అటవీ భూములను వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించుకోవడానికి ఈ బిల్లు ఉపకరిస్తుందని ప్రతిపక్షాలు, పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి 100 కిలోమీటర్ల పరిధిలో ఉన్న అటవీ భూమిలో భద్రతా సంబంధమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని ఈ సవరణ బిల్లు చెబుతున్నది. అయితే ఈశాన్య ప్రాంతం, హిమాలయ ప్రాంతంలోని అధిక భాగం పర్యావరణ పరంగా సున్నితమైనదని, ఆ ప్రాంతాలు పలు వన్యప్రాణులకు ఆవాసాలుగా ఉన్నాయని, ఈ సవరణ బిల్లు కారణంగా వాటి జీవనానికి భంగం కలుగుతుందని పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సవరణ బిల్లుపై ఆందోళన వ్యక్తంచేస్తూ 105 మంది మాజీ అధికారులు ఎంపీలకు లేఖలు రాశారు. అటవీ భూమిని ఇతర ప్రయోజనాల కోసం వినియోగించుకునే అవకాశాన్ని ఈ బిల్లు కల్పిస్తోందని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన షరతులకు లోబడే అటవీ భూముల సర్వే జరుగుతుందని వారు గుర్తుచేశారు. ఫలితాన్ని ముందే నిర్ణయించుకొని చేసే సర్వేల వలన ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు. ఒకవేళ అడవిలో ఏవైనా ఖనిజాలు ఉన్నాయని తేలితే అక్కడ మైనింగ్‌కు అనుమతిస్తారా అని కూడా ప్రశ్నించారు. బిల్లును ప్రస్తుత రూపంలో ఆమోదించవద్దని వారు పార్లమెంట్ సభ్యులను కోరారు.

ప్రపంచాధిపత్యానికి ప్రణాళికలు రచించిన విల్నియస్ నాటో శిఖరాగ్ర సభ



నెల్లూరు నరసింహారావు

విల్నియస్ లో జరిగిన 31నాటో దేశాల శిఖరాగ్ర సభ విడుదల చేసిన సంయుక్త ప్రక టన మూడవ ప్రపంచ యుద్ధానికి రచించిన ప్రణాళికలా ఉంది. 24పేజీల సంయుక్త ప్రకటనలో నాటో శిఖరాగ్ర సభ చర్చించవలసిన ప్రధాన సమస్యగావున్న ఉక్రెయిన్ యుద్ధం గురించి నామమాత్ర ప్రస్తావనే ఉంది. ప్రకటనలోని మిగిలిన భాగమంతా యావత్ ప్రపంచంపైన అమెరికా నేతృత్వంలో నాటో చెలాయిస్తున్న ఆధిపత్యాన్ని కొనసాగించటం ఎలా అనే విషయంపైనే ఉంది. నాటో "360-డిగ్రీల విధానం" పేరుతో విడుదల చేసిన ఈ డాక్యుమెంట్ ఏ ఖండాన్ని, ఏ ప్రాంతాన్ని వదలలేదు.

డాక్యుమెంట్‌లోని తొలి భాగాలలో రష్యాతో ఘర్షణ గురించిన వివరణ ఉంది. ఉక్రెయిన్ యుద్ధాన్ని చర్చల ద్వారా పరిష్కరించటమనే మార్గాన్ని కొట్టిపారేశారు. "ఎటువంటి షరతులు లేకుండా రష్యా పూర్తిగా ఉపసంహరించుకుంటేనే" ఉక్రెయిన్‌లో శాంతి నెలకొంటుందని నాటో తేల్చింది. మీడియా కవరేజ్ చాలావరకు "ఉక్రెయిన్ భవిత నాటోలోనే" అనే విష యంపైనే ఉంది. అయితే ఉక్రెయిన్ కు నాటోలో ఎప్పుడు సభ్యత్వం వస్తుం దనే ప్రశ్నకు నాటో దేశాల సంయుక్త ప్రకటనలో సమాధానం లేదు. ఉక్రెయిన్‌కు సభ్యత్వం ఇస్తే 'ఒక దేశంపైన దాడి జరిగితే అన్ని సభ్య దేశాలపైన జరిగినట్టే' అనే ఆర్టికల్ 5 ప్రకారం నాటో రష్యాతో యుద్ధానికి దిగవలసి వస్తుంది. దానితో అమెరికా రష్యాతో యుద్ధానికి తలపడటం లేదని అమెరికా ప్రజలకు అధ్యక్షుడు చెబుతున్న పిట్టకథలకు ముగింపు పలకవలసి వస్తుంది.

అయితే ఈ లీగల్ టెక్నికాలిటీని సందేహాస్పదంగా ఉంచటమంటే ఉక్రెయిన్ యుద్ధాన్ని నాటో తీవ్రతరం చేయదని కాదు. రష్యాతో యుద్ధాన్ని కొనసాగించటానికి ఉక్రెయిన్ కు నాటో దేశాల నుంచి అపరిమితమైన ఆయుధ సరఫరా, ఆర్థిక మద్దతు అందుతూనే ఉంది. అమెరికా, జర్మనీ, ఇతర నాటో దేశాలు ఉక్రెయిన్ కు పూర్తిస్థాయి మద్దతును ఇస్తామని హామీ ఇచ్చాయి. నాటోలో లేని జపాన్ తో సహా అన్ని జి-7 దేశాలు సమావేశానికి హాజరయి ఉక్రెయిన్ కు అత్యాధునిక ఆయుధాలతోసహా విస్తృతంగా సహాయం చేస్తామని మాట ఇచ్చాయి.

ఉక్రెయిన్ పైన రష్యా యుద్ధం ప్రకటించేలా రెచ్చగొట్టిన అమెరికా, నాటో దేశాలు ఉక్రెయిన్ నాశనమౌతున్నా, ప్రజలు లక్షలాదిగా మరణిస్తున్నా పట్టించుకోకుండా ప్రపంచ వ్యాప్తంగా సైనిక సన్నద్ధతను పెంచటానికి ఉక్రెయిన్ యుద్ధాన్ని ఉపయోగిస్తున్నాయి. ఇప్పటికే రష్యాతో ఘర్షణ ఐరోపా వ్యాప్త స్వభావాన్ని సంతరించుకుంది. తూర్పు ఐరోపాలో సైనిక దళాలు, ఆయుధాల తరలింపుకు సంబంధించిన యుద్ధ ప్రణాళికను 4000 పేజీల లో వివరించటం గమనార్హం.

నాటో ర్యాపిడ్ రియాక్షన్ సైన్యాన్ని 40,000 నుంచి 3,00,000కు పెంచనున్నారు. సమిష్టి రక్షణ పేరుతో ఈ 360 డిగ్రీల విధానాన్ని రూపొందించినట్టు నాటో సంయుక్త ప్రకటన పేర్కొంది.

గత సంవత్సరం మాడ్రిడ్‌లో జరిగిన నాటో శిఖరాగ్ర సభలో రష్యా ముట్టడికి ప్రణాళికను రచించారు. ఫిన్ లాండ్, స్వీడెన్ లను నాటోలోకి ఆహ్వానించి నాటో సైన్యాన్ని, సైనిక వ్యయాన్ని పెద్ద ఎత్తున పెంచాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఈ నిర్ణయాలు చాలావరకు అమలౌతున్నాయి. ఫిన్ ల్యాండ్ నాటో సభ్యురాలయింది. స్వీడెన్ నాటో సభ్యదేశం కావటానికి అడ్డంకులు తొలిగాయి. దీనితో రష్యాతో నాటో దేశాల సరిహద్దు రెండు రెట్లయింది. సెయింట్ పీటర్స్ బర్గ్ నాటో సరిహద్దుకు కేవలం 150 కిలోమీటర్ల దూరంలోకి వచ్చింది. బాల్టిక్ సముద్రంలో రష్యా ఒక మూలకు నెట్టబడింది. అది నాటో సముద్రంగా మారింది.

ప్రపంచ ఆధిపత్యం కోసం నాటో రచించిన ప్రణాళికలో రష్యతో ఘర్షణ ఒక భాగం మాత్రమే. నాటో సంయుక్త ప్రకటన దృష్టి ప్రధానంగా చైనా పైన కేంద్రీకరింపబడింది. చైనా "ఒక విస్తృత రాజకీయ, ఆర్థిక, సైనిక సాధనాల ద్వారా ప్రపంచంలో తన పాద ముద్రలను, ప్రాబల్యాన్ని పెంచుకుంటోంది. తన దుర్మార్గపు సైబర్ ఆపరేషన్లతో, ఘర్షణపడే ధోరణితో, తప్పుడు సమాచారంతో నాటో దేశాల భద్రతకు ప్రమాదంగా పరిణమిస్తోంది.

ప్రధాన సాంకేతిక, పారిశ్రామిక రంగాలను, క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వ్యూహాత్మక ఖనిజాలను, సరఫరా చైన్లను నియంత్రించే ప్రయత్నం చేస్తోంది" అని నాటో దేశాల సంయుక్త ప్రకటన పేర్కొంది. "చైనా, రష్యాల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యం చట్టబద్ధమైన అంతర్జాతీయ క్రమాన్ని, మన విలువలను నిర్వీర్యం చేయటానికి, ప్రయోజనాలను దెబ్బతీయటానికి ప్రయత్నిస్తోంది" అని నాటో శిఖరాగ్ర సభ విడుదల చేసిన సంయుక్త ప్రకటన పేర్కొంది.

సామ్రాజ్యవాద దేశాలు సృష్టించే డాక్యుమెంట్ల వలెనే ఈ నాటో దేశాల శిఖరాగ్ర సభ విడుదల చేసిన సంయుక్త ప్రకటన కూడా పూర్తిగా కపటత్వం కూడి ఉంది. ఉక్రెయిన్ జాతీయ "సార్వభౌమత్వాన్ని, ప్రాంతీయ సమగ్రతను" రక్షించటం గురించి మాట్లాడే సామ్రాజ్యవాద దేశాలకు ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలో దేశాలపైన దురాక్రమణ యుద్ధాలు చేసిన చరిత్ర ఉంది. ఉక్రెయిన్ కు నాటోలో చేరే హక్కు ఉందని వాదించే నాటో దేశాలు చైనా, రష్యాలకు అలా భాగస్వాములయ్యే హక్కును తిరస్కరిస్తు న్నాయి. ఉక్రెయిన్ కు అపరిమితంగా ఆయుధాలను సరఫరా చేయటం హక్కుగా భావిస్తున్న నాటో దేశాలు రష్యా కు ఎటువంటి సైనిక సహాయం చేసినా అది యుద్ధ చర్యగా ఎలా భావిస్తున్నాయో తెలియదు.

మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, ఇండో-పసిఫిక్ ప్రాంతాలు నాటో వ్యూహాత్మక ప్రయోజనాలున్న ప్రాంతాలుగా నాటో సంయుక్త ప్రకటన పేర్కొంది. నాటో దేశాలకు ఈ ప్రాంతాలు సరిహద్దులు ఎలా అవుతాయో ఈ దేశాలకే తెలియాలి. ఆర్క్‌టిక్, ఔటర్ స్పేస్, సైబర్ స్పేస్ లలో కూడా నాటోకు భద్రత కావాలట. ఒక చిన్న సైబర్ దాడిని కూడా సమిష్టి భద్రతకు ముప్పు గా పరిగణించి నాటో దేశాలు యుద్ధానికి దిగే అవకాశం ఉంది.

విల్నియస్ డాక్యుమెంటులో ప్రవచించినట్టు యావత్ ప్రపంచంపైన నాటో ద్రుక్పథాన్ని రుద్దాలను కోవటం వెర్రితనమే అవుతుంది. ఇది సంక్షుభిత పాలక వర్గాల వెర్రితనం. విల్నియస్ శిఖరాగ్ర సభలో కత్తులు దూసి బెదిరింపులకు దిగిన నాటో సభ్య దేశాలన్నీ తీవ్రమైన సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నవే. వీటిలోని ప్రధాన సామ్రాజ్యవాద దేశాలన్నీకార్మికుల, యువతీయువకుల నిరసనలతో అట్టుడుకుతున్నవే. జర్మనీ, ఫ్రాన్స్ వంటి అనేక నాటో కూటమి దేశాలలో యుద్ధాలపట్ల ప్రజల్లో ఏర్పడిన ఏహ్యభావం ఉద్యమాల రూపం తీసుకుంటోంది. అంతిమంగా ప్రజల చేతుల్లో నాటో కూటమి సామ్రాజ్యవాదం మట్టిగరవటం అనివార్యమని చరిత్ర మరోసారి రుజువుచేయనుంది.